
## ప్రజా ఆరోగ్యమే బీఆర్ఎస్ ప్రభుత్వ లక్ష్యం



8లో.. ప్రభుత్వ విప్ రేగా

ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం



వార్త

గురువారం 15, జూన్, 2023 16 పేజీలు

# జాడ లేని చినుకు

- ముందుకు సాగని వ్యవసాయ పనులు
- విత్తనాలు సిద్ధం చేసుకున్న రైతులు
- సాగు ప్రణాళికను సిద్ధం చేసిన అధికారులు
- వర్షాలు కురవాలని వరుణ దేవుడికి వేడుకోలు

వివరాలు 2లో..

ప్రభాతవార్త, ఖమ్మం వ్యవసాయం: మృగశిర కార్తె సైతం ప్రస్తుతం రోహిణి కార్తెను తలపిస్తుంది. ఈ నెల 9న మృగశిర కార్తె ప్రవేశించిన సంగతి తెలిసిందే. గత ఐదు రోజులుగా నమోదైన ఉష్ణోగ్రతలను పరిశీలిస్తే ఎండ తీవ్రత అదిరిపోతుంది. మృగశిర కార్తెలో సైతం ఎండ తీవ్రత ఉండడం, వేడి గాలులు వీచడంతో జనం ఆందోళన చెందుతున్నారు. ముఖ్యంగా రైతుల పరిస్థితి ఆగమ్యగోచరంగా తయారైంది. వర్షాలు కురకవపోవడంతో వ్యవసాయ పనులు ముందుకు సాగడం లేదు. మెట్ట, మాగాణి పంటల సాగుకు విత్తనాలు సిద్దం చేసి పెట్టుకున్నారు. చినుకు జాడ లేక సాగు పనులు ముందుకు వెళ్లడం లేదు. ప్రభుత్వం మాత్రం ముందస్తు వానాకాలం పంటలు సాగు చేయాలని నిర్ణయించింది. ఒక నెల ముందుకు జరిపి వానాకాలం పంటలు సాగు చేయాలని ముఖ్యమంత్రి కెసిఆర్ ఆదేశించిన సంగతి తెలిసిందే. దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా రైతు దినోత్సవాన్ని పురస్కరించుకుని ఈ నెల 3న రైతు దినోత్సవాన్ని



# ప్రైవేట్‌కు దీటుగా ప్రభుత్వ వైద్య సేవలు



వివరాలు 16లో...

- ప్రభుత్వ ఆస్పత్రిలో సకల సదుపాయాలు
- ఖమ్మంలో 100 ఎంబిబిఎస్ సీట్లు మంజూరు
- త్వరలో ఎంఆర్ఐ స్కానింగ్ సెంటర్
- పాత కలెక్టరేట్ నుండి ప్రభుత్వ ఆస్పత్రి వరకు ఫుట్ ఓవర్ బ్రిడ్జి నిర్మాణం
- వైద్య ఆరోగ్య దినోత్సవ వేడుకల్లో మంత్రి పువ్వాడ అజయ్

# అక్రమ కట్టడాల్లో ప్రభాకర హస్తం

నిద్రావస్థలో మున్సిపల్ యంత్రాంగం

- యదేచ్ఛగా అక్రమ కట్టడాలు
- స్థానిక అధికారి అండదండలతోనే అక్రమ నిర్మాణం
- స్థానిక అధికారికి స్థానచలనం ఎన్నడు జరిగెనో...?
- కలెక్టర్ సార్ జయ ఇటు నజర్ వేయండి... ప్రభుత్వ ఆదాయాన్ని కాపాడండి



కొత్తగూడెం మున్సిపాలిటీ, ప్రభాతవార్త: "అతనొక్కడే... రింగ్ మాస్టర్... కొత్తగూడెం మున్సిపాలిటీలో ఏకచక్రాదిపత్యం చేస్తున్నాడు... అసలే స్థానికుడు...ఇక అతనికి తెలియని విషయమంటూ ఏమీ ఉండదు... చంటిగాడు లోకల్ అన్నట్లుగా... మనోడు పక్కా లోకల్... సదరు అధికారి బదిలీపై వెళ్లడంతో ఆయన స్థానంలో ఇంచార్జిగా బాధ్యతలు స్వీకరించిన నాటి నుంచి అతను చేయని అక్రమాలంటూ లేవు. అధికారం తన చేతిలో ఉందని విచ్చలవిడిగా అక్రమ కట్టడాలకు అనధికారిక అనుమతులు ఇస్తూ అందిన కాడికి దోచుకుంటున్నాడు"...

## దైవ దర్శనానికి వెళ్తొస్తూ మృత్యు ఒడికి



2లో...

ఏలూరు జిల్లాకు చెందిన నలుగురు మృతి

## జాడ లేని చినుకు

మొదటి పేజీ తరువాయి

నిర్వహించారు. రాష్ట్ర వ్యాప్తంగా మంత్రులు, ప్రజాప్రతినిధులు, అధికారులు ముందస్తు వానాకాలం పంట సాగులో భాగంగా విత్తనాలు కూడా చల్లిన సంగతి తెలిసిందే. వర్షాలు మాత్రం వెనక పట్టు పట్టడంతో రైతులు పాలుపోని స్థితిలో ఉండిపోయారు. అకాల వర్షాలు, వడగండ్లు, ఈదురుగాలులకు ప్రతి సంవత్సరం యాసంగి పంట దెబ్బతిని రైతులు నష్టపోతున్నారు. అందుకే ప్రభుత్వం నెల రోజులు ముందుగా వ్యవసాయ పనులు ప్రారంభించాలని ఆదేశించింది. వర్షాలు జాడ లేకపోవడంతో రైతులు వరుణ దేవుడిని వేడుకుంటున్నారు. మరో వారం రోజులు ఇదే పరిస్థితి కొనసాగితే వర్షాలు కురవాలని రైతులు గ్రామాల్లో వరుణ దేవుడికి పూజలు చేయనున్నారు. వానాకాలం సాగుకు సంబంధించి ఇంత వరకు రైతులు దుక్కులు దున్నలేదు. ప్రతి ఏటా ఈ పాటికి రెండు సార్లు దుక్కులు దున్ని జీలుగు విత్తనాలు చల్లేవారు. భూమి సారవంతాన్ని పెంచేందుకు రైతులు జీలుగు విత్తనాలను వ్యవసాయంలో వినియోగిస్తారు. నేటి వరకు జీలుగు విత్తనాలు చల్లకుండా ఇళ్ల వద్దనే ఉంచారు. వ్యవసాయ పనుల్లో నిమగ్నం కావాల్సిన రైతులు చేతులు దగ్గర పెట్టుకుని కూర్చున్నారు. సాగర్ ప్రాజెక్టు నుండి నీరు విడుదల చేసేందుకు కూడా అవకాశం లేదు. ప్రాజెక్టులో సరిపడా నీరు లేనందున ఎడమ కాలువకు ప్రస్తుతం నీరు విడుదల చేయలేదు. వ్యవసాయ బావుల్లో నీటి మట్టం అడుగంటింది. భూగర్భ జలాలు తగ్గడంతో బోర్లలో కూడా నీటి మట్టం తగ్గి రైతులు వానాకాలం వ్యవసాయ పనులకు శ్రీకారం చుట్టేందుకు ముందుకు రావడం లేదు. తొందరపడి విత్తనాలు చల్లితే ఎండ తీవ్రతకు రైతులు నష్టపోయే ప్రమాదం ఉంది. ఇప్పటికే రైతులు వ్యవసాయ భూములకు మట్టి, పెంట తరలించి భూసారవంతాన్ని పెంచేందుకు అన్ని రకాల చర్యలు తీసుకున్నారు. వానాకాలం సాగు మాత్రం ప్రారంభించలేదు. ప్రభుత్వం సబ్సిడీపై విత్తనాలు ఇవ్వకపోయినా రైతులు బయట మార్కెట్‌లో మేలు రకం విత్తనాలు కొనుగోలు చేసుకుని వర్షాల కోసం ఎదురు చూస్తున్నారు. ఈ ఏడాది సాధారణ వర్షపాతం నమోదవుతుందని వాతావరణ శాఖ అధికారులు ప్రకటించడంతో పరిస్థితులను గమనిస్తున్న రైతులు ఆందోళన చెందుతున్నారు. అదునులో వర్షాలు కురవకపోతే తమ పరిస్థితి ఏమిటని వాపోతున్నారు. మెట్ట పంటలైన కంది, పెసర, వేరుశెనగ, పత్తి, మొక్కజొన్న తదితర పంటల సాగు కూడా నేటికీ ప్రారంభం కాలేదు. వర్షాలు రావడం ఆలస్యమైతే రైతులు ఈ ఏడాది మెట్ట పంటల సాగుపై ఆశలు వదులుకోవాల్సిందే. అదునులో మెట్ట పంటలు సాగు చేయకపోతే ఆశించిన పంట దిగుబడి రాదు. దీంతో రైతులు నష్టపోనున్నారు. విత్తనాలు కూడా రైతులు కొనుగోలు చేసుకుని సాగుకు సిద్ధంగా ఉన్నారు. యాసంగిలో వరి అధిక దిగుబడి సాధించినప్పటికీ అకాల వర్షాలకు రైతులు తీవ్రంగా నష్టపోయారు. ఈ వానాకాలంలో అదునులో వర్షాలు కురవకపోతే పంటల సాగు ఆలస్యమవుతుంది. ఈ క్రమంలోనే యాసంగి పంట సాగు కూడా జాప్యం జరిగే అవకాశం ఉంది. తిరిగి రైతులు యాసంగిలో అకాల వర్షాలకు నష్టపోయే ప్రమాదం ఉంది. ఇదిలా ఉండగా జిల్లా వ్యవసాయ శాఖ అధికారులు మాత్రం వానాకాలం సాగు ప్రణాళికను సూర్యాపేట జిల్లా వ్యాప్తంగా సిద్ధం చేశారు. ఎన్ని ఎకరాల్లో ఏ ఏ పంటలు సాగు చేయాలో నిర్ణయించారు. ముందుగా ప్రణాళికను సిద్ధం చేసి అందుకు అనుగుణంగా ఎరువులు, విత్తనాలు అందుబాటులో ఉంచారు. వరి, కంది, పెసర, మొక్కజొన్న, వేరుశెనగ, పత్తి, చెరుకు, ఆయిల్‌ఫామ్, మిర్చి, పండ్లు, కూరగాయలు ఇతర పంటల సాగుకు ప్రణాళిక సిద్ధం చేశారు.

## దైవ దర్శనానికి వెళ్లొస్తూ మృత్యు ఒడికి

బూర్గంపహాడ్ ప్రభాతవార్త:

బూర్గంపహాడ్ వద్ద ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. వంతెనపై నుంచి టెంపో వాగులో పడిన ప్రమాదంలో నలుగురు మృతి చెందగా, మరో ఇద్దరు చిన్నారులకు తీవ్ర గాయాలయ్యాయి. దైవదర్శనానికి వెళ్లొస్తూ నలుగురు మృత్యువాత పడిన ఘటన భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బూర్గంపహాడ్ మండల పరిధిలోని ఆంధ్ర-తెలంగాణ సరిహద్దు ప్రాంతంలో బుధవారం సాయంత్రం చోటు చేసుకుంది. ఏపీలోని ఏలూరు జిల్లా టి.నర్సాపురం మండల తిరుమలదేవిపేట గ్రామానికి చెందిన ఆరుగురు పెద్దలు, ఆరుగురు పిల్లలు టెంపో వాహనంలో భద్రాచలం సీతారామచంద్ర స్వామి దేవాలయానికి దర్శన నిమిత్తం వచ్చారు. తిరుగు ప్రయాణంలో కిన్నెరసాని వాగు సమీపంలో వాహనం అదుపుతప్పి వంతెన కిందికి దూసుకెళ్లింది. ఈ ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన దుర్గారావు(40), శ్రీనివాసరావు(35)ను బూర్గంపహాడ్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు ధ్రువీకరించారు. నిర్మల అనే మహిళకు గాయాలవడంతో ఆమెను భద్రాచలం ఆసుపత్రిలో చేర్పించారు. మిగిలిన ముగ్గురు పెద్దలు స్వల్ప గాయాలతో బయటపడ్డారు. నలుగురు చిన్నారులకు గాయాలవడంతో వారిని చికిత్స నిమిత్తం భద్రాచలం ఏరియా ఆసుపత్రికి తరలించారు. వీరిలో ప్రదీప్(10), సందీప్(12) చికిత్స పొందుతూ మృతి చెందారు. సంఘటన స్థలానికి ఎస్ఐ చేరుకుని క్షతగాత్రులను ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి ప్రమాదానికి గల కారణాలను స్థానికులను అడిగి తెలుసుకుని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.







## ఎంజిఎంలో ఘనంగా వైద్య ఆరోగ్య దినోత్సవం

ప్రభాతవార్త- పోచమ్మమైదాన్:

తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా బుదవారం నిర్వహించినటువంటి తెలంగాణ వైద్య, ఆరోగ్యశాఖ దినోత్సవం వరంగల్ ఎంజిఎం ఆసుపత్రిలో ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వరంగల్ జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య విచ్చేసి ఎంజిఎం ఆసుపత్రిలో స్వయంగా వెయ్యి మందికి పైగా రోగులకు పండ్ల పంపిణి చేయడంతో పాటు వారికి అందుతున్న వైద్య సేవల గురించి అడిగి తెలుసుకున్నారు. అనంతరం బ్లడ్ డొనేషన్ క్యాంపును ప్రారంభించి 70 యూనిట్ల బ్లడ్‌ను కలెక్ట్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎంజిఎం హాస్పిటల్ సూపరిండెంట్ డా.వలుపదాస్ చంద్రశేఖర్, డిప్యూటి సూపరిడెంట్ డా.పరుషురాం, వివిధ విభాగాలకు చెందినటువంటి విభాగాల అధిపతులు ఆర్ఎంవోలు ఆసుపత్రి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# అక్రమ కట్టడాల్లో 'ప్రభాకర' హస్తం





**(మొదటి పేజీ తరువాయి..)**

అధికారులు నోటీసులు ఇచ్చినా కానీ వాటిని బేఖాతరు చేస్తూ అతనే నియంత పోకడలకు పోతూ తన కనుసన్నల్లో అంతా జరిగిస్తున్నాడు...

### నిద్రావస్థలో మున్సిపల్ యంత్రాంగం

గత రెండేళ్ల క్రితం ఈ భవన నిర్మాణానికి సంబంధించి నోటీసు కూడా జారీ చేశారు. అక్రమ నిర్మాణాన్ని నిలిపివేయాలని లేఖ ఇచ్చారు. అయితే అధికారుల అసమర్థత వల్ల, మున్సిపల్ యంత్రాంగం సరిగా పట్టించుకోకపోవడం వల్ల మరలా తాజాగా నిర్మాణ పనులు మొదలుపెట్టారు. అంటే ఇదంతా టీపీవో కనుసన్నల్లోనే జరుగుతున్నట్లు తెలుస్తోంది. 18.09.2021న మున్సిపాలిటీ ద్వారా పంపించిన లేఖలోని అంశాలు ఇలా ఉన్నాయి... "పురపాలక సంఘం కొత్తగూడెం - పట్టణ ప్రణాళిక విభాగం - సమాచార లేఖ - శ్రీపసుపులేటి భాస్కర్‌రావు, తండ్రి సత్యనారాయణ, ఇంటి నంబర్ 13-1-49/2, ప్యూన్‌బస్తీ ఏరియా అక్రమ భవ నిర్మాణం నిలిపివేత గురించి... పైన తెలిసిన విషయానుసారం, మీరు పురపాలక సంఘం వారి నుంచి ఎలాంటి అనుమతులు లేకుండా అక్రమ భవన నిర్మాణం చేస్తున్నారు. కావున నూతన పురపాలక చట్టం సెక్షన్ 178, 181, 185ల ప్రకారం అనుమతి, ఆమోదం లేక నిర్వహించిన నిర్మాణాను కూల్చివేయుట, లేదా అభివృద్ధి చేసిన వ్యక్తి ఎవరైనా మూడు సంవత్సరాల వరకు విస్తరించగల కాల వ్యవధి కారాగారవాసము తోను, లేదా భూమి లేక భవనము ఉపయోగించినప్పుడు రిజిష్టీకరణ శాఖచే నిర్ధారించినట్లుగా, భూమితో సహా భవనము యొక్క విలువలో 25 శాతం వరకు జరిమానాతో శిక్షించబడును...కావున ఈ భవన నిర్మాణమును ఈ రోజు నుంచి యధాతథంగా నిలిపివేసి తగు అనుమతులు పొందవలెనని తెలియజేయనైనది... కొత్తగూడెం మున్సిపల్ కమిషనర్"... అంటూ లేఖలో ఉంది. అంటే రెండేళ్ల క్రితం ఇచ్చిన లేఖలో సెక్షన్లు, తీసుకునే యాక్షన్ గురించి వివరించినప్పుడు... తాజాగా ఆ భవన నిర్మాణం జరుగుతుంటే అధికారులు ఎందుకు ఈ లెటర్‌ను ఆధారంగా చేసుకొని యాక్షన్ తీసుకోవడం లేదంటూ ప్రజలు ఆరోపిస్తున్నారు.

### స్థానిక అధికారి అండదండలతోనే అక్రమ నిర్మాణం...

చిన్న గుడిసె కడితే ఊరుకోని అధికారులు ఏకంగా అంతస్తులపైన అంతస్తులు కడుతూ నిబంధనలకు తూట్లు పొడుస్తుంటే ఎందుకు ఊరుకుంటారంటూ ప్రజలు ప్రశ్నిస్తున్నారు. అయితే సదరు యజమాని మాత్రం తనకు అనుమతులు ఉన్నాయని, గతంలో మాజీ ఎంపీ, ఇప్పుడు మంత్రితో ఫోన్ చేయించుకొని తన పలుకుబడితో నిర్మాణం చేయించుకుంటున్నట్లు చెప్తున్నారు... "సదరు భవన యజమాని మాత్రం తాను గతంలో ఖమ్మం ఎంపీగా ఉన్న ప్రస్తుతం మాజీ ఎంపీతో చెప్పించుకొని భవన నిర్మాణం చేసుకున్నానని, అందుకే తన భవన నిర్మాణం జరుగుతోంది. మరలా ఇప్పుడు ప్రస్తుతం ఉన్న మంత్రితో కూడా చెప్పించుకున్నాను. మమ్మల్ని ఎవరు ఆపరు. మంత్రుల సహాయ సహకారాలు మెండుగా ఉన్నాయి. నన్నెవరు ఆపరేరంటూ చెప్పడం విడ్డూరంగా ఉంది." కొత్తగూడెం మున్సిపాలిటీలో పేదలకు ఒకన్యాయం పెద్దలకు ఒక న్యాయమా... చట్టం అందరికీ సమానంగా వర్తించదా... డబ్బులుంటే చుట్టం అయిపోతుందా అంటూ ప్రజలు ఆరోపిస్తున్నారు.

### అక్రమ కట్టడాల్లో 'ప్రభాకర' హస్తం

ప్యూన్‌బస్తీలో అక్రమ నిర్మాణం విషయంలో సదరు టీపీవో అధికార దుర్వినియోగానికి పాల్పడుతున్నాడనే విషయం అవగతమవుతోంది. ఉన్నతాధికారులకు తెలియకుండా, అసలు వారి నోటీసులో ఈ విషయం లేకుండా చేస్తూ మసిపూసి మారేడుకాయ చేస్తున్నట్లు సదరు అక్రమ కట్టడం విషయం వారికి తెలియకుండా జాగ్రత్త పడుతూ తానే అన్ని చేస్తున్నట్లు తెలుస్తోంది. సదరు టీపీవో బదిలీ కావడంతో ఆయన స్థానంలోకి అదనపు బాధ్యతలు చేపట్టిన ఆయన స్థానికుడే కావడంతో తనకు అందరూ పరిచయుస్తేలే ఉన్నారు. దీంతో తాను లోకల్.. అంతా తానే చూసుకుంటానని చెప్తూ అలానే చెప్తూ అక్రమ కట్టడాలకు అభయహస్తం ఇస్తున్నాడనే ఆరోపణలు కోకొల్లలుగా వినిపిస్తున్నాయి. సదరు అధికారి అక్రమాలు, అవినీతి అంతా బట్టబయలవుతున్నా అధికారులు మాత్రం ఎలాంటి యాక్షన్ తీసుకోవడం లేదు. సదరు అధికారిని బదిలీ చేస్తే అయినా కొత్తగూడెంలో అక్రమ కట్టడాలు తగ్గుతాయంటూ ప్రజలు చెప్తున్నారు. ఈ విషయమై వివరణ కోరేందుకు కొత్తగూడెం మున్సిపల్ కమిషనర్‌ను వివరణ కోరేందుకు ప్రయత్నించగా ఫోన్ లిఫ్ట్ చేయకపోవడం గమనార్హం.

### ఎవరికి చెప్పినా ఏం కాదు.. అంతా నా ఇష్టం: తలుగు అనీల్, 5వ వార్డు కౌన్సిలర్

అక్రమ నిర్మాణం విషయమై సదరు టీపీవోను అడిగాను.. "నువ్వు ఏమైనా చేసుకో ఎవరికైనా ఫిర్యాదు చేసుకో. నా ఇష్టం. నేను దాన్ని పట్టించుకోను. కలెక్టర్‌కు చెప్పుకో లేదా కమిషనర్‌కు అయినా చెప్పుకో. ఎవరూ ఏమీ చేయలేరు. అంతకుముందు పర్మీషన్ ఉందేమో, పట్టా వచ్చిందేమో అని అన్నాడు. ఇప్పుడేమో పనులు మాత్రం ఆగవు నువ్వు ఎవరికైనా చెప్పుకో అంటూ చెప్తున్నాడు." భయం పోయింది. విచ్చలవిడి తనం పెరిగిపోయింది. కమిషనర్‌కు రాత పూర్వకంగా ఫిర్యాదు చేశాను. యాక్షన్ తీసుకుంటానని చెప్పారు. నాకు సంబంధం లేదని ఇంచార్జి టీపీవో సార్ చెప్పడం విడ్డూరంగా ఉంది.

# ఆరోగ్య తెలంగాణగా మార్చడమే ధ్యేయంగా పనిచేస్తున్న కెసిఆర్

వైరా,జూన్14,(ప్రభాతవార్త):

వైరా నియోజకవర్గ కేంద్రంలో తెలంగాణ రాష్ట్ర దశాబిద ఉత్సవాల సందర్భంగా వైద్య ఆరోగ్య దినోత్సవం వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వేడుకలను జ్యోతిప్రజ్వాలన చేసి ప్రారంభించారు. అనంతరం గర్భిణీ స్త్రీలకు ప్రభుత్వం అందజేసిన న్యూట్రిషన్ కిట్లను ఎమ్మెల్యే రాములునాయక్, అడిషనల్ కలెక్టర్ స్నేహలత పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి కెసిఆర్ వైద్య ఆరోగ్యశాఖ సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తున్నారని అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రజలకు మెరుగైన వైద్యసేవలు అందించేందుకు ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టారని అన్నారు. పేదల కోసం కంటి వెలుగు, ఆరోగ్యశ్రీ, మహిళలకు ఆరోగ్య మహిళ



మరెన్నో పథకాలు అమలు చేసి దేశంలోనే గొప్ప వ్యక్తిగా పేరు తెచ్చుకున్నారని అన్నారు. రాష్ట్రంలో వైద్య రంగాన్ని అభివృద్ధి చేసేందుకు రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాల్లో మెడికల్ కళాశాలలు స్థాపించారని అన్నారు. కరోనా సమయంలో ప్రజలను రక్షించేందుకు వైద్య ఆరోగ్యశాఖ ద్వారా వేలకోట్ల రూపాయలు వెచ్చించి ప్రజలను రక్షించారని అన్నారు. అలాంటి మహానుభావుడు ముఖ్యమంత్రి కెసిఆర్‌ను మరోసారి ముఖ్యమంత్రిగా ఎన్నుకోవాలని కోరారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రతిఒక్కరికి అందేవిధంగా కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ డిఎంహెచ్‌వో డాక్టర్ రాంబాబు, ఏఎంసి చైర్మన్ బిడికె.రత్నం, ఎంపిపి వేల్పుల పావని, జెడ్పిటిసి నంబూరు కనకదుర్గ, మున్సిపాల్ కమీషనర్ వెంకటేశ్వరరావు, కట్టా కృష్ణార్జున్‌రావు, టిఆర్ఎస్ మండల అధ్యక్షులు బాణాల వెంకటేశ్వర్లు, డాక్టర్ కాపా మురళీకృష్ణ, మిట్టపల్లి సత్యంబాబు, మాజీ ఎమ్మెల్యే బానోతు చంద్రావతి, సర్పంచ్‌లు, ఎంపిటిసీలు, ఆశా కార్యకర్తలు, నియోజకవర్గం ఎంపిటిసిలు, వైద్య సిబ్బంది, స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు, వైద్య ఆరోగ్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ప్రత్యక్ష దేవుళ్లు' వైద్యులు': ఎమ్మెల్యే సండ్ర

**కరోనా సమయంలో వారి సేవలు వెలకట్టలేనివి**

**వారికి ఎన్ని సన్మానాలు చేసిన తక్కువే**

సత్తుపల్లి, జూన్ 14, (ప్రభాతవార్త):

ప్రతి మనిషి ప్రాణాపాయ స్థితిలో మరియు వివిధ రకాల ప్రమాదాలలో సైతం హాస్పిటల్స్‌లో చేరినటువంటి వారిని రక్షించి ప్రాణాలు నిలబెట్టే ప్రత్యక్ష దేవుళ్ళు వైద్యులు అని ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య అన్నారు. రాష్ట్ర అవతరణ దశాబ్ది దినోత్సవంలో భాగంగా బుధవారం లక్ష్మీ ప్రసన్న హాలులో ఏర్పాటు చేసిన వైద్య ఆరోగ్య దినోత్సవం సందర్భంగా ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే సండ్ర మాట్లాడుతూ ప్రపంచాన్ని గడగడలాడించిన కరోనా నేపథ్యంలో వైద్యులు, సిబ్బంది వారి ప్రాణాలను లెక్క చేయకుండా ఎంతో మందిని బ్రతికించారని, వారు చేసిన సేవలు వెలకట్టలేనివని ,ఇన్ని సేవలు అందించిన వీరి సేవలకు ఎన్ని సన్మానాలు చేసినా తక్కువేనని ఈ సందర్భంగా ఎమ్మెల్యే సండ్ర గుర్తు చేశారు. 9 ఏళ్లలో వైద్య రంగంలో సాధించినటువంటి ప్రగతి చాట్లను స్టాల్స్‌లో ఏర్పాటు చేయడంతో వాటిని పరిశీలించిన ఎమ్మెల్యే సిబ్బందిని అభినందించారు. సీఎం కేసీఆర్ ఈ 9 ఏళ్ల కాలంలో వైద్య రంగంలో పెను మార్పులు తీసుకొచ్చారని, ప్రజలు ఆరోగ్యవంతంగా సుఖంగా ఉండాలనే ఉద్దేశంతో రూ. 4 వేల కోట్లు



ఉన్న బడ్జెట్‌ను రూ. 12వేల కోట్లు వైద్య రంగానికి కేటాయించడం జరిగిందన్నారు. సత్తుపల్లి నియోజకవర్గంలో ఆరోగ్య సేవలు గతం కన్నా ఇప్పుడు మెరుగ్గా ఉన్నాయని, పేషెంట్లకు వైద్యం సకాలంలో అందించి వారికి దోహద పడుతున్నారని ఈ సందర్భంగా అన్నారు. కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రపంచంలో ఎక్కడా లేని విధంగా ప్రవేశ పెడితే ఈ పథకం ద్వారా 55 లక్షల మంది కంటి వెలుగు ద్వారా పరీక్షలు చేయించుకొని లబ్ది పొందారని, ఈ పథకాన్ని పక్క రాష్ట్ర ముఖ్యమంత్రులు అయిన ఢిల్లీ సీఎం కేజ్రీవాల్, కేరల సీఎంలు విజయన్ వారి వారి రాష్ట్రాలలో కూడా అమలు చేస్తామని ముందుకు వచ్చారన్నారు. వైద్యులు, మరియు సిబ్బందిని ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఏరియా ఆస్పత్రి సూపరిడెంట్ డా. బి. వెంకటేశ్వర్లు, డిప్యూటీ డిఎంఅండ్ హెచ్ఓ డా. సీతారాం, వైద్యులు డా. కిరణ్, డా. భాస్కర్ నాయక్, వైద్యులు, వైద్య సిబ్బందితో పాటు గ్రంథాలయ సంస్థ చర్మన్ కొత్తూరు ఉమా మహేశ్వరరావు, ఆత్మ చైర్మన్ వనమా వాసు, మున్సిపల్ చైర్మన్ కూసంపూడి మహేష్, ఎంపీపీ దొడ్డా హైమావతి శంకర్‌రావు, లక్కినేని అలేఖ్య, డీసిసిబి డైరెక్టర్ చల్లగుండ్ల కృష్ణయ్య, పట్టణ అధ్యక్ష, కార్యదర్శులు ఎస్‌కె.రఫి, మల్లూరు అంకం రాజు, యూత్ అధ్యక్షులు వల్లభనేని పవన్, కౌన్సిలర్‌లు మట్టా ప్రసాద్, షేక్. చాంద్‌పాషా, గ్రాండ్ మౌలాలి, అద్దంకి అనీల్, వీరపనేని రాధిక బాబి, అధికారులు, అనధికారులు పాల్గొన్నారు.

# సిఇవో, క్యాషియర్‌ను సస్పెండ్ చేసిన పాలకవర్గం

గరిడేపల్లి, జూన్ 14, (ప్రభాతవార్త

రాయినిగూడెం ప్రాథమిక సహకార సంఘంలో సిఇవో కాట్రేవుల లక్ష్మయ్య, క్యాషియర్ గోపాలకృష్ణను పాలకవర్గం సస్పెండ్ చేసినట్లు సంఘం ఛైర్మన్ ముప్పారపు రామయ్య బుధవారం విలేకరులకు తెలిపారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతు సంఘంలో ఇటీవల జరిగిన దొంగతనానికి బాధ్యులైన క్యాషియర్ బాదె గోపాల కృష్ణ, కార్యదర్శి లక్ష్మయ్యను సస్పెండ్ చేసినట్లు తెలిపారు. దొంగతనానికి సంబంధించిన డబ్బులను క్యాషియర్ వద్ద నుంచి రికవరీ చేసినట్టు తెలిపారు. కౌంటర్‌లో ని లాకర్‌లో పెట్టాల్సిన డబ్బులను బాధ్యత లేకుండ నిర్లక్ష్యంగా వ్యవహరించిన క్యాషియర్‌ను, జాయింట్ కస్టడీలో ఉండాల్సిన నగదును కేవలం క్యాషియర్‌కు వదిలివేసి విధుల పట్ల నిర్లక్ష్యంగా ఉన్న సిఇవోను సస్పెండ్ చేస్తు పాలకవర్గం నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. దీంతో పాటు సంఘ కార్యక్రమాలకు ఎటువంటి బ్బంది కలుగకుండ తాత్కాలిక సంఘం కార్యదర్శిగా నిడిగొండ కనకయ్య, క్యాషియర్‌గా పాలెల్లి అంజయ్యను నియమించినట్లు తెలిపారు. రైతులకు నష్టం జరిగే ఎటువంటి విషయాలను సహించవమన్నారు. రైతుల సేవలే లక్ష్యంగా పాలకవర్గం పనిచేస్తుందని ఆయన స్పష్టం చేశారు. ఇకముందు సంఘంలో ఇలాంటి సంఘటన లు చోటుచేసుకోకుండ అవసరమైన చర్యలు తీసు కుంటామని తెలిపారు. కార్య క్రమంలో వైస్ చైర్మన్ బొల్లేపల్లి రామనాథం, డైరెక్టర్లు యరబోలు పుల్లారెడ్డి,కృష్ణ,నాగే శ్వరరావు, వెమ్మగాని వెంకటేశ్వర్లు, సైదులు, సాంబయ్య, వీరస్వామి, రజిత, సుకన్య, బ్యాంక్ మేనేజర్ రవికుమార్ సూపర్‌వైజర్ రవీందర్‌రెడ్డి తదితరులు పాల్గొ న్నారు.

# ప్రహరీ గోడను కూల్చి వేసిన 7గురు వ్యక్తులపై కేసు నమోదు

కామేపల్లి, జూన్ 14 (ప్రభాతవార్త :

కామేపల్లి మండలం నెమలిపురిలో రాత్రి వేళలో ట్రాక్టర్‌తో ప్రహరీ గోడను కూల్చివేసిన 7గురు వ్యక్తులపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై అన్నం కిరణ్‌కుమార్ బుధవారం తెలిపారు.దారావత్ ద్వాలికి భూక్యా మోహన్, విజయ దంపతులకు ఇంటి స్థలం విషయమై వివాదం నెలకొందని ఈ నేపథ్యంలోనే ఆ స్థలంలో మాకు వాట వస్తుందని ట్రాక్టర్‌తో ప్రహరీ గోడను కూల్చి వేశారని తెలిపారు.సంఘటన వివరాలను పేర్కొంటూ ద్వాలి చేసిన ఫిర్యాదు మేరకు మోహన్, విజయ్‌తో పాటు మరో 5గురిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## నేరాలు-దారుణాలు

### సీపీఎం సీనియర్ నాయకుడు వీరస్వామి మృతి



ఖమ్మం (రూరల్), జూన్ 14, (ప్రభాతవార్త :

మండలంలోని తెల్దారుపల్లి గ్రామానికి చెందిన సీపీఎం సీనియర్ నాయకుడు, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కమిటీ సభ్యుడు లింగంపల్లి వీరస్వామి (70) బుధవారం ఉదయం గుండెపోటుతో మృతి చెందారు. లింగపల్లి మృతదేహంపై సీపీఎం తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం ఎర్రజెండా కప్పి నివాళులర్పించారు. వీరస్వామి తన జీవితాంతం ఎర్రజెండా నీడలోనే బ్రతికారని తెలిపారు. పార్టీపై ఎనలేని ప్రేమను చూపించిన వ్యక్తి లింగంపల్లి అన్నారు. లింగంపల్లి కుటుంబానికి తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు. మృతునికి భార్య చిన్న సైదమ్మ, ముగ్గురు కుమార్తెలు ఉన్నారు. కుమారుడు మల్లేశ్వరరావు గత సంవత్సరం సాగర్ కాల్వలో పడి మృతి చెందాడు. వీరస్వామి మృతదేహాన్ని సందర్శించి నివాళులర్పించిన వారిలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి పొన్నం వెంకటేశ్వరరావు, పార్టీ పాలేరు నియోజకవర్గ ఇన్‌చార్జ్ బండి రమేష్, తమ్మినేని విజయలక్ష్మీ, సర్పంచ్ సిద్దినేని కోటయ్య, యర్రా శ్రీనివాసరావు, పొన్నెకంటి సంగయ్య, పి మోహన్‌రావు, దోనోజు లక్ష్మయ్య, తమ్మినేని వెంకట్రావు, తమ్మినేని కోటేశ్వరరావు, రంజాన్, యల్లంపల్లి నాగయ్య, జక్కంపూడి కృష్ణ, యర్రా నర్సింహారావు, సత్తెనపల్లి శ్రీను, నెల్లుట్ల వెంకన్న, దొనకొండ ముత్తయ్య, సిరికొండ అప్పారావు, సైదులు, తమ్మినేని కమలమ్మ, పెండ్యాల సుమతీ, సావిత్రీ, వాణి, సైదమ్మ, రాజేశ్వరి, ఉష తదితరులు పాల్గొన్నారు.

### మద్యం మత్తులో ఆత్మహత్య

కామేపల్లి, జూన్ 14 (ప్రభాతవార్త):

మద్యం మత్తులో పురుగుమందు సేవించి ఆత్మహత్యాయత్నానికి పాల్పడిన వ్యక్తి చికిత్స పొందుతూ మృతి చెందిన సంఘటన కామేపల్లి మండలం బర్లగూడెం గ్రామంలో చోటు చేసుకుంది. ఎస్సై అన్నం కిరణ్‌కుమార్ కథనం మేరకు ఇలా ఉన్నాయి..... గుగులోత్ బాబు (52) మద్యానికి బానిస అయ్యాడు.ఈ క్రమంలోనే మద్యం మత్తులో పురుగుమందు సేవించి ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డాడు.దీంతో కుటుంబీకులు చికిత్స నిమిత్తం ఖమ్మం ప్రభుత్వ ప్రధాన వైద్యశాలకు తరలించగా చికిత్స పొందుతూ మృతి చెందాడు.ఈ సంఘటన వివరాలను పేర్కొంటూ మృతుని కుమారుడు మనోహర్ స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా మృతదేహానికి పోస్టుమార్టం నిర్వహించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై కిరణ్‌కుమార్ బుధవారం తెలిపారు.

### డిపిఆర్ఓ మాతృమూర్తి అంతిమయాత్ర

కల్లూరు, జూన్ 14, (ప్రభాతవార్త

ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా డిపిఆర్ఓ శీలం శ్రీనివాసరావు మాతృమూర్తి శీలం సరస్వతి గుండెపోటుతో మృతిచెందగా బుధవారం జరిగిన ఆమె అంతిమ యాత్రలో ఉమ్మడి జిల్లా అధికారులు పాల్గొన్నారు.



ఈ సందర్భంగా డిపిఆర్ఓ శ్రీనివాసరావు కుటుంబాన్ని పరామర్శించి శీలం సరస్వతి పార్థీవదేహానికి ఘనంగా నివాళులర్పించారు. ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఉద్యానవన శాఖ జిల్లా అధికారి జినుగు మరియన్న పాల్గొని పార్థీవదేహాన్ని మోసి మానవత్వాన్ని చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో సత్తుపల్లి ఆర్డీఓ అధికారి సంగపు వెంకట పుల్లయ్య, కల్లూరు సర్పంచ్ లక్కినేని నీరజా రఘు, నాయకులు పసుమర్తి చందర్‌రావు, మండల ప్రముఖులు తదితరులు పాల్గొన్నారు.




## దుమ్ముగూడెం వైద్యాధికారులకు అవార్డుల పంట

**-దశాబ్ధి ఉత్సవాల్లో పర్ణశాల పీహెచ్‌సీ వైద్యాధికారిణి, ఆర్లగూడెం ఆయుర్వేద వైద్యాకారిణిలకు అవార్డుల ప్రధానం**

*దుమ్ముగూడెం, ప్రభాతవార్త :*

తెలంగాణ దశాబ్ధి ఉత్స వాల్లో భాగంగా వైద్యఆరోగ్య శాఖ నిర్వహించిన ఆరోగ్య తెలంగాణ కార్యక్రమంలో భాగంగా భద్రాచలం నియోజకవర్గంలోని వైద్యఆరోగ్యశాఖలో ఉత్తమ ప్రతిభ కనపరిచిన ఇద్దరు దుమ్ముగూడెం వైద్యాధికారిణిలకు బుధవారం జిల్లా వైద్యఆరోగ్యశాఖ ఉన్నతాధికారులు అవార్డుల ప్రధానం చేశారు. బుధవారం వైద్యఆరోగ్య దినోత్స వం సందర్భంగా బుధవారం భద్రాచలంలో జరిగిన దశాబ్ధి ఉత్స వాల్లో భాగంగా ఉత్తమ పనితీరు కనపరిచిన పర్ణశాల పీహెచ్‌సీ వైద్యాధికారిణి డా.రేణుకారెడ్డి, ఆర్లగూడెం ప్రభుత్వ ఆయుర్వేద వైద్యశాలలో వైద్యురాలుగా పనిచేస్తున్న డా.ఉషారాణిలకు భద్రాద్రికొత్తగూడెం జిల్లా డీఎం అండ్ హెచ్‌వో డా.శిరీష పలువురు అధికారుల చేతులమీదుగా ఉత్తమ సేవా పత్రాలను అందించారు. ప్రజలకు మెరుగైన వైద్యసేవలు అందించడంలో దుమ్ముగూడెం మండలంలానికి చెందిన ఇద్దరు డాక్టర్‌లకు ఈ సేవా పత్రాలు అందుకోవడం పట్ల పలువురు అధికారులు వైద్యఆరోగ్య శాఖ సిబ్బంది వారిని అభినందించారు.

## సీతమ్మసాగర్ ప్రాజెక్టు పర్యావరణ అనుమతులు ఇప్పించాలి

**-ప్రజాఅభిప్రాయ సేకరణ సమావేశంలో అభిప్రాయాలు తెలిపిన దుమ్ముగూడెం ప్రజాప్రతినిధులు**

*దుమ్ముగూడెం, ప్రభాతవార్త :*

ప్రజలకు బహుళ ప్రయోజనాలు కల్పించే సీతమ్మసాగర్ ప్రాజెక్టుకు కేంద్ర ప్రభుత్వం త్వరితగతిన పర్యావరణ అనుమతులు ఇప్పించాలని దుమ్ముగూడెం ఎంపీపీ రేసులక్ష్మి, బీఆర్‌ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు అన్నెం సత్యనారాయణమూర్తి కేంద్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. బుధవారం అశ్వాపురం మండలంలోని జరిగిన సీతమ్మసాగర్ ప్రాజెక్టు పర్యావరణ పరిరక్షణ, ప్రజాసేకరణ కార్యక్రమంలో వారు పాల్గొని మాట్లాడుతూ .. సీతమ్మసాగర్ ప్రాజెక్టు నిర్మించడం వలన 6లక్షల ఎకరాలకు సాగునీరు అందుతుందని దానితో పాటు త్రాగునీరు సౌకర్యం కూడా ఉంటుందని, ప్రాజెక్టు నిర్మించడం వల్ల భూగర్భజలాలు పెరిగే అవకాశం దుమ్ముగూడెం మండలానికి చెందిన మారుమూల గిరిజన రైతాంగానికి మేలు చేకూరే విధంగా ప్రగళ్ళపల్లి లిఫ్ట్ ఇరిగేషన్ పనులు కూడా చేపట్టి ఆదివాసీ ప్రాంతంలో ఉన్న రైతులకు సాగునీటి వసతి కల్పించాలని, కాలుష్య నియంత్రణ అధికారులకు విన్నవించారు. ఈ కార్యక్రమంలో బీఆర్‌ఎస్ పార్టీ మండల కార్యదర్శి కణితి రాముడు, సర్పంచ్ సోడే జ్యోతి, తునికి కామేష్, దామెర్ల శ్రీనివాసరావు, సంత్రపల్లి వెంకటేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.



## అచ్యుతాపురం గ్రామంలో బడిబాట కార్యక్రమం

*దుమ్ముగూడెం, ప్రభాతవార్త :*



ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమంలో భాగంగా మండల పరిధిలోని అచ్యుతాపురం గ్రామంలో భాగంగా ఎంపీపీఎస్ పాఠశాలలో 1వ తరగతిలో చేరిన విద్యార్థులకు బుధవారం సామూహిక అక్షరాభ్యాసం కార్యక్రమాన్ని నిర్వహించారు. స్థానిక సర్పంచ్ తెల్లం కృష్ణవేణి అక్షరాభ్యాస కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ .. ప్రైవేటు పాఠశాలలకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలలో ప్రభుత్వం అన్ని సౌకర్యాలు కల్పించిందని, విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు మధ్యాహ్న భోజన పథకం తదితర కార్యక్రమాలను ఉచితంగా విద్యార్థులకు అందిస్తుందని ప్రభుత్వ పాఠశాలలో క్వాలిఫైడ్ ఉపాధ్యాయులతో మెరుగైన విద్యను అందిస్తుందని ఆమె అన్నారు. తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలని ఆమె విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ బీ.నాగమణి, ఎస్ఎంసీ చైర్మన్ కే.రుపారాణి, పాఠశాల హెచ్ఎం ఏ.జే.ప్రభాకర్, పలువురు ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## దళితులకు అన్యాయం చేస్తున్న రాష్ట్ర ప్రభుత్వం

**-బిజేపీ దళిత మోర్చా జిల్లా కార్యదర్శి జెట్టి వెంకటరాజు**

*దుమ్ముగూడెం, ప్రభాతవార్త :*



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిజమైన దళితులకు అన్యాయం చేస్తుందని బిజేపీ దళిత మోర్చా జిల్లా కార్యదర్శి జెట్టి వెంకటరాజు ఆరోపించారు. బుధవారం ఆ పార్టీ నాయకుల సమావేశం తెల్లం చలపతి అధ్యక్షతన బుధవారం జరిగింది. ఈ సందర్భంగా జెట్టి వెంకటరాజు పాల్గొని మాట్లాడుతూ .. రాష్ట్ర ప్రభుత్వం దళితుల కోసం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు నకిలీ ఎస్సీ సర్టిఫికేట్లు తీసుకున్నవారికే అందుతున్నాయని, నిజమైన దళితులకు పథకాలు అందడం లేదని, నకిలీ సర్టిఫికేట్ల జారీలో రెవెన్యూ అధికారుల పాత్రను ఎన్ని సార్లు ప్రశ్నించినా ప్రభుత్వం ఉన్నతాధికారులు, ప్రభుత్వం పట్టించుకోవడం లేదని ఆయన దుయ్యబట్టారు. రానున్న రోజుల్లో ప్రజలు ఓటు ద్వారా బీఆర్‌ఎస్ ప్రభుత్వానికి బుద్ది చెపుతారని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ మండల అధ్యక్షుడు తెల్లం శేఖర్, కామయ్య, చెలపతిరావు, వసంతరావు, రాఘవయ్య, జెట్టి వెంకటేశ్వర్లు, బీ.జోగారావు, తదితరులు పాల్గొన్నారు.

## భద్రాద్రి రక్తదాతకు గవర్నర్ పురస్కారం

*భద్రాచలంఅర్బన్, ప్రభాతవార్త:*

భద్రాచలంకు చెందిన యువకుడు, 50కు పైగా రక్తదానం చేసి పలువురిని అపత్కర పరిస్థితుల్లో ఆదుకున్న కొప్పుల మురళి విశిష్ట పురస్కారం అందుకున్నాడు. బుధవారం హైదరాబాద్‌లోని రాజ్‌భవన్‌లో సంస్కృతి కమ్యూనిటీ హాల్‌లో ప్రపంచ రక్తదాన దినోత్స వం కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో అత్యధిక సార్లు రక్తదానం చేసినందుకు, అలాగే ఏజెన్సీలో ప్రాణాపాయ స్థితితోల ఉన్న ఎందరికో రక్తదానం చేసి విశిష్ట సేవలు అందించినందుకు, ఈ కార్యక్రమానికి అతిధిగా హాజరైన్ గవర్నర్ డాక్టర్ తమిళిసై సౌందరరాజన్ చేతులు మీదుగా మదర్ థెరిసా చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు కొప్పుల మురళికి పురస్కారం అందజేసి సేవలను కొనియాడారు. అనంతనం భవిష్యత్తులో కూడా ఇలాగే మరిన్ని సేవలు అందించాలని కోరారు.

## కొత్తకోట దయాకర్‌రెడ్డి మృతిపట్ల సంతాపం

*దుమ్ముగూడెం, ప్రభాతవార్త :*

తెలుగుదేశం పార్టీ కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ పార్టీ అధ్యక్షుడు కొత్తకోట దయాకర్‌రెడ్డి అకస్మిక మృతిపట్ల ఆ పార్టీ దుమ్ముగూడెం మండల అధ్యక్షుడు కొమురం దామోదర్ బుధవారం ఒక ప్రకటనలో సంతాపం తెలిపారు. తెలుగుదేశం పార్టీ అభివృద్ధికి ఎనలేనిసేవలు అందించిన దయాకర్‌రెడ్డి అకస్మిక మృతి బాధాకరమని ఆయన అన్నారు. ఈ సందర్భంగా ఆయన కుటుంబానికి సంతాపాన్ని, సానుభూతిని తెలిపారు.

## 12 మందిపై బైండోవర్ కేసులు

*దుమ్ముగూడెం, ప్రభాతవార్త :*

అక్రమంగా నాటుసారా విక్రయిస్తున్న దుమ్ముగూడెం మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన 12 మందిపై భద్రాచలం ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ శాఖ అధికారులు బైండోవర్ కేసులు నమోదు చేసి బుధవారం దుమ్ముగూడెం తహసిల్దార్ కార్యాలయంలో హాజరుపరిచారు. మండల పరిధిలోని ఆర్లగూడెం, కొత్తమారేడుబాక, సీతానగరం, లక్ష్మీనగరం, చెలకజంతెనం, పర్ణశాల డబ్ల్యూ.ఎల్.రేగుబల్లి, సాటివారిగూడెం, సుజ్ఞానపురం, పేరాయిగూడెం గ్రామాలకు చెందిన ఒక్కొక్కరిపై చిన్ననల్లబెల్లి గ్రామానికి చెందిన ఇద్దరిపై బైండోవర్ కేసులు నమోదు చేసి తహసిల్దార్ కార్యాలయంలో హాజరుపరిచారు. భద్రాచలం ఎక్సైజ్ సీఐ రహీమున్నీసాభేగం ఆదేశాల మేరకు ఎస్సైలు బీ.మురళీకృష్ణ, సిబ్బంది వీరబాబు, బాబు, నర్సింహాచారి, తహసిల్దార్ కార్యాలయంలో నిందితులను హాజరుపరిచారు.

## రోటరీ క్లబ్ ఆఫ్ ఇన్ భద్ర వారి ఆధ్వర్యంలో ఒకేషనల్ అవార్డ్స్ ప్రధానం

*బూర్గంపహాడ్ ప్రభాతవార్త:*



ఐటీసీ అనుబంధ సంస్థ అయిన రోటరీ క్లబ్ ఆఫ్ ఇన్ భద్రా వారి ఆధ్వర్యంలో ఒకేషనల్ అవార్డ్సును ఐటీసీ ప్రాంగణంలోని ఆడిటోరియంలో ప్రధానం చేయడం జరిగింది. తమ తమ విధులలో సక్రమంగా పనిచేస్తూ అందరి మెప్పులను పొందిన వివిధ డిపార్ట్మెంట్స్‌కు చెందిన 11 సర్వీస్ ప్రొవైడర్ ఎంప్లాయిస్‌ను గుర్తించి వారిని సత్కరించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా రోటరీ అధ్యక్షులు టి.సూర్యభాస్కరరావు పాల్గొని కార్యక్రమాన్ని ఉద్దేవించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో రోటరీ కార్యదర్శి డాక్టర్ టి.విజయ్‌కుమార్, జేకే దాస్, ఏవీఎస్ గోవిందరావు, మరదన శ్రీనివాస్, చాంద్ భాషా తదితరులు పాల్గొన్నారు.

## కేటీఆర్ పర్యటన ఏర్పాట్లను పరిశీలించిన ఎమ్మెల్యే

*పరకాల, జూన్ 14, ప్రభాతవార్త*

ఈ నెల 17న రాష్ట్ర ఐటీ, మున్సిపల్ శాఖ మంత్రి కేటీఆర్ వరంగల్ పర్యటనలో భాగంగా గీసుకొండ, సంగెం మండలాల పరిధిలోని టెక్స్‌టైల్ పార్కులో నూతనంగా ఏర్పాటు చేయనున్న యంగ్ వన్ కంపెనీ నిర్మాణ పనులకు మంత్రి కేటీఆర్ శంఖుస్థాపన చేయనున్నారు.ఈ సందర్భంగా బుధవారం పరకాల శాసనసభ్యులు చల్లా ధర్మారెడ్డి సంబంధిత అధికారులతో కలిసి టెక్స్‌టైల్ పార్కును సందర్శించి ఏర్పాట్లను పరిశీలించారు.పరిశీలనలో భాగంగా ఏర్పాట్లపై అధికారులకు పలు సూచనలు చేశారు.ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, అధికారులు, బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# వైద్యఆరోగ్యశాఖ పై ప్రజల్లో మరింత భరోసా పెరగాలి

## -నియోజకవర్గంలో ఆరోగ్యసేవలు బేష్-'ఉత్తమ'సేవలకు ప్రశంసలు -వైద్యఆరోగ్యదినోత్సవంలో 'లింగాల'





**మధిర,జూన్14(ప్రభాతవార్త**

రాష్ట్రంలో తొమ్మిదేళ్ళకాలంలో అన్నిరంగాలతో పాటు వైద్యఆరోగ్యశాఖ ప్రజలకు వైద్యసేవలను అందించడంతో రాష్ట్రం దేశంలో ప్రగతిపథంలో మూడోస్థానంలో ఉందని, ప్రజల్లో మరింతగా ప్రభుత్వవైద్యంపై భరోసాను పెంపొందేలా కృషిజరగాల్సి ఉందని జిల్లా పరిషత్‌చైర్మన్ లింగాలకమల్‌రాజ్ కోరారు. బుధవారం మధిర నియోజకవర్గ పరిధిలో దశాబ్ది ఉత్స వాలలో బాగంగా స్థానిక పివిఆర్ కళ్యాణమండపంలో వైద్యారోగ్యదినోత్స వాన్ని జిల్లా టిబి విభాగం అధికారి డా.వరికూటిసుబ్బారావు ఆధ్యక్షతన జరిగింది. కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా హాజరైన జడ్పీచైర్మన్ లింగాల మాట్లాడుతూ రాష్ట్రంలో తెలంగాణప్రభుత్వం ఏర్పడిన తరువాత ముఖ్యమంత్రి కెసిఆర్ విద్య,వైద్య రంగాలపై ప్రత్యేక దృష్టి సారించారన్నారు. 9ఏళ్ళకాలంలో వైద్యసేవలను ప్రతి ఒక్కరికి అందేలా పిహెచ్‌సిలు,సిహెచ్‌సిలు,జిల్లా వైద్యశాలలను ఆధునికీకరించడం, వైద్యులు,సిబ్బంది నియామకాలను చేపట్టడం తో పాటు కార్పోరేట్‌వైద్యసేవలను అందించేదిశగా ప్రతి జిల్లా కేంద్రంలో హృద్రోగ చికిత్స లు, ఇతర చికిత్స లు, స్కానింగ్‌లు,పరిక్షలు, డయాలసిస్ కేంద్రాలను ఏర్పాటుచేయడం జరిగిందన్నారు. ఆరోగ్యశ్రీసేవలు, కెసిఆర్‌కిట్, పౌష్టికాహారం అందిస్తున్నా మన్నారు. ప్రస్తుతం వైద్యవిద్యను ఆసక్తికలిగిన ప్రతి పేదకుటుంబ బిడ్డకు అందుబాటులో ఉండే విధంగా 33జిల్లాల్లో ప్రతిజిల్లా కేంద్రంలో వైద్యకళాశాలను ఏర్పాటుచేయడం జరిగిందన్నారు. మౌళికవసతుల కల్పన, నాణ్యమైన మందులు,అంబులెన్స్ సేవలను అందుబాటులో ఉంచుతూ పల్లె,బస్తీదవాఖానాలను ఏర్పాటుచేసి ప్రభుత్వ వైద్యాన్ని ప్రజలవద్దకు తీసుకువచ్చిన ఘనత సిఎంకెసిఆర్‌దేనన్నారు. మాతాశిశు సంక్షేమం, గర్భిణీస్త్రీల పట్ల ప్రత్యేకశ్రద్ధ,కాన్పులు చేయడంతో పాటు తల్లిబిడ్డలను క్షేమంగా ఇంటికి చేర్చుతూ, ప్రభుత్వం కెసిఆర్‌కిట్‌ను, నగదుప్రోత్సా హాకాన్నిఅందిస్తున్నదన్నారు. ప్రపంచం ఎదుర్కొన్న కోవిడ్ మహమ్మారి నుండి రాష్ట్రప్రజలనే కాకుండా ప్రపంచానికి రెమిడిసివర్‌ను అందించిన ఘనత మన రాష్ట్రానిది, అందులో మన జిల్లాకు ప్రాతినిధ్యం వహిస్తున్న రాజ్యసభ్యుడు బండిపార్థసారధిరెడ్డి కృషి అన్నారు.ఆయన ఆద్వర్యంలో టిబిబాధితులకు ప్రతినెలా ఆయన కోట్ల రూపాయల విలువైన పౌష్టికాహారాన్ని అందచేస్తూ సేవానిరతిని ప్రదర్శించడం అభినందనీయమన్నారు. కోవిడ్‌లో వైద్యశాఖ యంత్రాంగం అందించిన సేవలు ప్రసంశనీయమన్నారు. ప్రభుత్వపథకాల అమలులో క్షేత్రస్థాయిలో ఆశవర్కర్ల పాత్ర అనిర్వచనీయమైనదన్నారు. నియోజకవర్గంలో ప్రతి పిహెచ్‌సిలో గతంలో కంటే మెరుగైన సేవలు అందుబాటులో ఉండడం పట్ల వైద్యాధికారులను సిబ్బందిని అభినందించిన ఆయన, రానున్న రోజుల్లో మధిరలో వందపడకల ఆసుపత్రి, బనిగండ్లపాడులో ఆధునిక భవన నిర్మాణంతో మెరుగైన సేవలను అందించేందుకు అవకాశం ఉందని, వైద్యులు,సిబ్బంది విదినిర్వహణల్లో మరింత బాద్యతాయుతంగా పనిచేయాలని ఆయన కోరారు.

**'ఉత్తమ'సేవలకు ప్రశంసలు :** నియోజకవర్గం పరిధిలో వైద్యఆరోగ్యశాఖ పరిధిలో ఉత్తమసేవలందించిన వారికి లింగాల ప్రసంశాపత్రాలను జ్ఞాపికలను బహూకరించారు. వైద్యాధికారి డా.బి.వెంకటేష్(పిహెచ్‌సి మాటూరుపేట) సురేష్ (ఎల్‌టి-వల్లబి) సిహెచ్.సత్యవతి(ఫార్మసిస్ట ముదిగొండ) కె.భవాని స్టాఫ్‌నర్స్(బోనకల్) డి.నాగమణి ఎఎన్‌ఎం(ప్రొద్దుటూరు) ఎం.విజయలక్ష్మి 'ఆశ'వర్కర్( బనిగండ్లపాడు), వైద్యవిధాన పరిషత్ విబాగంలో మధిర సిహెచ్‌సి వైధ్యాధికారి డా.కనకపూడిఅనిల్, నీరజ (స్టాఫ్‌నర్స్) పద్మజ(ఫార్మసిస్ట్) ధియేటర్ అసిస్టెంట్ ఆనందరావులను అభినందించారు. ఈకార్యక్రమంలో మున్సిపల్‌ఛైర్‌పర్సన్ మొండితోకలత, వైస్‌పర్సన్ శీలంవిద్యాలత, ఎంపిపి లలిత,ఎర్రుపాలెం ఎంపిపి శిరీష, బోనకల్ ఎంపిపి సౌభాగ్యం, తహశీల్దార్ జి.కృష్ణ, ఎంపిడివో సిలార్‌సాహెబ్, ఆత్మచైర్మన్ గుర్రంరామారావు, కౌన్సిలర్‌లు వైవిఅప్పారావు, ఇక్బాల్, మాధవి, మేడికొండకళ్యాణి కిరణ్, నాయకులు రావూరిశ్రీను, కనుమూరి వెంకటేశ్వరరావు, హెటిరోడ్రగ్స్ ప్రతినిధి సుధాకర్ తదితరులున్నారు.

# విధినిర్వహణలో అత్యంత అప్రమత్తత అవసరం

## -ప్రయాణికుల భద్రతే లక్ష్యంగా ఉండాలి- రైల్వే అధికారులు సిబ్బందితో డిఆర్ఎం అభయ్‌కుమార్ గుప్త




**మధిర,జూన్14(ప్రభాతవార్త**

రైల్వేశాఖలో పనిచేస్తున్న ప్రతి ఒక్కరు విధినిర్వహణలో అత్యంత అప్రమత్తంగా ఉండాల్సి న అవసరం ఉన్నదని సౌత్‌సెంట్రల్‌రైల్వే డివిజనల్ రైల్వే మేనేజర్ అభయ్‌కుమార్ గుప్త కోరారు. బుధవారం మధిర రైల్వే స్టేషన్‌ను సందర్శించిన ఆయన స్టేషన్‌లో మౌళిక వసతులు, ట్రాక్‌ల పర్యవేక్షణ, టిక్కెట్ కౌంటర్‌లు, సిగ్నలింగ్‌సిష్టం తదితర అంశాలను తనిఖీ చేసారు. అనంతరం మధిర సబ్‌డివిజన్ పరిధిలోని రైల్వే శాఖకు చెందిన అన్ని శాఖల అధికారులు, సిబ్బందితో ఆయన సమావేశాన్ని నిర్వహించారు. ఇటీవలి ఒడిస్సా రాష్ట్రంలో జరిగిన రైలు ప్రమాదంలో 280మందికి పైగా మృత్యువాత పడడం, వేయిమందికి పైగా గాయాలపాలైన సంఘటనపై కేంద్రరైల్వేశాఖ చేపట్టిన సమస్యల ప్రక్షాలన, చేపట్టాల్సి న రక్షణ చర్యలపై మాట్లాడిన ఆయన ప్రతి స్టేషన్ పరిధిలోని యంత్రాంగం ట్రాక్‌ల పరిశీలన, పర్యవేక్షణ, సిగ్నలింగ్ వ్యవస్థలపై నిరంతరం దృష్టి సారించాలన్నారు. కుటుంబసమస్యలు, మానసిక ఇబ్బందులతో విధులకు హాజరుకావడం ద్వారా పనిపై దృష్టిసారించే అవకాశం తక్కువన్న ఆయన డ్యూటీ సమయాల్లో ప్రత్యేకశ్రద్ధ వహించాలని సూచించారు. ఎవరికైనా సమస్యలు ఉంటే తన దృష్టికి తీసుకురావాలన్నారు. ప్రయాణీకుల భద్రత,రైలు ప్రయాణంలో గమ్యం చేర్చేవిధంగా మనం వారి భద్రతే లక్ష్యంగా పనిచేయాలని కోరారు. వలు అంశాలపై సంబంధిత అధికారులకు సూచనలు చేసిన ఆయన ప్రతి స్టేషన్‌లో పరిశుభ్రతకు ప్రాధాన్యత ఇవ్వాలని ఆదేశించారు.

# ఐటి దాడులకు నిరసనగా కేంద్ర ప్రభుత్వ దిష్టిబొమ్మ దహనం

**బీబీనగర్, జూన్ 14 ప్రభాతవార్త**

భువనగిరి ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డిపై బుధవారం నిర్వహించిన ఐటి దాడులకు నిరసనగా బీబీనగర్ మండల కేంద్రంలోని పోచంపల్లి చౌరస్తాలో బిఆర్ఎస్ మండల కమిటీ ఆద్వర్యంలో కేంద్ర ప్రభుత్వ దిష్టిబొమ్మ దగ్ధం చేశారు. ఈ పలువురు నాయకులు మాట్లాడుతూ ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డికి రాజకీయంగా వస్తున్న ప్రజా ఆధరణను చూసి తట్టుకోలేకనే కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం కుట్ర పన్ని తప్పుడు చర్యలకు పాల్పడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి యర్కల సుధాకర్‌గౌడ్, బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు గోలి పింగల్‌రెడ్డి, మల్లగారి శ్రీనివాస్‌గుప్తా, మండల పార్టీ అధ్యక్షులు రాచమల్ల శ్రీనివాస్, చింతల సుదర్శన్‌రెడ్డి, మంచాల రవికుమార్, సోం రమేస్, జక్కి నగేష్, చింతల లక్ష్మీనారాయణ తదితరులున్నారు.

# ఘనంగా దుర్గామాత దశమ వార్షికోత్సవ వేడుకలు ప్రారంభం

**చౌటుప్పల్, జూన్ 14 ప్రభాతవార్త**

చౌటుప్పల్ మండలం పంతంగి గ్రామంలో దుర్గామాత దశమ వార్షికోత్స వాన్ని పురస్కరించుకుని దుర్గామాత ఉత్స వాలను బుదవారం కన్నుల పండుగగా ప్రారంభించారు. ఆలయంలో గణపతిపూజ, పుణ్యాహావాచనం, నవగ్రహ పూజ అనంతరం హోమం తదితర ధార్మిక కార్యక్రమాలను నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో సర్పంచు బాతరాజు సత్యం, ఉప సర్పంచు బోయ లింగస్వామి, వార్డు సభ్యులు అంతటి వేణుకుమార్, మార్గం నగేష్, గడగంచి కీర్తన, బాతరాజు శేఖర్, వర్మ లింగస్వామి, పల్చం నాగరాజు, కాకి సుందరయ్య, చీరిక అలివేలు, కో-ఆప్షన్ సభ్యుయు సప్పిడి లింగారెడ్డి, మాజీ ఎంపిటిసి దూడల భిక్షం, శేఖర్‌రెడ్డి, బాతరాజు సాయిలు, సప్పిడి వెంకట్‌ఎరడ్డి, గ్రామస్తులు బీమిడి సదానందరెడ్డి, గడగంచి చలమంద రాజు పాల్గొన్నారు.




# జేవీఆర్,కిష్టారం ఓసీలను సందర్శించిన డైరెక్టర్ ఆఫ్ మైన్స్ సేఫ్టీ

## కార్మికులకు రక్షణపై అవగాహన కల్పించిన డైరెక్టర్ ఆఫ్ మైన్స్ సేఫ్టీ



**సత్తుపల్లి, జూన్ 14, ప్రభాతవార్త:**

సింగరేణి కొత్తగూడెం ఏరియాలోని సత్తుపల్లిలోని జేవీఆర్, కిష్టారం ఓసీ ఉపరితల గనులను డైరెక్టర్ ఆఫ్ మైన్స్ సేఫ్టీ ఉమేష్ మధుకర్‌రావు సావత్కర్, డిప్యూటీ డైరెక్టర్ మైన్స్ సేఫ్టీ కమలేష్ కుమార్ వర్మ (సౌత్ జోన్ రీజియన్ -1 ) హైదరబాదు బృంధం పై ఓసీలను సందర్శించారు. వీరిని తొలుత సింగరేణి గెస్ట్ హౌస్ వద్ద కొత్తగూడెం జనలర్ మేనేజర్ జక్కం రమేష్, జేవీఆర్, కిష్టారం ఓసీల ప్రాజెక్టు అధికారులు ఎస్. వెంకటాచారి, ఎంవీ నర్సింహారావులు పుష్పగుచ్ఛంలు అందజేసి సాధరంగా ఆహ్వానించారు. జేవీఆర్, కిష్టారం ఓసీల ఉ పరితల గనుల వ్యూ పాయింట్ ద్వారా బొగ్గు ఉత్పత్తి మరియు ఓబీ తొలగింపు, మరియు బొగ్గు రవాణాను వారు పరిశీలించారు. అనంతరం రక్షణపై తీసుకుంటున్న చర్యల విషయమై అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఓసీ గనులలో రక్షణతో కూడిన ఉత్పత్తికే ప్రాధాన్యత ఇవ్వాలని, ఇందుకు అవరమైన అన్ని రకాల చర్యలు తీసుకోవాలని డైరెక్టర్ ఆఫ్ మైన్స్ సేఫ్టీ ఉమేష్ మధుకర్‌రావు సావత్కర్, డిప్యూటీ డైరెక్టర్ మైన్స్ సేఫ్టీ కమలేష్ కుమార్ వర్మ అధికారులకు సూచించారు. ప్రతి క్షణం అప్రమత్తంగా ఉంటూ రక్షణతో కూడిన బొగ్గు ఉత్పత్తి చేపట్టాలని, కార్మికులు ప్రమాదాల భారిన పడకుండా జాగ్రత్తలు తీసుకోవాల్సి బాధ్యత సేఫ్టీ విభాగాల పై ఉందన్నారు. అధికారులు ఎప్పటికప్పుడు పని ప్రదేశాలను పరిశీలిస్తూ రక్షణ చర్యలు తీసుకోవాలని వారు సూచించారు.

కార్మికులకు రక్షణపై అవగాహన :

సత్తుపల్లి జేవీఆర్, కిష్టారం ఓపెన్ కాస్టు గనులలో కాంట్రాక్టు కార్మికులుగా మహాలక్ష్మి, సుశి, జీకేఆర్, కెఎల్‌టి కంపెనీలలో దాదాపు 150 మంది మంది కార్మికులకు డైరెక్టర్ ఆఫ్ మైన్స్ సేఫ్టీ ఉమేష్ మధుకర్‌రావు సావత్కర్, డిప్యూటీ డైరెక్టర్ మైన్స్ సేఫ్టీ కమలేష్ కుమార్




వర్మ హైదరబాదు బృంధం కార్మికులకు సింగరేణి గెస్ట్ హౌస్ వద్ద బుధవారం సాయంత్రం రక్షణపై తీసుకోవాల్సి న జాగ్రత్తలపై వారికి అవగాహన కల్పించారు. పై ఓసీలలో మట్టి వెలికి తీసే సమయాలలో మరియు వాహనాలు మట్టిని తరలించే సమయాల్లో వాహానానికి వాహనానికి మధ్య 30 అ డుగుల దూరం ఉండేలా సేఫ్టీ అధికారులు చర్యలు తీసుకోవాలని సూచించారు. రక్షణతో కూడిని ఉత్పత్తి, ఉత్పాదకతలపై ప్రమాదాలు జరగకుండా సేఫ్టీ, మరియు సింగరేణి అధికారులు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని కాంట్రాక్టు కార్మికులకు మైన్స్ సేఫ్టీ బృంధం అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఏరియా జనరల్ మేనేజర్ జక్కం రమేష్, జీఎం సేఫ్టీ గురవయ్య, రీజియన్ సేఫ్టీ జిఎం కుమార్ స్వామి, ఎస్ఓ టూ జీఎం కోటి రెడ్డి, ప్రాజెక్టు అధికారులు వెంకటాచారి, ఎంవి. నర్సిహారావులు, మేనేజర్‌లు బుడగం రామకృష్ణ, సేఫ్టీ ఆపీసర్‌లు ముక్కపాటి వెంకటేశ్వరరావు, సీనియర్ సేఫ్టీ ఆఫీసర్ రమణారెడ్డి, వెల్ఫేర్ అధికారులు దేవదాస్, సందీప్, ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు.




# ఘనంగా వైద్య ఆరోగ్య దినోత్సవం

**- సీఎం కృషితో తెలంగాణ ప్రభుత్వ ఆస్పత్రుల్లో కార్పోరేట్ స్థాయి వసతులు**

**- పాల్గొన్న ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావు**



*కొత్తగూడెం, జూన్ 14 - ప్రభాతవార్త:* సీఎం కేసీఆర్ కృషితో తెలంగాణ ప్రభుత్వ ఆస్పత్రుల్లో కార్పోరేట్ స్థాయి వసతులు కల్పించడం జరిగిందని ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావు అన్నారు. స్థానిక కేఎస్ఎం వద్ద ఉన్న మెడికల్ కాలేజీలో తెలంగాణ వైద్య ఆరోగ్య దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న ఆయన మాట్లాడుతూ... కొత్తగూడెంలో మెడికల్ కాలేజీ, నర్సింగ్ కాలేజీ ఇచ్చినందుకు సీఎం కేసీఆర్‌కు రుణపడి ఉంటామని అన్నారు. సీఎం కేసీఆర్ కృషి వల్ల దేశంలో పేదలకు నాణ్యమైన వైద్య సదుపాయాలు అందించడంలో తెలంగాణ రాష్ట్రం మూడో స్థానంలో ఉందన్నారు. బస్తీ దవాఖానాలతో పేదలకు వైద్యాన్ని అందుబాటులో తీసుకొచ్చిన ఘనత సీఎందేనని అన్నారు. ఈ సందర్భంగా కేసీఆర్ కిట్, న్యూట్రిషన్ కిట్టు, సీఎంఆర్ఎఫ్ లబ్దిదారులు తన చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వనమా రాఘవేందర్‌రావు, జెడ్పీ వైస్ చైర్మన్ కంచర్ల చంద్రశేఖర్‌రావు, చుంచుపల్లి ఎంపీపీ బదావత్ శాంతి, ఏఎంసీ చైర్మన్ భూక్యా రాంబాబు, ఆత్మకమిటీ చైర్మన్ బత్తుల వీరయ్య, ఉర్దూఘర్ చర్మన్ అన్వర్‌పాషా, మండల కో ఆప్షన్ మెంబర్ ఆరీఫ్‌ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

## బీసీ రుణాల ధరఖాస్తులకు వయోపరిమితి సడలించాలి

*కొత్తగూడెం, జూన్ 14 - ప్రభాతవార్త:*



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం బీసీ కులాలకు ఇచ్చే లక్ష రూపాయల రుణాలకు ధరఖాస్తు చేసుకునేందుకు వయోపరిమితి సడలించాలని కుమ్మరి సంఘం జిల్లా అధ్యక్షుడు బాడిశ శంకర్‌రావు మంగళవారం ఒక ప్రకటనలో ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రభుత్వం ఉద్యోగులకు 63 సంవత్సరాలకు రిటైర్డ్‌మెంట్ ప్రకటించిందని అన్నారు. కానీ చేతివృత్తులు చేసుకుంటూ జీవనం సాగించే వారికి 55 సంవత్సరాలు వరకు మాత్రమే లోన్ ధరఖాస్తు చేసుకునేందుకు అర్హులుగా ప్రకటించారని, దీంతో పలువురు చేతివృత్తులు చేసుకునే వారికి తీవ్ర అన్యాయం జరుగుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. అధికారులు తెలంగాణ దశాబ్ది ఉత్సవాల్లో బిజీగా ఉండటంతో ధరఖాస్తు దారులకు కావాల్సిన కుల, ఆదాయ ధృవీకరణ పత్రాలు పొందడానికి ఆలస్యం అవుతుందని, ప్రభుత్వం వెంటనే స్పందించి ధరఖాస్తు దారులకు వయస్సుతో నిమిత్తం లేకుండా అర్హులైన వారికి రుణ సౌకర్యం కల్పించాలని కోరారు.

## లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో చల్లని తాగునీరు పంపిణీ

*కొత్తగూడెం ఎడ్యుకేషన్, జూన్ 14 - ప్రభాతవార్త:*



మండుటెండలు తీవ్రంగా ఉండటంలో లయన్స్ క్లబ్ ఆఫ్ కొత్తగూడెం ఆధ్వర్యంలో బాబూక్యాంప్ ప్రభుత్వ ఉననత పాఠశాల విద్యార్థులకు చల్లటి మంచినీటి మినరల్ వాటర్‌ను పంపిణీ చేశారు. హెచ్ఎం మధురవాణి మాట్లాడుతూ... ఎండలు తీవ్రత దృష్ట్యా చల్లటి తాగునీటిని అందించడం చాలా సంతోసంగా ఉందని, లయన్స్ క్లబ్ సేవలు మరువలేనివని కొనియాడారు. ఈ కార్యక్రమంలో సీనియర్ లయన్ కూరా శ్రీధర్, షేక్ దస్తగిరి, లగడాపటి రమేష్, శ్రీనివాస్, కొయ్యడ నగేష్, బీఆర్ఎస్ నాయకులు మూడ్ జయరాం నాయక్, లక్ష్మీనారాయణ, బండి సుబ్బారావు, హరిబాబు, విజయశ్రీ, పుష్పరాణి, ఉషా, బీమా, యేసురత్నం పాల్గొన్నారు.

## న్యూప్యాషన్ ప్లస్ బైక్ ప్రారంభం

*లక్ష్మీదేవిపల్లి, జూన్ 14 - ప్రభాతవార్త:* మండలంలోని రాజ్యలక్ష్మీ హీరో షోరూం న్యూ ప్యాషన్ ప్లస్ 100 సీసీ వాహనాన్ని ఆర్టీవో జైపాల్‌రెడ్డి ఆవిష్కరించారు. సామాన్యులకు సైతం ఈ బైక్ ధర అందుబాటులో ఉందని అన్నారు. ఎస్‌బీఐ ఆర్ఎం శ్రీనివాస రామారావు, చీఫ్ మేనేజర్ శ్రీనివాస్, శ్రీరాం ఫైనాన్స్ డీఎం రవి, షోరూం అధినేత ఎం.వెంకటేశ్వరరావు, సిబ్బంది పాల్గొన్నారు.



## కార్పోరేట్ కాలేజీలో ప్రవేశాల కోసం సర్టిఫికెట్ల పరిశీలన

*కొత్తగూడెం ఎడ్యుకేషన్, జూన్ 14 - ప్రభాతవార్త:* కారోనపరేట్ కళాశాలల ప్రవేశానికి మొదటి విడతగా ధరఖాస్తులు చేసుకున్న విద్యార్థుల సర్టిఫికెట్లను ఈ నెల 16వ తేదీన వెరిఫికేషన్ చేయనున్నుట్లు జిల్లా ఎస్సీ డెవలప్‌మెంట్ ఆఫీసర్ అనసూర్య తెలిపారు. స్థానిక ప్రియదర్శిని డిగ్రీ కాలేజీలో ఉదయం 10 గంటల నుంచి వెరిఫికేషన్ ప్రారంభం అవుతుందని, విద్యార్థులు అన్ని ధృవపత్రాలు తీసుకొని రావాలని , వెరిఫికేషన్ అనంతరం హార్డ్‌కాపీలు పొందాలని సూచించారు.

## శ్రీశ్రీశ్రీ కోటమ్మ అమ్మవారి ఆలయ వార్షికోత్సవం

**-పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే తాటి వెంకటేశ్వర్లు**

*ములకలపల్లి, జూన్ 14 ప్రభాతవార్త :*



మండల పరిధిలోని నర్సాపురంలో శ్రీశ్రీశ్రీకోటమ్మ అమ్మవారి ఆలయ 17వ వార్షికోత్సవం బుధవారం ఘనంగా జరిగింది. ఈ వార్షికోత్సవ వేడుకకు మాజీ ఎమ్మెల్యే, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి తాటి వెంకటేశ్వర్లు హాజరవ్వగా ఆలయకమిటీ బాధ్యులు తాటికి ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. అనంతరం ఆయన అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరం కమిటీ ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించి భక్తులకు స్వయంగా వడ్డించారు. అనంతరం ఆలయానికి రూ.5వేలు విరాళం అందజేశారు. ఆలయకమిటీ సభ్యులు తాటిని శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో తాండ్ర బుచ్చిబాబు, ఇనుగంటి రాము, బజ్జూరి నాగేశ్వరరావు, కోరంపల్లి చెన్నారావు, పామర్తి కృష్ణ, ఇమ్మడి రామకృష్ణ, కొప్పుల మోహనరావు, రామారావు, కృష్ణ, గుంటూరు సాయి తదితరులు పాల్గొన్నారు.

## శివలింపురంలో హెల్త్‌సబ్ సెంటర్‌ను ఏర్పాటు చేయాలి

**-సిపిఐ దుర్గ్యాల సుధాకర్**

*మణుగూరు రూరల్,జూన్ 14 ప్రభాతవార్త:* మణుగూరు మున్సిపాలిటీ పరిధిలోని పెద్ద గ్రామమైన శివలింగాపురంలో హెల్త్‌సబ్ సెంటర్ ఏర్పాటు చేయాలని మణుగూరు సిపిఐ పట్టణ కార్యదర్శి దుర్గ్యాల సుధాకర్ డిమాండ్ చేశారు. బుధవారం పార్టీ కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ. హెల్త్‌సబ్ సెంటర్ లేకపోవడంతో గర్భిణీ స్త్రీలు,మహిళలు,బీపీ,షుగర్ పేషెంట్లు శేషగిరినగర్ వెళ్లాలంటే తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని పినపాక ఎమ్మెల్యే,సంబంధిత శాఖ అధికారులు వెంటనే స్పందించి హెల్త్‌సబ్ సెంటర్ బిల్డింగ్ నిర్మాణం చేపట్టి అందరికి వైద్యం అందుబాటులో ఉంటే విధంగా చర్యలు చేపట్టాలన్నారు.

## ఆన్‌లైన్ క్విజ్ పోటీలు వివరించిన తాటి

*ములకలపల్లి, జూన్ 14 ప్రభాతవార్త :*



మండల పరిధిలోని నర్సాపురంలో మాజీ ఎమ్మెల్యే తాటి వెంకటేశ్వర్లు యువతకు హైదరాబాద్ యూత్ డిక్లరేషన్ స్ఫూర్తిగా జరగనున్న రాజీవ్‌గాంధీ యూత్ ఆన్‌లైన్ క్విజ్ పోటీల గురించి బుధవారం వివరించారు. నియోజకవర్గంలో యువతీ, యువకులు ఈ పోటీల్లో పాల్గొనాలని కోరారు. తెలంగాణ యువత, యువశక్తి మేల్కొలిపే దిశగా ఈ క్విజ్ కాంపిటీషన్ ఉంటుందని, ఆన్‌లైన్ పరీక్ష 18న ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు 60 ప్రశ్నలు, 60 నిముషాలు ఉంటుందని, 16 నుంచి 35 ఏళ్లలోపు వారు అర్హులని, రిజిస్ట్రేషన్ సమయం 17వరకు ఉందని ఆయన తెలిపారు. రిజిస్ట్రేషన్‌కు 7661899899ను సంప్రదించాలని, వచ్చిన లింక్‌తో రిజిస్ట్రేషన్ చేయించుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో చెన్నారావు, మరీదు చెన్నారావు, నరేంద్ర, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## పంటలు పండి రైతులు సుభిక్షంగా ఉండాలి..

**-శ్రీపాద ట్రస్ట్ చైర్మన్ దుద్దిళ్ల శ్రీనుబాబు**

*కాటారం, జూన్ 14, ప్రభాతవార్త* పంటలు బాగా పండి రైతులు సుభిక్షంగా ఉండి ప్రజలు సుఖ సంతోషాలతో ఉండాలని శ్రీపాద ట్రస్ట్ చైర్మన్ దుద్దిళ్ల శ్రీనుబాబు అన్నారు. కాటారం మండలంలోని గొల్లపల్లి గ్రామంలో శ్రీ బొడ్రాయి, శ్రీ భూలక్ష్మి, శ్రీ లక్ష్మి, తల్లులను శ్రీపాద ట్రస్ట్ చైర్మన్ దుద్దిళ్ల శ్రీనుబాబు దర్శించుకున్నారు. మంథని నియోజకవర్గ ప్రజలు ఎల్లప్పుడు సుఖ సంతోషాలతో ఆనందాలతో సుభిక్షంగా ఉండాలని కోరుకున్నట్లు ప్రకటించారు. శ్రీ లక్ష్మీ, భూలక్ష్మి తల్లు దీవెనలు ప్రజలపైన నిండుగా ఉండాలని శ్రీనుబాబు కోరుకున్నట్లు తెలిపారు. వారివెంట కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు వేమునూరి ప్రభాకర్ రెడ్డి, ఎంపిపి పంతకాని సమ్మయ్య, కాంగ్రెస్ పార్టీ జిల్లా కిసాన్ చైర్మన్ వొన్న వంశవర్ధన్ రావు, డిసిసి ఉపాధ్యక్షుడు గద్దె సమ్మిరెడ్డి, మహిళా కాంగ్రెస్ మండల అధ్యక్షురాలు జాడీ మహేశ్వరి, చీర్ల తిరుపతి రెడ్డి, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# ప్రజల దాహార్తిని తీర్చండి

**- సీపీఐ ప్రజాసంఘాల ఆధ్వర్యంలో నిరసన**

**- అంబేద్కర్ విగ్రహానికి వినతి**





*కొత్తగూడెం టౌన్, జూన్ 14 - ప్రభాతవార్త:* కొత్తగూడెం మున్సిపాలిటీలో తీవ్ర ఎండాకాలంలో మంచినీళ్లు రాక ప్రజలు దాహం దాహం అని గొంతు ఎండుతున్నా అధికారులు పట్టించుకోవడం లేదు. సీపీఐ ప్రజా సంఘాల ఆధ్వర్యంలో పోస్టాఫీస్ సెంటర్‌లో అంబేద్కర్ విగ్రహం వద్ద సీపీఐ కౌన్సిలర్లు, నాయకులు, మహిళలు ఖాళీ బిందెలతో నెత్తికేసుకొని ప్లకార్డులు ప్రదర్శిస్తూ పెద్ద ఎత్తున నిరసన తెలిపారు. అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రం సమర్పించారు. ఈ నిరసన కార్యక్రమంలో సీపీఐ పట్టణ కార్యదర్శి, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ వై.శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ... సంవత్సరాల తరబడి కొత్తగూడెం ప్రజలు నీళ్లకోసం అనేక ఇబ్బందులు పడుతున్నారని, మున్సిపల్ అధికారులు, ప్రభుత్వ పెద్దలు నిమ్మకు నీరెత్తినట్లుగా నిర్లక్ష్యంగా చేస్తున్నారని తీవ్రంగా విమర్శించారు. మొక్కల కోసం కొత్తగూడెం మున్సిపాలిటీలో ఆరుకోట్లు ఖర్చు పెట్టారని ఏ మొక్క ఎక్కడుంతో తెలియని దుస్తితి నెలకొందని, కానీ మంచినీరు మాత్రం ప్రజలకు చుక్క నీరు అందక మండుతున్న ఎండలో ప్రరజల గొంతులు ఎండుతున్నాయని ఆవేదన వెల్లిబుచ్చారు. సీపీఐ మున్సిపల్ పక్షం ఆధ్వరర్యంంలో అనేకసార్లు ఎమ్మెల్యేకు, కలెక్టర్‌కు, కమిషనర్‌కు, చైర్‌పర్సన్‌కు వినతి పత్రం ఇచ్చినా స్పందించడం లేదంటూ ఆరోపించారు. ఈ కార్యక్రమంలో బోయిన విజయకుమార్, నేరెళ్ల సమైక్య, ఏఐటీయూసీ నాయకులు శ్రీనివాస్, మిర్యాల సుధాకర్, దామెర్ల ప్రసాద్, జ్ఞానేశ్వర్, వెంకన్న, భవాని, విజయ, శ్రీనివాస్, లక్ష్మి, రాజు తదితరులు పాల్గొన్నారు.

# ఆలయంలో దశాబ్ది ఉత్సవాలు



*పాల్వంచ, జూన్ 14 - ప్రభాతవార్త:* తెలంగాణ రాష్ట్ర దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా సీతారామాలయంలో దేవాలయ ఆలయ నిర్మాణట కమిటీకి, శ్రీ సీతారామాలయ నిర్మాణానికి సహకరించిన వారికి, ఆలయంలో జరగే ప్రతీ ఏడాది సీతారాముల కల్యాణ మహోత్సవానికి పూర్తి సహాయ సహకారాలు అందించే వారికి ఆలయంలో వేద పండితులు ప్రత్యేక ఆశీర్వచనం చేశారు. శాలువ కప్పి సత్కరించారు. తీర్థప్రసాదాలు అందించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో రజనీకుమారి, మాజీ చైర్మన్ మొక్కు వెంకటేశ్వరరావు, ఆలయ మాజీ ధర్మకర్త, పాల్వంచ చాంబర్ ఆఫ్ కామర్స్ కన్వీనర్ చలువాది ప్రకాష్, పెండాల్య కృష్ణ, దోమల కిషోర్, గడ్డం గురవయ్య, రాయపూడి భాస్కర్‌రావు, బచ్చు శ్రీనివాస్, కంటాల వెంకన్న, తాటిపల్లి రవి, దీపిక, రాధిక, లెంక రాము, ఆలయ సిబ్బంది కాశీ, శివ పాల్గొన్నారు.

### రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ కార్యవర్గ

# సభ్యుడిగా పెండ్యాల విజయభాస్కర్

**- 25 ఏళ్లుగా సంఘం అభివృద్ధిలో కీలకపాత్ర**

**- క్రియాశీలకంగా పనిచేసిన వ్యక్తిగా గుర్తింపు**

**- రాష్ట్ర మహాసభలో ఎంపిక పట్ల పలువురు హర్షం**



*జూలూరుపాడు, జూన్ 14 - ప్రభాతవార్త:* జూలూరుపాడు గ్రామానికి చెందిన పెండ్యాల విజయభాస్కర్ తెలంగాణ రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ కార్యవర్గ సభ్యుడిగా నియమితులయ్యారు. ఆర్యవైశ్య సంఘం అభివృద్ధి కోసం గత 25 ఏళ్లుగా తనవంతు కృషి చేస్తున్నారు. సంఘం అభివృద్ధి లక్ష్యంగా క్రియాశీలకంగా పనిచేస్తుండటంతో సంఘంలో ఆయనకు మంచి గుర్తింపు లభించింది. అదే సమయంలో ఆయనకు గౌరవంగా సంఘ:లో పలు పదవులు వరించాయి. చేపట్టిన ప్రతీ పదవికి వన్నె తెచ్చే విధంగా ఆయన బాధ్యతగా పనిచేయడంతో జిల్లా, రాష్ట్రస్థాయిలో ఆర్యవైశ్య మహాసభలో క్రియాశీల వ్యక్తిగా మంచిపేరు లభించింది. 30 ఏళ్ల క్రితం ఆర్యవైశ్య యువజన సంఘం మండల కమిటీ అధ్యక్షుడిగా ఎన్నికైన తర్వాత ఆయన వివిధ కమిటీల్లో పనిచేశ్వారు. ఆ తర్వాత జిల్లాఆర్యవైశ్య యువజన సంఘం కార్యనిర్వాహక అధ్యక్షుడిగా, జిల్లా అధ్యక్షుడిగా, ఉమ్మడి జిల్లాలో ఆర్యవైశ్య మహాసభ ఉపాధ్యక్షుడిగా, ప్రధాన కార్యదర్శిగా, నియోజకవర్గ చైర్మన్‌గా కూడా ఆయన పలు పదవులు అలంకరించారు. జిల్లాల పునర్విభజన అనంతరం సంఘంలో జిల్లా తొలి కన్వీనర్‌గా, ప్రధాన కార్యదర్శిగా కూడా పనిచేశారు. సుదీర్ఘకాలంగా ఆర్యవైశ్య మహాసభకు ఆయన చేస్తున్న కృషికి ఫలితంగా తెలంగాణ రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ మరోసారి విజయభాస్కర్ సేవలను గుర్తించింది. ఈ మేరకు రాష్ట్రస్థాయిలో రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ కార్యవర్గ సభ్యుడిగా ఆయనను నియమించారు. రాష్ట్ర అధ్యక్షుడిగా అమరవాది లక్ష్మీనారాయణ చేతుల మీదుగా నియామక పత్రాన్ని ఆయన అందుకున్నారు. మహాసభలో స్థానం లభించడం పట్ల తనకు ఎంతో ఆనందంగా ఉందని, తనను నియమించిన రాష్ట్ర అధ్యక్షుడు లక్ష్మీనారాయణ, పాలకవర్గానికి కృతజ్ఞతలు తెలిపారు. ఆయన నియామకం పట్ల మండల, జిల్లా ఆర్యవైశ్య ప్రముఖులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.




## ప్రభుత్వ పాఠశాలలో అక్షరాభ్యాసం

*కొత్తగూడెం టౌన్, జూన్ 14 - ప్రభాతవార్త:*



మున్సిపాలిటీ పరిధిలోని న్యూ గొల్లగూడెం ప్రభుత్వ పాఠశాలలో కౌన్సిలర్ మాచర్ల రాజకుమారి అధ్యక్షతన బుధవారం సామూహిక అక్షరాభ్యాసం కార్యక్రమాన్ని నిర్వహించారు. పిల్లలను తల్లిదండ్రులు క్రమం తప్పకుండా పాఠశాలలకు పంపించాలని, అప్పుడే వారికి మంచి విద్యాబుద్ధులు వస్తాయన్నారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం జరీనా, టీచర్లు శ్రీదేవి, రాజ్యలక్ష్మీ, శివకుమారి పాల్గొన్నారు.

## బడిబాటలో అక్షరాభ్యాసం

*లక్ష్మీదేవిపల్లి, జూన్ 14 - ప్రభాతవార్త:*



విద్యాశాఖ ఆదేశాల మేరకు బడిబాట కార్యక్రమంలో భాగంగా లక్ష్మీదేవిపల్లి మండలం శ్రీనగర్‌కాలనీ పంచాయతీ పరిధిలోని ఇందిరానగర్‌కాలనీ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో హెచ్ఎం మేకల జ్యోతిరాణి ఆధ్వర్యంలో అక్షరాభ్యాసం కార్యక్రమాలు నిర్వహించారు. మహిళా శిశు సంక్షేమశాఖ సీడీపీవో ఎన్.కనకదుర్గ పాల్గొని చిన్నారులకు అక్షరాభ్యాసం చేశారు. ఈ కార్యక్రమలో సర్పంచ్ పూనెం నాగేశ్వరరావు, ఎస్ఎంసీ చైర్మన్ చాంద్‌పాషా, టీచర్ శౌరి ఇన్నయ్య, అంగన్‌వాడీ టీచర్లు పుష్ప, అంజలి, స్కౌట్స్ అండ్ గైడ్స్ ఫెల్లోషిప్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు మహ్మద్ ఖాసీం, కల్యాణి, స్రవంతి, భాగ్యలక్ష్మీ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా బడిబాట ర్యాలీ జరిగింది.

## ఓసీలను సందర్శించిన డీజీఎంఎస్

*కొత్తగూడెం, జూన్ 14 - ప్రభాతవార్త:* సింగరేణి కొత్తగూడెం ఏరియాలోని సత్తుపల్లి జేవీఆర్‌వోసీ, కిస్టారం ఓసీలను డీఎంఎస్ ఉమేష్ మధుకర్‌రావు సావర్కర్, డైరెక్టర్ ఆఫ్ మైన్స్ సేఫ్టీ (మైనింగ్), ఎస్‌సీజెడ్ హైదరాబాద్ రీజియన్-1 అధికారి కమలేష్‌కుమార్ వర్మ, బుధవారం సందర్శించారు. ఏరియా జీఎం జక్కం రమేష్ వారికి పుష్పగుచ్ఛం అందించి స్వాగతం పలికారు. వ్యూ పాయింట్ వద్ద నుంచి ఓసీలను పరిశీలించారు. బొగ్గు ఉత్పత్తి, ఓబీ తొలగింపు, బొగ్గు రవాణాను పరిశీలించారు. రక్షణ చర్యల గురించి అడిగి తెలుసుకున్నారు. రక్షణతో కూడిన ఉత్పత్తికే ప్రాధాన్యత ఇవ్వాలని అన్నారు. ఆ కార్యక్రమంలో జీఎం సేఫ్టీ గురవయ్య, రీజియన్ సేఫ్టీ జీఎం కుమారస్వామి, ఎస్‌వోటు జీఎం జీవీ కోటిరెడ్డి, జేవీఆర్‌వోసీ పీవో వెంకటాచారి, కిస్టారం ఓసీ పీవో నరసింహారావు, మేనేజర్లు, సేఫ్టీ ఆఫీసర్లు పాల్గొన్నారు.



# ప్రజా ఆరోగ్యమే బీఆర్ఎస్ ప్రభుత్వ లక్ష్యం

**-నిరుపేదలకు కార్పోరేట్ స్థాయిలో వైద్య సేవలు**

**-పినపాక నియోజకవర్గ వైద్య ఆరోగ్య శాఖ దశాబ్ది ఉత్సవాల్లో ప్రభుత్వ విప్ రేగా**

మణుగూరు, ప్రభాతవార్త, జూన్ 14:











ప్రజా ఆరోగ్యమే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యం అని ముఖ్యమంత్రి కేసీఆర్ వైద్య రంగానికి పెద్ద పీట వేస్తున్నారని ప్రభుత్వ విప్, పినపాక ఎమ్మెల్యే, బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు అన్నారు. ఆయన బుధవారం మణుగూరు పట్టణంలోని స్నేహా గార్డెన్స్ నందు పినపాక నియోజకవర్గ వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన తెలంగాణ రాష్ట్ర దశాబ్ది ఉత్సవాల్లో పాల్గొని మాట్లాడారు. నిరుపేదలకు కార్పోరేట్ స్థాయిలో ప్రభుత్వ వైద్యశాలల్లో వైద్య సేవలు అందజేస్తుందన్నారు. ప్రతి ఆసుపత్రిలో వైద్య పరీక్షలకు అధునాతన పరికరాలతోపాటు వైద్య సేవలు అందజేయడం జరుగుతుందన్నారు. ప్రభుత్వ దవాఖానాలపై ప్రజలకు విశ్వాసం, నమ్మకం పెరిగిందన్నారు. ఈ సందర్భంగా గర్భిణీ స్త్రీలకు న్యూట్రీషన్ కిట్లు, డెలివరీ అయిన మహిళలకు కేసీఆర్ కిట్లు పంపిణీ, సీఎం సహాయ నిధి నుండి మంజూరైన సీఎంఆర్ఎఫ్ చెక్కులు లబ్ధిదారులకు అందజేశారు. వైద్య ఆరోగ్య శాఖలో ఉత్తమ సేవలు అందించిన వారిని శాలువాతో ఘనంగా సత్కరించి మెమోంటోలు అందజేశారు. తొలుత జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ డీఎంఅండ్‌హెచ్‌వో డాక్టర్ రాజ్‌కుమార్, మణుగూరు జెడ్పీటీసీ పోశం నర్సింహారావు, పీఏసీఎస్ అధ్యక్షులు కుర్రి నాగేశ్వరరావు, ఏరియా ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ రాంప్రసాద్, డాక్టర్ నవీన్, డాక్టర్ పర్శియానాయక్, కంటి వైద్యులు జి.సంజీవరావు, జి.కోటేశ్వరరావు, రజిత, ప్రసాద్, జంపేశ్వరీ, ఆయా మండలాల వైద్యులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# అన్ని దానాల్లో కన్నా రక్తదానం గొప్పది

**సిఆర్‌పిఎఫ్ 141 బెటాలియన్ కమాండెంట్ ప్రశాంత్‌దార్**

భద్రాచలం ప్రభాతవార్త:






అన్ని దానాల్లో కన్నా రక్తదానం గొప్పదని, కానీ మనిషి ఆరోగ్యంగా దృఢంగా జీవించాలంటే శరీరంలో మపాలల్లో రక్త ప్రసరణ జరిగితే ఎటువంటి రోగాలు దరి చేరవని భద్రాచలం సిఆర్‌పిఎఫ్ 141 బెటాలియన్ కమాండెంట్ ప్రశాంత్‌దార్ అన్నారు. బుధవారం కూనవరం రోడ్డులోని 141 సిఆర్పిఎఫ్ బెటాలియన్ క్యాంపస్‌లో తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా ప్రపంచ రక్తదాతల దినోత్సవం సందర్భంగా ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరంలో సిఆర్పిఎఫ్ బెటాలియన్ సభ్యులు, ఆయన రక్తదానం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రక్తమును కృత్రిమంగా తయారు చేయలేమని, శరీరంలో ఎముక మజ్జ నుంచి మాత్రమే తయారవుతుందని, అత్యవసర సమయాలలో ఎవరికైనా రక్తం అవసరం అయితే రక్తాన్ని దానం చేయడం తప్ప మరో మార్గం లేదని అన్నారు. రక్తం శరీరానికి ఇంధనం లాంటిదని, పౌష్టికాహార లోపం వలన, వ్యాధి నిరోధక శక్తి మందగించడం వలన, ప్రమాదాల్లో గాయపడి రక్తస్రావం ఏర్పడినప్పుడు రక్తం కొరత ఏర్పడుతుందని, ఆ సమయంలో వారికి మనం దానం చేసిన రక్తం ఎక్కించి వారి ప్రాణాలను కాపాడుకోవచ్చని అన్నారు. ఆరోగ్యంగా ఉన్న ప్రతి మనిషి 18 సంవత్సరాల నుంచి 60 ఏళ్ల లోపు ప్రతి ఒక్కరూ రక్తదానం చేయొచ్చని, ఒక వ్యక్తి తన జీవితకాలం ఎన్నిసార్లు అయిన రక్తదానం చేయొచ్చు అని అన్నారు. రక్తదానం చేస్తే మనిషి నిరసించిపోతాడిన అనే అపోహ ప్రజలలో ఉందని, వారికి అవగాహన కలిగించి రక్తదానం చేసే విధంగా స్వచ్ఛంద సంస్థలు నిర్వాహకులు కృషి చేయాలని అన్నారు. మనం ధానం చేసిన రక్తం ఇవ్వగానే వివిధ కంపోనెంట్లుగా విభజించి దాత నుంచి సేకరించే రక్తం ప్లాస్మా, ప్లేట్లేట్స్, తెల్ల రక్త కణాలు, ఎర్ర రక్త కణాలు ఉంటాయని, అప్పుడు ఒక్కరి రక్తమే ముగ్గురు ప్రాణాలు కాపాడుతుందని, రక్తదానం చేస్తే ఎన్నో ప్రయోజనాలు ఉంటాయని అన్నారు. రక్తదనం శిబిరం ఏరాప్టఉకు భద్రాచలం ఏరియా ఆసుపత్రి పర్యవేక్షకులు, సిబ్బంది స్పందించి తోడ్పాటు అందించినందుకు, రక్తదానం చేసిన తన తోటి అధికారులకు, సిబ్బందికి, స్వచ్ఛంద సంస్థలకు ఈ సందర్భంగా ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సిఆర్పిఎఫ్ బెటాలియన్ టు ఇంచార్జ్ కమల్ వియర్ యాదవ్, సింగర్‌వేల్, కల్పన, ఎస్ఎంఓ విజయ్‌కిషోర్‌రెడ్డి, ఎస్ఎంఓ సొంజిత్ భగత్, ఏరియా ఆసుపత్రి సూపర్డెంట్ రామకృష్ణ, ప్రభుత్వ వైద్యులు, సిబ్బంది తదితరలు పాల్గొన్నారు.

## నీట్ ఫలితాలలో శ్రీ చైతన్య విజయ దుందుబి

ఖమ్మం విద్యా విభాగం, జూన్ 14, ప్రభాతవార్త:



నీట్ ఫలితాలలో ఖమ్మం శ్రీ చైతన్య విద్యార్థులు జాతీయ స్థాయిలో విజయ దుందుబి మ్రోగించారు. ఇంటర్మీడియట్‌తో పాటే 62,213, 239, 495,511,646,653,వంటి ఆల్ ఇండియా స్థాయిలో 100 లోపు, 1000 లోపు అత్యుత్తమ ర్యాంకులు సాధించి జాతీయ స్థాయిలో అత్యుత్తమ ర్యాంకులతోనే తెలంగాణ ఖ్యాతిని జాతీయ స్థాయిలో తమ కళాశాల విద్యార్థులు విజయదుందుబి మ్రోగించారని కళాశాల చైర్మన్ మల్లెంపాటి శ్రీధర్ బుధవారం తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థినీ, విద్యార్థులను విద్యా సంస్థల డైరెక్టర్లు మల్లెంపాటి శ్రీధర్, అకడమిక్ బి. సాయిగీతిక, డి.జి.ఎం. సీహెచ్ చేతన్ మథూర్, అకడమిక్ డీన్ ఎన్.ఆర్.ఎస్.డి. వర్మ, ఏజిఎంలు సీహెచ్ బ్రహ్మం, జి. ప్రకాష్, జి. గోపాలకృష్ణ, ప్రిన్సిపల్స్, అధ్యాపక బృంధం అభినందించారు.

## ప్రజలందరూ రక్తదాన కార్యక్రమంలో పాల్గొనాలి

**-ఎమ్మెల్యే పొదెం వీరయ్య**

భద్రాచలం, ప్రభాతవార్త :



ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ భద్రాచలం ఆధ్వర్యంలో బుధవారం ప్రపంచ రక్తదాతల దినోత్సవం సందర్భంగా రక్తదాన శిభిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా భద్రాచలం ఎమ్మెల్యే పొదెం వీరయ్య పాల్గొని మాట్లాడుతూ .. ప్రజలందరూ రక్తదానం చేయాలని, ఆ విధంగా రోగులను రక్షించవచ్చునని, రక్తదానం చేసిన దాతలను అభినందిస్తూ ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ సేవలను ప్రశంసించారు. అదేవిధంగా క్షయవ్యాధితో బాధపడుతున్న 60 మందికి పౌష్టిక ఆహార కిట్స్‌ను డాక్టర్ ఏ.మోహన్‌రావు ఆర్థికసహాయంతో రోగులకు ఎమ్మెల్యే చేతులమీదుగా పంపిణీ చేశారు. అనంతరం డాక్టర్ ఎస్.ఎల్.కాంతారావు మాట్లాడుతూ .. భద్రాచలం డివిజన్‌లో ఎక్కువ మంది రక్తహీనతతో బాధపడుతున్నారని సికిల్‌సెల్ అనిమియా, తలసేమియా రక్తహీనత వ్యాధి ఎక్కువగా ఉన్నదని, వారికి సరిపడ రక్తపు నిలువలు తక్కువగా ఉన్నవని, తెలుపుతూ గడిచిన 2 రోజులలో ప్రపంచ రక్తదాతల దినోత్సవం సందర్భంగా 46 మంది వివిధ రక్తదానం కార్యక్రమంలో పాల్గొన్నారని తెలిపారు. వెంకటాపురం గ్రామంలో చేయూత స్వచ్ఛంద సంస్థ సాయిప్రకాష్ ఆధ్వర్యంలో 21 మంది రక్తదాన శిభిరంలో పాల్గొన్నారని, మదర్‌థెరిస్సా చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో 9 మంది, సీఐఎస్ఎఫ్ అండ్ హెవీ వాటర్ ప్లాంట్ ఆధ్వర్యంలో 15 మంది చేశారని, వీరందరిని ఐఆర్‌సీఎస్ తరుపున అభినందిస్తున్నామని అన్నారు. ప్రజలు, ప్రైవేటు వైద్యశాలలు ప్రభుత్వంచే గుర్తింపు పొందిన బ్లడ్ బ్యాంకు నుండే రక్తం సేకరించాలని, వారు 5 రకకములైన పరీక్షలు నిర్వహించి సురక్షితమైన రక్తాన్ని అందిస్తారని తెలిపారు. అదేవిధంగా తెలంగాణ రాష్ట్ర గవర్నర్ తమిళసైసౌందరరాజన్ చేతులమీదుగా పురస్కారం అందుకున్న రక్తదాన కొప్పుల మురళిని, మదర్‌థెరిస్సా ట్రస్ట్ భద్రాచలం సభ్యులను అభినందించారు. ఈ కార్యక్రమంలో వై.సూర్యనారాయణ, జీ.రాజారెడ్డి, వై.భానుప్రసాద్, టీ.సిద్ధులు, బుడగం శ్రీనివాస్, బోగాల శ్రీనివాస్‌రెడ్డి, సరెళ్ళ నరేష్‌బాబు, తదితరులు పాల్గొన్నారు.

# డాక్టర్స్ అకాడమి ర్యాంకుల సునామి

## నీట్ ఫలితాలలో చారిత్రాత్మక విజయం

## 100కు పైగా గవర్నమెంట్ ఎంబిబిఎస్ సీట్లు లభించే అవకాశాలు

## విలేకరుల సమావేశంలో డాక్టర్స్ మెడికల్ అకాడమి డైరెక్టర్లు సతీష్,భరణిల వెల్లడి



*ఖమ్మం విద్యా విభాగం,జూన్ 14, ప్రభాతవార్త:*

నీట్ (యుజి) ఫలితాల్లో ఎవరికీ అందనంత విజయాన్ని డాక్టర్స్ మెడికల్ అకాడమీ సొంతం చేసుకుందని ఓవరాల్ ఆల్ ఇండియా ర్యాంకుల పంట పండిందని తన చరిత్ర తానే తిరగరాసే విధంగా డాక్టర్స్ మెడికల్ అకాడమి మరో మారు ఆల్ ఇండియా ర్యాంకుల సునామి సృష్టించిందని ఖమ్మంకు చెందిన డాక్టర్లు, మెడికల్ అకాడమి డైరెక్టర్లు రాయల సతీష్‌బాబు,భరణి కుమార్‌లు అన్నారు. బుధవారం కోచింగ్ సెంటర్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ ఆల్ ఇండియాలో 100వ ర్యాంకు అరవింద్, అలేఖ్య 209వ ర్యాంకు, శ్రీ విద్య స్మితత, 490, శ్రీ కీర్తి 512, కళ్యాణ్ 618, ఆల్ ఇండియా లెవల్‌లో ర్యాంకులుసాధించడమే కాక 600 మార్కులు పైన ముగ్గురు విద్యార్థులు అరవింద్, రోహన్, ఆయూబ్ లకు లభించాయన్నారు. జయంత్ రెడ్డి 594, సహస్ర స్వాతి 594, అలేఖ్య 574, సంజన 557, మేఘనరావు 554, అజయ్ రున్ 550, స్నేహిత 548,శ్రీ విద్య 547, కావ్య సుధ 542, తనస్విని రాజ్ 539, ఉజ్వల 539, హస్మిన్ 534, జాస్మిత 532, శ్రీ కీర్తి 530, పవిత్ర 529, భావన 527తో పలువురు విద్యార్థులకు 500 మార్కులను 30 మంది విద్యార్థులకు పైగా సాధించారని తెలిపారు. 400 పైగా 105 మంది విద్యార్థులు మార్కులు సాధించగా, కటాఫ్ ఆధారంగా దాదాపు 120 మంది విద్యార్థులకు గవర్నమెంట్ కోటాలో సీట్లు సాధించే అవకాశమున్నట్లు వారు తెలిపారు. నలుగురికో, ఐదుగురికో ఉత్తమ మార్కులు కాకుండా సాధారణ విద్యార్థులు కూడా అనేక మందికి మెడికల్ సీట్లు సాదించి సాధారణ విద్యార్థులకు కూడా అనేక మందికి మెడికల్ సీట్లు సాధించే ఘనత కేవలం డాక్టర్స్ మెడికల్ అకాడమికి మాత్రమే దక్కిందని హర్షం వ్యక్తం చేశారు. ఈ వి జయానికి సహకరించిన అద్యాపక బృంధానికి, విద్యార్థులకుఉ కృతజ్ఞతలు తెలిపారు.




## ఖమ్మంలో స్టీఫెన్ లీడ్ అకాడమీ ప్రారంభం

### ఉచిత విదేశీ విద్యకు శ్రీకారం

*ఖమ్మం విద్యా విభాగం, జూన్ 14, ప్రభాతవార్త:*



విదేశాలలో విద్యనభ్యసించడానికి అసరమైన ఐఈ ఎల్ టిఎస్, జీఆర్ఈ, టోఫెల్ ఉచిత శిక్షణను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని స్టీఫెన్ లీడ్ ఓవర్సీస్ అకాడమి ఛైర్మన్ వంగూరు బ్రహ్మయ్య అన్నారు. స్థానిక జమ్మిబండ రోడ్‌లోని స్టీఫెన్ లీడ్ ఓవర్సీస్ అకాడమి ఖమ్మం బ్రాంచ్ శిక్షణ కేంద్రాన్ని ఆయన బుధవారం ప్రారంబించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీటెక్, డిగ్రీ పూర్తి చేసిన విద్యార్థులకు ఫైనల్ ఇయర్ విద్యార్థులకు ఖమ్మం బ్రాంచ్‌లో ఎస్సీ, ఎస్టీ విద్యార్థులకుఉ ఉచితంగా శిక్షణ ను ఇస్తున్నామని తెలిపారు. విదేశాలలో విద్యనభ్యసించడానికి అసరమైన ఐఈ ఎల్ టిఎస్, జీఆర్ఈ, టోఫెల్ ఉచిత శిక్షణను పొందడం ద్వారా విదేశీ యూనివర్సిటీలలో సీట్లు సాధించి అమెరికా, ఆస్ట్రేలియా, కెనడా, బ్రిటన్, జర్మనీ, స్విజర్లాండ్ తదితర విదేశీ యూనివర్సిటలో ఉన్నత విద్యను అభ్యసించే విధంగా భవిష్యత్‌కు బాటలు వేసుకోవాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో డైరెక్టర్లు ఉయద్ కిరణ్, శ్రీ కీష్ణ కంప్యూటర్స్ మండల సాయికుమార్ , నేలకొండపల్లి మార్కెట్ మాజీ కమిటీ ఛైర్మన్ శాఖమూరి రమేష్, డాక్టర్ పీసీ వీరస్వామి, ఎస్ఎం అరుణ్, ఎన్డీ కర్ణ తదితరులు పాల్గొన్నారు.

## కామ్రేడ్ ఆదాం మరణం పార్టీకి తీరనిలోటు

*ఖమ్మం కార్పొరేషన్, ప్రభాతవార్త :*



సిపిఐ(ఎంఎల్) ప్రజాపంథా వేపకుంట్ల గ్రామ సీనియర్ నాయకుడు, గ్రామ మాజీ ఉపసర్పంచ్ కామ్రేడ్ వంకాయల ఆదాం ఆకస్మిక మరణం కుటుంబానికి, గ్రామాభివృద్ధికి, పార్టీకి తీరని లోటని సిపిఐ(ఎంఎల్) ప్రజాపంథా ఖమ్మం జిల్లా కార్యదర్శి గోకినపల్లి వెంకటేశ్వరరావు అన్నారు. బుధవారం ఉదయం అకస్మాత్తుగా గుండెపోటుతో ఆదాం మరణించినందున్న ఆయన కుటుంబాన్ని జిల్లా కార్యదర్శి గోపినేపల్లి వెంకటేశ్వరరావు, ఏఐపీఎకేఎస్ ఖమ్మం జిల్లా కార్యదర్శి ఆవుల వెంకటేశ్వర్లు, పార్టీ కార్యకర్తలు ఆధాం భౌతికకాయానికి ఎర్రజెండా కప్పి, నివాళులర్పించారు. ఈ కార్యక్రమలో అశోక్‌కుమార్, ఆవుల మంగతాయి, మేక రామనాధం, కూరాకుల నరసయ్య, గుణగంటి వీరబాబు, పొట్లపల్లి కృష్ణ, వంకాయల రామప్ప, కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు నివాళులర్పించారు.

## నీట్ ఫలితాలలో " హార్వెస్ట్ "అద్భుత ఫలితాలు

*ఖమ్మం విద్యా విభాగం,జూన్ 14, ప్రభాతవార్త:*



దేశ వ్యాప్తంగా వివిధ వైద్య కళాశాలలో వైద్య విద్యను అభ్యసిందానికి ఎన్.టి.ఏ వారు నిర్వహించిన ప్రవేశ పరీక్ష నీట్ లో తమ విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనబరిచారని హార్వెస్ట్ గ్రూప్ ఆఫ్ విద్యా సంస్థల యాజమాన్యం బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. తమ విద్యారిన జె. శారోస్ జాకులిన్ 541 మార్కులతో 32,476 ఓసీబి క్యాటగిరి ర్యాంకు సాధించి కళాశాలలో అగ్ర స్థానంలో నిలిచారని తెలిపారు. ఎ. త్రినాథ్ 524 మార్కులతో 39,295 ఓ.బి.సి క్యాటగిరి ర్యాంకు సాధించారనితెలిపారు. అలాగే కె. గీతిక 475 మార్కులతో 6863 ఎస్.సి క్యాటగిరి ర్యాంకు సాధించారని, ఎస్.జెని అక్షయరెడ్డి 473 మార్కులతో 47,445 జనరల్ క్యాటగిరి ర్యాంకు, పి. యజ్ఞశ్రీ 463 మార్కులతో 1612 వ ఎస్.టి క్యాటగిరి, ఎ. వరుణ్ రాజ్ 458 మార్కులతో 8803 ఎస్.సి క్యాటగిరి ర్యాంకులు సాధించినట్లు తెలిపారు.ఈ సందర్భంగా హార్వెస్ట్ విద్యా సంస్థల కరస్పాండెంట్ పి. రవి మారుత్ , ప్రిన్సిపల్ ఆర్. పార్వతి రెడ్డి, విద్యార్థినీ, విద్యార్థులను అభినందించారు.

## నీట్ ఫలితాలలో అగ్రగామిగా నిలిచిన రెజోనెన్స్

*ఖమ్మం విద్యా విభాగం,జూన్ 14, ప్రభాతవార్త:*



దేశ వ్యాప్తంగా బధవారం వెలువడిన నీట్ ఫలితాలలో రెజోనెన్స్ విద్యార్థులు జాతీయ స్థాయిలో అత్యుత్తమ మార్కులు సాధించి ఖమ్మం జిల్లాలోనే అగ్రగామిగా నిలిచిందని రెజోనెన్స్ విద్యా సంస్థల డైరెక్టర్ ఆర్.వి. నాగేంద్ర కుమార్, కె. శ్రీధర్‌లు ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రెగ్యులర్ ఇంటర్మీడియట్‌తో పాటే నీట్‌లో అత్యుత్తమ మార్కులు సాధించిన విద్యార్థులు ఎండి. నాజియ, అంజుమ్ 550 మార్కులు, ఎస్. దేవిక 513, జి రమ్య 480, కె. సాయి ఆనంద్ 462, ఎస్. సాయి నేహ 449, వి. జోషిక 417, బి. వినీల 390 మార్కులు సాధించి ఖమ్మం జిల్లాలోనే ఫలితాలలో అగ్రగామిగా తమ కళాశాల నిలిచిందన్నారు. ఈ సందర్భంగా విద్యార్థినీ, విద్యార్థులను అభినందించారు. ఈ కార్యమంలో కళాశాల ప్రిన్సిపల్ సతీష్, ఎం. భాస్కర్‌రెడ్డి, అద్యాపకులు, తల్లిదండ్రులు విద్యార్థులకు అభినందనలు తెలిపారు.

# ఓపెన్ కేటగిరి 60 ర్యాంకుతో న్యూవిజన్ విజయ విహారం

*ఖమ్మం విద్యా విభాగం,జూన్ 14, ప్రభాతవార్త:*

ఖమ్మం నగరంలోని న్యూవిజన్ జూనియర్ కళాశాల ఆలిండియా స్థాయి ఓపెన్ కేటగిరిలో 460 వ ర్యాంకు సాధించి, 2023 విద్యా సంవత్సరం నీట్ ఫలితాలలో తిరుగులేని అధిక్యాన్ని కైవశం చేసుకున్నట్లు న్యూవిజన్ విద్యా సంస్థల ఛైర్మన్ సిహెచ్.జికె. ప్రసాద్ తెలిపారు. వైద్య విద్యలో ప్రవేశార్థం ఎన్.టి.ఏ వారు ఆలిండియా స్థాయిలో నిర్వహించిన నీట్ పరిక్ష ఫలితాల్లో తమ కళాశాల విద్యార్థులు ఓపెన్ కేటగిరితో పాటు వివిధ కేటగిరిలలో జాతీయ స్థాయి 96, 144, 188,339,1555,1583,1859,2025,15,240 వంటి టాప్ ర్యాంకులతో జిల్లా స్థాయిలోనే కాక రాష్ట్ర స్థాయిలో బెస్ట్ ర్యాంకులు సాధించిన కళాశాలగా న్యూవిజన్ నిలిచిందని తెలిపారు. ఈ సందర్భంగా కళాశాల ఛైర్మన్ సిహెచ్.జికె. ప్రసాద్ మాట్లాడుతూ తమ కళాశాల విద్యార్థి ఓపెన్ కేటగిరిలో బొంకూరి ధనుష్ 460 జాతీయ స్థాయి ర్యాంకును సాధించారని, వివిద కేటగిరిలలో బి. ధనుష్ 96వ ర్యాంకు,



డి.జతిన్ 144వ ర్యాంకు,బి. షర్మిల 188వ ర్యాంక్, బి. శ్రీలేఖ 339వ ర్యాంక్, బి. బాలరాజు 1555వ ర్యాంక్, టి. లిఖిత 1583వ ర్యాంకు, బి. అంకిత శ్రీ 1859వ ర్యాంకు, బి. నిత్య 2025వ ర్యాంకు, ఎం. సుష్మశ్రీ 2154వ ర్యాంకులతో జాతీయ స్థాయిలో ఉత్తమ స్థాయిలో ర్యాంకుల సాధించగా, 720 మార్కులకు గాను 695, 654, 653,615,602,591,584,582 వంటి టాప్ మార్కులతో నిలవడమే కాకుండా హైదరాబాదు మినహా ఇతర ఏ జిల్లాలో సాధించని ఉత్తమ ర్యాంకులు సాధించారని తెలిపారు. తమ కళాశాల నుండి 114 మంది విద్యార్థులు నీట్ పరీక్షలు వ్రాయగా, వివిద కేటగిరిలలో 5 వేల లోపు, 14 ర్యాంకులు, 10 వేల లోపు 22 ర్యాంక్‌లు సాధించారని తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థినీ, విద్యార్థులను న్యూవిజన్ విద్యా సంస్థల ఛైర్మన్ సిహెచ్.జికె. ప్రసాద్, డైరెక్టర్ సిహెచ్ గోపిచంద్, అకాడమిక్ డైరెక్టర్ సిహెచ్. కార్తీక్, ప్రిన్సిపల్ బ్రహ్మచారి, శ్రీనివాసరావు,అధ్యాపక బృంధం అభినందించారు.




## హీరో ప్యాషన్ ప్లస్ బైక్ ఆవిష్కరణ

*మణుగూరు, ప్రభాతవార్త, జూన్ 14:*



మణుగూరు పట్టణంలోని శ్రీ భార్గవ ఆటో మోబైల్స్ హీరో షో రూం నందు నూతన హీరో ప్యాషన్ ప్లస్ బైక్ బుధవారం మణుగూరు ఎస్‌బీఐ బ్యాంక్ మేనేజర్ భూక్య రాములు ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రజల అవసరాలకు అనుగుణంగా నూతన మోడల్స్ హీరో కంపెనీ తయారు చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీ భార్గవ ఆటోమోబైల్స్ హీరో షోరూం యాజమాని నాసిరెడ్డి విజయ్‌భాస్కర్‌రెడ్డి, టీఎస్‌వో శ్రీనివాస్, అశోక్‌రెడ్డి, కొండయ్య, నవీన్, పున్నం కుమార్, రత్నాకర్, రమేష్, కోటేశ్వరీ, క్రాంతి, ఎస్‌బీఐ, షో రూం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## చెట్ల పొదల్లో ఎగిసి పడిన మంటలు

*మణుగూరు రూరల్,జూన్ 14 ప్రభాతవార్త:*



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు మండలం సాంబాయిగూడెం గ్రామం ప్రధాన రహదారి చెట్ల పొదల్లో బుధవారం ఆకస్మికంగా మంటలు ఎగిసి పడుతూ గ్రామం వైపు వస్తుండగా వెంటనే అప్రమత్తమైన సాంబాయిగూడెం గ్రామ సర్పంచ్ కాయం తిరుపతమ్మ మణుగూరు అగ్నిమాపక కేంద్రానికి అదేవిధంగా పక్కనే ఉన్న భద్రాద్రి థర్మల్ పవర్ ప్లాంట్ అధికారులకు తెలియజేయడంతో వెంటనే ఘటన స్థలానికి చేరుకున్న రెండు అగ్నిమాపక వాహనాలు,సిబ్బంది మంటలను అదుపు చేయడంతో పెనుప్రమాదం తప్పింది.విషయం తెలుసుకొని వెంటనే స్పందించిన సంబంధిత అధికారులకు సర్పంచ్ కృతజ్ఞతలు తెలిపారు. ఫారెస్ట్ బీట్ అదికారి సరస్వతి,గ్రామస్తులు పాల్గొన్నారు.

## అనాధ పిల్లలకు ఉచిత విద్యను అందించాలని వినతి

**-సామాజిక కార్యకర్త,అడ్వకేట్ కర్నే రవి**

*మణుగూరు రూరల్,జూన్ 14 ప్రభాతవార్త:*



అనాధ పిల్లలకు సరస్వతి కటాక్షాన్ని ప్రసాదించాలని సంబంధిత శాఖ అధికారులు పెద్ద మనసుతో స్పందించాలని బుధవారం మణుగూరు సామాజిక కార్యకర్త, ప్రముఖ అడ్వకేట్ కర్నేరవి విద్యాశాఖ అధికారికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్బంగా కర్నే రవి మాట్లాడుతూ.. మణుగూరు మండల పరిదిలోని ప్రైవేట్ పాఠశాలలో గత సంవత్సరం ఉచితంగా 16 మంది పేద విద్యార్ధులు( తల్లిదండ్రులు చనిపోయిన అనాధ పిల్లలకు,ఎయిడ్స్ వ్యాదితో బాధపడుతున్న వారి పిల్లలకు,కేన్సర్ వ్యాధితో బాధపడుతున్న వారి పిల్లలకు నిరుపేద చిన్నారులకు ఉచితంగా విద్యను అందించారని అధే మాదిరిగా ఈ సంవత్సరం కూడా 73మంది విద్యార్ధులకు ఉచితంగా విద్యను అందించాలని ఆయన కోరారు.

# రోడ్డు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన ప్రభుత్వ విప్ రేగా

*మణుగూరు, ప్రభాతవార్త, జూన్ 14:*



మణుగూరు ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో రోడ్డు అభివృద్ధి పనులకు ప్రభుత్వ విప్, పినపాక ఎమ్మెల్యే, బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు బుధవారం శంకుస్థాపన నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఆసుపత్రి నందు సుమారు రూ.50లక్షల వ్యయంతో బీఎంఎఫ్‌టీ నిధుల ద్వారా రోడ్డు నిర్మాణం చేపట్టనున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో మణుగూరు జెడ్పీటీసీ పోశం నర్సింహారావు, పీఏసీఎస్ అధ్యక్షులు కుర్రి నాగేశ్వరరావు, మండల బీఆర్ఎస్ పార్టీ నాయకులు అడపా అప్పారావు, రామిడి రామిరెడ్డి, అక్కిరెడ్డి సంజీవరెడ్డి, యూసఫ్ షరీఫ్, ప్రభుదాస్, జావీద్‌పాషా, వట్టం రాంబాబు, నూకరపు రమేష్, బుద్దరాజు నవీన్‌బాబు, తుంగల చంద్రకళ తదితరులు పాల్గొన్నారు.

# సీతమ్మసాగర్ పర్యావరణంపై ప్రజాభిప్రాయ సేకరణ రసాబాస

**-బీఆర్ఎస్ సభలా జరిగిందని**

**రైతుల నిరుత్సాహం**

*అశ్వాపురం,జూన్14,ప్రభాతవార్త.*



అమ్మగారిపల్లి పంచాయతీలోని కుమ్మరిగూడెం వద్ద నిర్మిస్తున్న సీతమ్మసాగర్ బహుళార్ధసాధక ప్రాజెక్టుకు పర్యావరణ,అటవీశాఖ అనుమతులు లేవని,నిర్వాసితులకు పూర్తిస్థాయిలో పరిహారం చెల్లించలేదని రైతులు చెన్నైలోని నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్‌ను ఆశ్రయించగా నిర్మాణసంస్థ పనులను నిలిపివేసి ంది.ప్రాజెక్టు పర్యావరణ అనుమతులకోసం బుధవారం రాష్ట్ర కాలుష్య నియంత్రణ మండలి ఆధ్వర్యంలో ప్రజాభిప్రాయ సేకరణ సభ మండలకేంద్రంలోని దోసపాటి రంగారావు భారతి కళ్యాణమండపంలో నిర్వహించారు.ఈ సభకు ముఖ్య అతిధిగా ప్రభుత్వవిప్,పినపాక శాసనసభ్యులు రేగా కాంతారావు హాజరై మాట్లాడుతూ గోదావరి జలాలను సద్వినియోగం చేసుకుంటూ ప్రభుత్వం చేపట్టిన సీతారామప్రాజెక్టు,సీతమ్మ సాగర్ బహుళార్ధసాధక ప్రాజెక్టుతో పాటు బ్యారేజ్ నిర్మించడం వల్ల ఉమ్మడి ఖమ్మం జిల్లాతోపాటు మహబూబాబాద్ జిల్లా సస్యశ్యామలం కానుందని,బీడు భూములు సాగు భూములుగా మారనున్నట్లు తెలిపారు.ప్రజాభిప్రాయ సేకరణలో భూములు కోల్పోయిన రైతులతో మాట్లాడనీయకుండ,కేవలం అధికారపార్టీ నాయకులే మాట్లాడి సభను బీఆర్ఎస్ పార్టీ సమావేశంలా మార్చారని రైతులు ఆందోళన వ్యక్తం చేశారు.అమ్మగారిపల్లి సర్పంచ్ పాయం భద్రయ్య మాట్లాడుతూ గత 35సంవత్సరాలుగా సర్పంచ్‌గా పనిచేస్తున్నానని,భారజల కర్మాగారానికి, సీతారామప్రాజెక్టుకు,సీతమ్మసాగర్ ప్రాజెక్టుకు నిర్మాణాలకు మూడుజిల్లాల రైతుల శ్రేయస్సు కోరి మా భూములిచ్చి త్యాగం చేసినప్పటికీ మాకు సరియైన పరిహారం అందలేదని,ప్రభుత్వం గుర్తించి అమ్మగారిపల్లి, కుమ్మరిగూడెం, పాములపల్లి గ్రామాల నిరుద్యోగులకు ఉద్యోగావకాశాలు కల్పించాలని కోరారు.ఈ కార ్యక్రమంలో భద్రాద్రికొత్తగూడెం జిల్లా అడిషనల్ కలెక్టర్ కర్నాటి వెంకటేశ్వర్లు, చిరిగేషన్ సీఈ శ్రీనివాసరెడ్డి,పర్యావరణ ఈఈ రవీందర్, తహశీల్దార్ ఎం.ఎ రాజు,స్థానిక రెవెన్యూ అధికారులు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# ఓరుగంటిని పరామర్శించిన పొదెం

*అశ్వాపురం,జూన్14,ప్రభాతవార్త.*

కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఓరుగంటి బిక్షమయ్య తండ్రి వెంకటేశ్వర్లు కాలికి గాయమై ఇటీవల హైదరాబాద్‌లో శ స్త్రచికిత్స చేయించుకొని ఇంటికివచ్చిన విషయం తెలుసుకున్న భద్రాచలం శాసనసభ్యులు పొదెం వీరయ్య బుధవారం అశ్వాపురం వెళ్ళి ఓరుగంటిని వెంకటేశ్వర్లన్నా ఆరోగ్యం ఎట్లావున్నదే అంటూ ఆప్యాయంగా పరామర్శించి మనోధైర్యం కల్పించారు.పరామర్శించిన వారిలో కాంగ్రెస్ నాయకులు బూర లక్ష్మీనారాయణ,గాదె కేశవరెడ్డి,బొల్లం ఐలయ్య,అభిమానులున్నారు.



# అడవిని దున్నితే కఠిన చర్యలు

**-అక్రమంగా అడవి నుండి ఇసుక,**

**గ్రావెల్ తరలిస్తే ట్రాక్టర్, డోజర్ జప్తు**

**-మణుగూరు ఎఫ్‌డీవో సయ్యద్**

**మక్సుద్ మోహిఉద్దీన్**

*మణుగూరు, ప్రభాతవార్త, జూన్ 14:*



రిజర్వ్ ఫారెస్ట్ భూములు, అభయారణ్య ప్రాంతాల్లో ట్రాక్టర్లు, డోజర్లతో చదును చేయడం, దున్నడం చట్టరీత్యా నేరం అని ఎవరైనా అడవుల్ని దున్నితే కఠిన చర్యలు తీసుకుంటామని మణుగూరు ఎఫ్‌డీవో సయ్యద్ మక్సుద్ మోహిఉద్దీన్ అన్నారు. ఆయన బుధవారం విలేకరులతో మాట్లాడారు. ఎవరైనా అటవీ శాఖ చట్టాలకు వ్యతిరేకంగా అడవికి నష్టం కలిగిస్తూ అక్రమంగా ఇసుక, రాయి గుండ్లు, మట్టి, మొరం తరలిస్తే అందుకు ఉపయోగించిన ట్రాక్టర్, డోజర్, యంత్రాలను జప్తుల చేస్తామని అన్నారు. అటవీ నేరాలకు పాల్పడిన వారిపై కేసులు నమోదు చేయడం జరుగుతుందన్నారు. తెలంగాణ అటవీ శాఖ చట్టం 1967, అటవీ సంరక్షణ చట్టం 1980, వన్య ప్రాణి సంరక్షణ చట్టం 1972 నమోదు చేసి ట్రాక్టర్, డోజర్ యాజమానులపై కేసులు నమోదు చేయడం జరుగుతుందన్నారు. కొంత మంది గిరిజనులు ఆర్‌వోఎఫ్‌ఆర్ హక్కు పత్రాల్లో పేర్కొనబడిన భూ ప్రాంతాల్లో కాకుండా వేరే అటవీ భూమిని దున్నడం, చదును చేసేందుకు ప్రయత్నం చేస్తున్నారని, వారికి కేటాయించిన భూమి విస్తరణను పెంచి అక్రమంగా దున్నే ప్రయత్నం చేయడంతోపాటు కొంత మంది నకిలీ పాసుపుస్తకాలు చూపించి అటవీ భూమి అక్రమంగా ఆక్రమించుకునేందుకు ప్రయత్నం చేస్తున్నట్లు ఫిర్యాదులు అందాయన్నారు. ప్రతి ఒక్క ట్రాక్టర్, డోజర్ యాజమానులు సమీప అటవీ శాఖ అధికారులను సంప్రదించి అటవీ భూమి కాదని నిర్ధారించుకున్న తర్వాత భూమి దున్నడం, చదును చేయడం చేయాలన్నారు. అటవీ చట్టాలు అతిక్రమిస్తే చట్ట రీత్యా నేరం అని పూర్తిగా ట్రాక్టర్, డోజర్లను జప్తు చేయడం జరుగుతుందన్నారు. అటవీ భూమిని, అడవిని కాపాడటంలో ప్రతి ఒక్కరు అటవీ శాఖ వారికి సహాయ, సహకారాలు అందించాలని ఆయన కోరారు. అటవీ భూముల ఆక్రమణపై సమాచారం ఇచ్చిన వారికి తగిన పారితోషకం ఇవ్వడం జరుగుతుందని ఆయన తెలిపారు.

# ప్రజా ఆరోగ్యమే ప్రభుత్వ లక్ష్యం

### - గర్భిణీలకు న్యూట్రిషన్ కిట్లు పంపిణీ చేసిన ఎమ్మెల్యే- ప్రభుత్వ ఆస్పత్రిలో ఘనంగా వైద్య ఆరోగ్య దినోత్సవం

**ఇల్లెందు, ప్రభాతవార్త :** ప్రజల ఆరోగ్యానికి ప్రభుత్వం పెద్ద పీట వేస్తుందని, మంచి ఆరోగ్యం అందించాలన్న లక్ష్యంతో ముఖ్యమంత్రి కేసీఆర్ న్యూట్రిషన్ కిట్లు, కేసీఆర్ కిట్లు అందిస్తున్నారని ఇల్లెందు ఎమ్మెల్యే బానోత్ హరిప్రియ అన్నారు. ఇల్లెందు పట్టణంలోని ప్రభుత్వ వైద్యశాలలో తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా బుధవారం తెలంగాణ వైద్య ఆరోగ్య ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా





ఎమ్మెల్యే మాట్లాడారు. ప్రభుత్వ ఆస్పత్రుల్లో కాన్పులు జరిగి శిశువు పడితే రూ.13 వేలు, మగ శిశువుకు రూ.12 వేలు కేసీఆర్ కిట్లు అందిస్తున్నారని వివరించారు. గర్భిణీగా పేరు నమోదైనప్పటి నుంచి ఆశా కార్యకర్తలు, ఏఎన్ఎంలు తరచూ వైద్య పరీక్షలతో పాటు అంగన్వాడీల ద్వారా సంపూర్ణ పౌష్టికాహారంలో భాగంగా భోజనం గుడ్లు పాలు అందిస్తున్నామని తెలిపారు. మహిళల కోసం సీఎం వివిధ పథకాలు అమలు చేయడం విశేషమన్నారు. తొమ్మిదేళ్ల కాలంలో వైద్య రంగంలో సాధించినటువంటి ప్రగతి అంతా ఇంతా కాదని గుర్తించాలని తెలిపారు. ప్రభుత్వ దావాఖాలపై ప్రజల్లో విశ్వాసం పెరిగేలా వైద్యం అందుతుందని వివరించారు. కార్పోరేట్ స్థాయి సేవలు గతంలో డయాలసిస్ కొరకు ఖమ్మం, కొత్తగూడెం, మహబూబాబాద్ వెళ్లే వారని, ఇక ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఐదు బెడ్లతో డయాలసిస్‌సెంటర్‌ను ఏర్పాటు చేశామని తెలిపారు. ఇప్పుడు జిల్లాకు ఒక మెడికల్ కాలేజి, పేదలకు కార్పోరేట్ స్థాయి వైద్యం అందుతుందని



వివరిచారు. ఆరోగ్యశ్రీ, సీఎంఆర్ఎఫ్, ఎల్‌వోసీలు కూడా ఇస్తున్నామని తెలిపారు. స్వరాష్ట్రంలో సర్కార్ వైద్యంపై ప్రజలకు సంపూర్ణ విశ్వాసం ఏర్పడిందంటే వైద్యులు చేసే సేవలే కారణమన్నారు. ఈ సందర్భంగా ఉత్తమ సేవలు అందించిన వారికి మెమొంటోలు, శాలువాలతో ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ ఛైర్మన్ దిండిగాల రాజేందర్, మున్సిపల్ ఛైర్మన్ దమ్మాలపాటి వెంకటేశ్వరరావు, వైస్ ఛైర్మన్ సయ్యద్ జానీపాషా, కమీషనర్ అంకుషావలి, వైద్యశాల సూపరిండెంట్ డాక్టర్ శిరీష్‌కుమార్, డీఎంవో డాక్టర్ హర్షవర్ధన్, వైద్యులు బన్సీలాల్,



సాయిచరిష్మా, తేజశ్రీ, విజయ, మురళీధర్‌రెడ్డి, సుధారాణి, విజయశ్రీ, సింధు, మాధురి, హర్షేయ, లాస్య, జ్యోతి, ల్యాబ్ టెక్నీషీయన్ రాజేష్, సూపర్వైజర్ జగీష్, హెడ్‌నర్స్ జగదాంబ, రొంపేడు మెడికల్ ఆఫీసర్ డాక్టర్ కవిత, మురళి కృష్ణ, సులానగర్ మెడికల్ ఆఫీసర్ దినీష్, గంథంపల్లి మెడికల్ ఆఫీసర్ విజయ, ముల్కనూర్ మెడికల్ ఆఫీసర్ అవినాష్, గార్ల మెడికల్ ఆఫీసర్ రాజ్‌కుమార్ జాదవ్, బయ్యారం మెడికల్ ఆఫీసర్ సాగర్, కామేపల్లి చందన, ఎంపీపీ చీమల నాగరత్నమ్మ, పులిగండ్ల మాధవరావు, ఫూజి, ఆశా కార్యకర్తలు, ఏఎన్ఎంలు పాల్గొన్నారు.

## పీవైఎల్ ర్రాష మహాసభల ఆహ్వాన సంఘం ఏర్పాటు



**ఇల్లెందు అర్బన్, ప్రభాతవార్త :** ప్రగతిశీల యువజన సంఘం రాష్ట్ర 8వ మహాసభను జూలై 4,5 తేదీల్లో ఇల్లెందు పట్టణంలో నిర్వహిస్తున్న సందర్భంగా సభల విజయవంతానికి ఆహ్వాన సంఘం ఏర్పాటు సమావేశం బుధవారం ఇల్లెందులో నిర్వహించారు. పట్టణంలోని ఐతా పంక్షన్ హాల్‌లో జరిగిన రాష్ట్ర అధ్యక్షుడు దేశెట్టి సాయిరెడ్డి అధ్యతన జరిగిన సమావేశంలో అరుణోదయ రాష్ట్ర అధ్యక్షుడు నాగన్న, ఆహ్వాన సంఘం ఉపాధ్యక్షుడు వ్యాపారవేత్త దీపక్ పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా ఆహ్వాన సంఘం అధ్యక్షుడుగా సందిరి రమేష్, ఉపాధ్యక్షులుగా దీపక్, ప్రధాన కార్యదర్శిగా భూక్య బాలు, సహాయ కార్యదర్శిగా సుదాకర్, కోశాధికారిగా తుపాకుల నాగేశ్వరరావుతో పాటు 150 మందితో ఆహ్వాన సంఘాన్ని ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో పలువురు నాయకులు పాల్గొన్నారు.

## ఆప్టోమ్స్‌ను పూర్తిస్థాయిలో కొనసాగించాలని వినతి

**ఇల్లెందు అర్బన్, ప్రభాతవార్త :** ప్రభుత్వం చేపట్టిన కంటి వెలుగు కార్యక్రమంలో ఆప్టోమ్స్‌గా మొదటి, రెండో దశలో పాల్గొన్న వారిని పూర్తి స్థాయిలో ఆరోగ్య కేంద్రాల్లో కొనసాగించాలని రాష్ట్ర ఆప్తాల్మిక్ అసిస్టెంట్స్ ఆప్టోమెట్రిక్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు



బాసిపాక రాజేష్, జిల్లా ప్రధాన కార్యదర్శి పుల్లూరి రమేష్‌లు కోరారు. ఈ మేరకు బుధవారం ఇల్లెందు ఎమ్మెల్యే బానోత్ హరిప్రియకు వినతి పత్రం అందజేశారు. ప్రభుత్వం కంటి వెలుగు కార్యక్రమంలో పనిచేసే వీలు కల్పించి గుర్తింపు తెచ్చారని ఆనందం వ్యక్తం చేశారు. 1500 మంది ఆప్టోమ్స్ శాశ్వత ప్రాతిదికన ఉద్యోగాలు వస్తాయని తాము చేసే పనులు వదిలి వచ్చి కంటివెలుగులో పనిచేశారని వివరించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, పల్లె, బస్తీ దవాఖానాలలో శాశ్వతంగా నియమిస్తే తమ సేవలను వినియోగిస్తామని వివరించారు. కార్యక్రమంలో ఏరియా డీవోఏ గంథం వెంకటేశ్వర్లు, నాగమోహిని పాల్గొన్నారు.

## ఉత్తమ వైద్యాధికారిగా రాజేష్

**గార్ల, జూన్14 ప్రభాతవార్త:** వైద్యరంగంలో అందించిన సేవలను గుర్తించి ఉత్తమ వైద్యాధికారిగా మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రి సూపరిండెంట్ వైద్యుడు డాక్టర్ టి. రాజేష్ ఎంపికైనారు. తెలంగాణ రాష్ట్రఅవతరణ దశాబ్దిఉత్సవాలలో భాగంగా వైద్యఆరోగ్య ధినోత్సవం సందర్బంగా జిల్లా ఆరోగ్య వైద్య, కుటుంబ సంక్షేమశాఖ ఆద్వర్యంలో బుధవారం జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ మెడికల్ కాలేజీ నందు ఏర్పాటు చేసిన అవార్డుల ప్రధానోత్సవ కార్యక్రమంలో ఎంపి, రాష్ట్ర గిరిజన స్త్రీ,శిశుసంక్షేమ శాఖమంత్రి సత్యవతి రాథోడ్, మహబూబాబాద్ శాసనసభ్యుడు శంకర్‌నాయక్, జిల్లా కలెక్టర్ కె.శశాంక చేతుల మీదుగా ఉత్తమఅవార్డు,



ప్రశంసా పత్రాన్ని అందించి సత్కరించారు. వృత్తి రిత్య వైద్యరంగంలో అందించిన సేవలను ప్రభుత్వం గుర్తించి ఉత్తమవైద్యాధికారిగా ఎంపిక చేసినందుకు ఎంతో గర్వకారణంగా ఉందని ఈసందర్బంగా వైద్యుడు డాక్టర్ రాజేష్ అన్నారు. రాష్ట్రప్రభుత్వం వైద్యరంగంలో చేసిన సేవలకు గుర్తింపు అందిస్తు మరింత సేవలు అందించేందుకు ప్రోత్సహిస్తున్నందుకు రాష్ట్రప్రభుత్వానికి, సహకరించిన జిల్లావైద్యాధికారులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఈఅవార్డుకు వైద్యులు సహకారం, ప్రోత్సహం వైద్యుల సమిష్టి కృషి ఉందని సూచించారు. ఉత్తమ వైద్యాధికారిగా ఎంపిక కావడం పట్ల వైద్యులు డాక్టర్ రాజ్‌కుమార్ జాదవ్, డాక్టర్ హన్మంతరావు, వైద్యసిబ్బంది హర్షం వ్యక్తం చేసి అభినందనలు తెలిపారు.




## సామూహిక అక్షరాభ్యాసం



**ఇల్లెందు, ప్రభాతవార్త :** ఇల్లెందు మండలం సంజయ్‌నగర్ ఎంపీపీఎస్ పాఠశాలలో బడిబాట కార్యక్రమం బుధవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంఎల్ఏ బానోత్ హరిప్రియ పాల్గొని చిన్నారులకు సామూహిక అక్షరాభ్యాసం చేయించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కొత్తగా ఏర్పడి రాష్ట్రంలో విద్య బాగుంటేనే పిల్లల భవిష్యత్తు బాగుటుందని పిల్లలకు సంపూర్ణ పోషక ఆహారం అందిస్తే పిల్లలు ఆరోగ్యవంతంగా ఉంటారని విద్య, వైద్యంపై ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రత్యేక దృష్టి సారించారని వివరించారు. గతానికి ప్రస్తుతం చూస్తే మన ఊరు మన బడి ద్వారా ఎంతో సౌకర్యం కలిగిందన్నారు. కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ ఛైర్మన్ దిండిగాల రాజేందర్, వైస్ ఎంపీపీ ప్రమోద్‌కుమార్, బాలాజినగర్ ఉప సర్పంచి యాకూబి, డీసీసీబి డైరెక్టర్ జనగం కోటేశ్వరరావు, పులిగండ్ల మాధవరావు, యలమద్ది రవి, ఖమ్మంపాటి రేణుక పాల్గొన్నారు.

## సింగరేణి, టీఎస్ఆర్టీసీ ఆధ్వర్యంలో డ్రైవింగ్ శిక్షణ : జీఎం

**ఇల్లెందు, ప్రభాతవార్త :** సింగరేణి, తెలంగాణ ఆర్టీసీ ఆధ్వర్యంలో నిరుద్యోగ యువతకు లైట్ మోటర్ డ్రైవింగ్‌లో శిక్షణ ఇవ్వనున్నట్లు ఇల్లెందు ఏరియా జనరల్ మేనేజర్ ఎం.షాలేమురాజు బుధవారం తెలిపారు. ఈ శిక్షణ కోల్‌బెల్ట్ పరిసర ప్రాంతాల యువకులకు ఇవ్వనున్నట్లు వెల్లడించారు. ఈ శిక్షణ తెలంగాణా ఇనిస్టిట్యూట్ ఆఫ్ డ్రైవింగ్ ఎడ్యుకేషన్ అండ్ స్కిల్ ద్వారా సిరిసిల్లలో 90 రోజుల పాటు డీడీయూజీకేవై ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నట్లు జీఎం తెలిపారు. ఆసక్తి గల అభ్యర్థులు జీఎం కార్యాలయంలోని సేవా సమితి కార్యాలయంలో దరఖాస్తు చేసుకోవాలని, కనీస విద్యార్హత 10వ తరగతి ఉత్తీర్ణులై, 20 నుంచి 30 సంవత్సరాల మధ్య వయస్సు కలిగి ఉండాలని, ఎత్తు 160 సెంటీ మీటర్లు ఉండాలని తెలిపారు. దరఖాస్తు ఫారంతో పాటు విద్యార్హత, వయస్సు నిర్ధారణ, చిరునామా, లైట్ మోటర్ వెహికల్ లైసెన్స్ పత్రాలు జతపరచాలని తెలిపారు. ఎంపికైన వారికి హకీంపేట హైదరాబాద్‌లో 90 రోజుల శిక్షణ ఇవ్వనున్నట్లు తెలిపారు. శిక్షణ కాలంలో హాస్టల్ వసతి ఉంటుందని జీఎం వివరించారు.

## మజ్జిగ ప్యాకెట్లు మరికొన్ని రోజులు అందించాలి

**ఇల్లెందు, ప్రభాతవార్త :** సింగరేణిలో షెడ్యూల్ ప్రకారం కార్మికులకు ఇస్తున్న మజ్జిగ ప్యాకెట్లు 15వ తేదీతో ముగుస్తుందని, ఎండల తీవ్రత ఎక్కువగా ఉన్నందున మరో 15 రోజుల పాటు మజ్జిగ అందించాలని టీబీజీకేఎస్ వైస్ ప్రెసిడెంట్ ఎస్.రంగనాథ్ ఇల్లెందు జీఎంను కోరారు. అలాగే కార్యాలయాల్లో, మైన్సులో ఏర్పాటు చేసిన కూలర్లను కూడా నెలాఖరు వరకు కొనసాగించాని విన్నవించారు. కార్మికుల సమస్యలను విని కార్మికుల ఇబ్బందిని దృష్టిలో ఉంచుకొని సమస్య పరిష్కరిస్తామని జీఎం హామీ ఇచ్చినట్లు రంగనాథ్ తెలిపారు.

## ఘనంగా వైద్య ఆరోగ్యదినోత్సవం

**గార్ల, జూన్14 ప్రభాతవార్త:** వైద్యఆరోగ్య దినోత్సవాన్ని పురస్కరించుకొని బుధవారం మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్యాధికారులు, ప్రజాప్రతినిధులతో కలిసి వైద్యఆరోగ్య దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ప్రభుత్వ ఆసుపత్రిలో ఏర్పాటు చేసిన వైద్యఆరోగ్య దినోత్సవ కార్యక్రమంలో మేజర్ సర్పంచ్ అజ్మీర బన్సిలాల్, ఎస్సై బాణోత్ వెంకన్న, ఎంపిటిసి శీలంశెట్టి రమేష్, మండల కోఆప్షన్ సభ్యులు ఖదీర్‌బాబా, అధికారులు పాల్గొని, వైద్యులతో కలిసి రోగులకు పండ్లు అందజేశారు. ప్రభుత్వ ఉచితవైద్యాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈకార్యక్రమంలో డాక్టర్ రాజ్‌కుమార్ జాదవ్,సూపరిండెంట్ డాక్టర్ టి. రాజేష్, డాక్టర్ హన్మంత రావు, కావటి రామారావు, పానుగంటి రాధాకృష్ణ, పల్లెబోయిన లింగయ్య, నరసినంహ, గిరిప్రసాద్, చంద్రశేఖర్, తదితరులున్నారు.

# పేదలకు కార్పొరేట్‌కు ధీటుగా ప్రభుత్వ వైద్యం

## -ఆరోగ్యశాఖలో విప్లవాత్మ మార్పులకు శ్రీకారం-డయాలసిస్ సెంటర్‌ను ప్రారంభించిన మెచ్చా

*అశ్వారావుపేట రూరల్, ప్రభాతవార్త:*
పేదలకు కార్పొరేట్‌కు ధీటుగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మెరుగైన వైద్యం అందిస్తుందని స్థానిక ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు పేర్కొన్నారు. బుధవారం మండల కేంద్రం అశ్వారావుపేటలో తెలంగాణ రాష్ట్ర అవతరన దశాబ్ది ఉత్సవాలను పురష్కరించుకొని ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో వైద్య ఆరోగ్యశాఖ దినోత్సవాన్ని సిహెచ్‌సిలో ఘనంగా





నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే మెచ్చాతో పాటు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ దురిశెట్టి అనుదీప్ హాజరు కాగా వారిని గోండు నృత్యాలతో ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా సిహెచ్‌సిలో నూతన డయాలసిస్ సెంటర్‌ను, నూతనంగా నిర్మించిన రోడ్డును, ఆర్‌ఓ వాటర్ ప్లాంట్, ఇతర భవనాలను రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. అనంతరం జరిగిన సభలో ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరావు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు అనంతరం ముఖ్యమంత్రి కెసిఆర్ సారధ్యంలో ప్రభుత్వ దావాఖానాల్లో ఎన్నో మార్పులకు శ్రీకారం చుట్టడంతో పాటు పలు పథకాలు ప్రవేశపెట్టారని అన్నారు. దీంతో నేడు నేను వస్తా బిడ్డో సర్కారు దవాఖానాకు అంటూ ప్రజలు అనుకుంటున్నారని అన్నారు. ఒకప్పుడు ఇదే హాస్పిటల్‌లో కనీస సౌకర్యాలు, వైద్యులు లేక ఇబ్బందులు పడాల్సి వచ్చేదని కాని నేడు ఆ పరిస్థితి లేదన్నారు. అన్ని విభాగాల్లో ప్రత్యేక వైద్య నిపుణుతో పాటు 24గంటల వైద్యం ఇక్కడ అందుబాటులో ఉందని అన్నారు. ఈ క్రమంలో ప్రభుత్వ వైద్యశాలలో సాదారణ ప్రసవాల సంఖ్య గణనీయంగా పెరిగిందని అన్నారు. గర్భిణీల్లో



పౌష్టికాహార లోపం, రక్తహీనత నివారించేందుకు గాను ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా కెసిఆర్ న్యూట్రిషన్ కిట్‌లు అందజేస్తుందని అన్నారు. అదే విధంగా పుట్టిన బిడ్డకు కెసిఆర్ కిట్ ద్వారా పలు రకాల వస్తువులను అందజేస్తుందన్నారు. అనంతరం కలెక్టర్ దురిశెట్టి అనుదీప్ మాట్లాడుతూ ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఎన్నో పథకాలతో ఎంతో మంది లబ్ధిపొందుతున్నారని అన్నారు. ఆరోగ్యశాఖ ద్వారా బిడ్డ పుట్టిన వెంటనే కెసిఆర్ కిట్ తరువాత సమయానికి వ్యాక్సిన్‌లు అందజేస్తుందన్నారు. కోవిడ్ వంటి విపత్కర పరిస్థితుల్లో వైద్య ఆరోగ్యశాఖ ద్వారా చేసిన సేవలు మరువలేనివని అన్నారు. కోవిడ్ సమయంలో ప్రాణాలను పణంగా పెట్టి వైద్యులు, ఎఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు చేసిన సేవలు



అమోఘమని తెలిపారు. నేడు ప్రభుత్వ వైద్య ఆసుపత్రుల్లో ప్రజలకు అన్ని రకాల సౌకర్యాలు అందుతున్నాయని వీటని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. అనంతరం పలువురు వైద్య సిబ్బందిని సత్కరించి ఆరోగ్యశాఖ కరపత్రాలను ఆవిష్కరించారు. కాగా కార్యక్రమంలో డిసిహెచ్ఎస్ రవిబాబు ఉత్సవాలలో భాగంగా మ్యూజిక్‌కు తగ్గట్లుగా స్టెప్పులేని ఉత్సాహపరిచారు. ఈ కార్యక్రమంలో డిఆర్‌డిఎ పిడి మధుసూధన్‌రాజు, ఎంపిపి జల్లిపల్లి శ్రీరామమూర్తి, జెడ్పీటిసి చిన్నంశెట్టి వరలక్ష్మి, సిఐ బాలకృష్ణ, బిఆర్ఎస్ నాయకులు బండి పుల్లారావు, పైడి వెంకటేశ్వరావు, దొడ్డాకుల రాజేశ్వరావు, యుఎస్ ప్రకాషరావు, సత్యవరపు సంపూర్ణ, మోహన్‌రెడ్డి, సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, వైద్య ఆరోగ్యశాఖ వైద్యులు, సిబ్బంది, అంగన్‌వాడీ టీచర్‌లు తదితరులు పాల్గొన్నారు.

# అశ్వారావుపేట వార్త



## నేడు విద్యుత్ వినియోగదారుల సదస్సు

*దమ్మపేట ఏజెన్సీ, జూన్ 14, ప్రభాతవార్త:*
దమ్మపేట మండలం, మందలపల్లి విద్యుత్ సబ్ స్టేషన్ కార్యాలయంలో విద్యుత్ వినియోగదారుల లోకల్ కోర్టు ఏర్పాటు చేస్తున్నట్లు టిఎస్ఎల్, పీడిసీఎల్ విద్యుత్ వినియోగదారులు ఫోరం చైర్ పర్సన్ సత్యనారాయణ బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. లోకల్ కోర్టులో విద్యుత్ పునరుద్దరణ, కాలిపోయిన ట్రాన్స్‌ఫర్ల మార్చుట, ఓల్టేజ్ హెచ్చు, తగ్గులు, డిస్ట్రిబ్యూషన్, సిస్టం పెంపుదల, లోపాలు ఉన్న మీటర్లు మార్చడం, నూతన సర్వీస్‌లు మంజూరు, అధనపు లోడు క్రమబద్దీకరణ, సర్వీస్ పేర్లు మార్పు, వాడకానికన్నా హెచ్చు మొత్తంలోగల బిల్లులు, కేటగిరి మార్పు, సర్వీస్ రద్దు మొదలగు వాటికి సంబధించి విద్యుత్ వినియోగదారులు వ్రాత పూర్వకంగా ఫిర్యాదులు చేసుకోవాలని తెలిపారు. ఇట్టి ఫిర్యాదులను ఉదయం 10. 30 గంటల నుంచి మద్యాహ్నం 1. గంట వరకు స్వీకరించబడుతాయని ఆయన అన్నారు. టీఎస్ఎల్, పీడిసిఎల్ విద్యుత్ వినియోగదారులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని ఫోరం చైర్ పర్సన్ సత్యనారాయణ కోరారు.

## గూడూరు నారాయణరెడ్డికి ఘన సన్మానము



*బీబీనగర్, జూన్ 14 ప్రభాతవార్త*
బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుయుగా నియమితులైన బిజెపి సీనియర్ నాయకులు గూడూరు నారాయణరెడ్డిని బుధవారం బిజెపి నాయకులు మర్యాద పూర్వకంగా కలిసి ఘనంగా సత్కరించారు. భువనగిరిలో నారాయణరెడ్డి నాయకత్వంలో బిజెపి మరింత బలోపేతం కానుందన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షులు సుర్కంటి జంగారెడ్డి, బిజెపి అసెంబ్లీ కన్వీనర్ చిక్క కృష్ణ, గూడూరు శ్రీనివాస్, బస్వలింగం, గోపాల్‌రెడ్డి, సత్తిరెడ్డి, ఐలయ్య, మహేష్, అమర్‌గౌడ్, శ్రీనివాస్, సుధాకర్, సతీష్ నాయక్ తదితరులున్నారు.

# కీతవారిగూడెంలో అఖిలపక్షం ఆధ్వర్యంలో రాస్తారోకో

### - పాలకవర్గాన్ని సిఇవోను తొలగించాలని డిమాండ్

*గరిడేపల్లి, జూన్ 14, ప్రభాతవార్త*
రాయినిగూడెం సహకారసంఘం పాలకవర్గాన్ని సిఇవోను వెంటనే తొలగించాలని డిమాండ్ చేస్తు మండలంలోని కీతవారిగూడెం గ్రామంలో అఖిలపక్షం ఆధ్వర్యంలో బుధవారం రాస్తారోకో నిర్వహించారు. సంఘంలో చోరి జరిగి 15రోజుల వతున్నప్పటికి అధికారులు ఇంతవరకు చర్యలు తీసుకోకపోవటం పట్ల అఖిలపక్ష నాయకులు రైతులు ఆగ్రహం వ్యక్తం చేశారు. సంఘంలో దొంగతనం జరిగిన 8లక్షల రూపాయల విష ంలో దొంగలను పట్టుకొని సంఘం డబ్బును రికవరీ చేయాలన్నారు. తక్షణం పాలకవర్గాన్ని రద్దు చేయాలని, సిఇవోను తొలగించాలని వారు డిమాండ్ చేశారు. సంఘంలో సిసి కెమెరాలను వెంటనే ఏర్పాటు చేయాలని, రైతుల డబ్బులను రక్షించలేని సంఘం ఛైర్మన్, సిఇవో నైతిక



విలువలకు కట్టుబడి రాజినామా చేయాలని కోరారు. సంఘంలో జరిగే విషయాల్లో ఒక్కరికి కూడా బాధ్యత లేకుండ పోయిందన్నారు. సంఘం పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న పాలక వర్గాన్ని రద్దు చేస్తే సంఘం కొలుకుంటుందన్నారు. రాస్తారోకో చేయటంతో కోదాడు మి ర్యాలగూడ ప్రధాన రహదారిపై ఇరువైపుల పెద్ద ఎత్తున వాహనాలు నిలిచి పోయాయి. గరిడేపల్లి ఎస్ఐ వెంకటరెడ్డి చొరవ తీసుకుని నచ్చచెప్పటంతో రాస్తారోకో విర మించారు. కార్యక్రమంలో మండల కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షులు త్రిపురం అంజన్‌రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్‌కె చాంద మియా, సిపిఎం నుంచి తుమ్మల సైదయ్య, టిడిపి నియోజక వర్గ కన్వీనర్ మండవ వెంకటేశ్వర్లు, న్యూడెమక్రసీ జిల్లా నాయకులు కామళ్ల నవీన్, ఎంపిటిసి బాల్దూరి సందీప్, వివిధ పార్టీల నాయకులు కీత సోమయ్య, నర్సింగ్ వెంకటేశ్వర్లు, బొల్లేపల్లి సైదులు, బోణోతు శివనాయక్, సుందరి వీర రాఘవులు, వెంకన్న, కీత వెంకటేశ్వర్లు, యామగాని నర్సయ్య, సైదులు, నారాయణ, రాంబాబు, నాగయ్య, లక్ష్మీనారాయణ, మదార్ సాహెబ్, సైదులు, అంజయ్య, రవి, వెంక టేశ్వర్లు, వెంకయ్య, వెంకటనర్సు, జంగయ్య, తిరపతమ్మ, దుర్గమ్మ, కోటయ్య తదితరులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి ఎమ్మెల్యే ఆర్థిక సహాయం అందజేత



*సంస్థాన్‌నారాయణపురం, జూన్ 14 ప్రభాతవార్త*
మండలం సర్వేల్ గ్రామంలో ఇటీవల పిడుగుపాటుకు గురై మృతి చెందిన యల్లంకి శేఖర్ కుటుంబానికి తనవంతుగా ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి తన సొంత నిధులతో సమకూర్చిన రూ.1లక్ష ను ఎపిజివిబి బ్యాంకులో మృతుని కుమార్తె యల్లంకి హాన్సిక పేర డిపాజిట్ చేసి బాండ్ పత్రాన్ని బుధవారం సర్పంచు కట్టెల భిక్షపతి ఆధ్వర్యంలో మృతుని కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్‌వి నియోజకవర్గ అధ్యక్షులు నలపరాజు రమేష్ తదితరులున్నారు.

## ఘనంగా వైద్య ఆరోగ్య దినోత్సవ వేడుకలు

*చౌటుప్పల్, జూన్ 14 ప్రభాతవార్త*
తెలంగాణ రాష్ట్ర దశాబ్ది ఆవిర్భావ ఉత్సవాల్లో భాగంగా బుధవారం వైద్య ఆరోగ్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. స్థానిక సివిల్ ఆస్పత్రిలో రోగులకు పండ్లు, బ్రెడ్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆస్పత్రి సూపరిండెంట్ డా॥అలివేలు, మున్సిపల్ కమిషనర్ భాస్కర్‌రెడ్డి, 20వ వార్డు కౌన్సిలర్ బాబా షరీఫ్, డా॥కాటం రాజు, ఆస్పత్రి వైద్యులు, సిబ్బంది తదితరులున్నారు.

## నీట్ ఫలితాలలో రేస్ ఐఐటి మెడికల్ అకాడమీ ముందంజ

*కోదాడ రూరల్, జూన్ 14 ప్రభాతవార్త*
దేశవ్యాప్తంగా వైద్య విద్య కోర్సు అభ్యసించడానికి ఉద్దేశించిన ఎంట్రెన్స్ టెస్ట్ నీట్ యుజి ఫలితాలు మంగళవారం నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ విడుదల చేసింది. ఈ ఫలితాలలో కోదాడ రేస్ ఐఐటి మెడికల్ అకాడమీ విద్యార్థులు అత్యుత్తమ మార్కులు సాధించి ర్యాంకులు సాధించారు. కళాశాలకు చెందిన కె. హరిణి(509), పెన్నా అబ్దుల్ మహ్మద్ ఇబ్రహీం(459), ఎస్‌డి మదిహతబ్సం(441), జి. కీర్తన(437), వై. సాయిశ్రీ(420), కె. కీర్తన(400) మార్కులు పొంది ఎంబిబిఎస్ సాధించారు. ఈ సందర్భంగా కళాశాల చైర్మన్ బాణాల వసంత వెంకటరెడ్డి మాట్లాడుతూ జాతీయ స్థాయిలో ఎంబిబిఎస్ సీట్లు పొందడానికి జరిగే నీట్ ఎంట్రెన్స్ నందు ప్రతి సంవత్సరం అకాడమీ విద్యార్థులు అత్యుత్తమ ర్యాంకులు సాధించి దేశంలో వివిధ మెడికల్



కళాశాలలో ఎ ంబిబిఎస్ సీట్లు పొందుతున్నారని, ఈ సంవత్సరం నీట్ ఫలితాలలో 10 మంది విద్యార్థులకు అకాడమీ నుండి ఎ ంబిబిఎస్ సీట్లు పొందడం జరుగుతుందని పేర్కొన్నారు.

# అందుబాటులో పల్లె దవాఖానాలు

**-మెరుగైన వైద్య సేవలు అందిస్తున్న సిబ్బంది**

*కారేపల్లి, ప్రభాతవార్త, జూన్ 14*

గ్రామీణ ప్రాంతాలలో రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటుచేసిన పల్లె దవాఖానాలతో మెరుగైన వైద్యసేవలు అందించటమే గాకుండా ప్రజలకు అందుబాటులో ఉన్నాయని మండల ఎంపిటిసిల సంఘం అధ్యక్షులు ఎంపిటిసి దారావత్ పాండ్యానాయక్ అన్నారు. సింగరేణి మండలం కొత్త కమలాపురంలో పల్లె దవాఖానాను బుధవారం తెలంగాణ రాష్ట్ర దశాబ్ది ఉత్సవాల్లో బాగంగా వైద్య సేవలపై నిర్వహించిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ పల్లె దవాఖానా నిర్మాణానికి 5 కుంటల స్తలాన్ని విరాళంగా ఇచ్చిన చాగంటి కోటయ్యను ఈ ప్రాంత ప్రజలు ఎప్పుడూ మర్చిపోరని అభినందించారు. నాలుగు పంచాయతీల ప్రజలకు అందుబాటులో ఉండేందుకు వీలుగా



అహర్నిశలు కృషి చేస్తున్న ఎఎన్ఎం వైద్య సిబ్బంది సేవలు మరువలేనివనా న్నరు. పంచాయతీలో 170 మంది బిపి, 80 మంది షుగర్‌తో బాధపడుతున్న వారిని గుర్తించి వైద్యసిబ్బంది ప్రతి నెల ఉచితంగా మందులను అందజేస్తున్నట్లు చెప్పారు. ప్రవేటు ఆసుపత్రులకు దీటుగా ప్రభుత్వ ఆసుపత్రులను పటిష్టపరిచి మెరుగైన వైద్యసౌకర్యాలు కల్పిస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ మాత్రమే అన్నారు. స్తానికంగా ప్రవేటు వైద్యంపై ఆదారపడకుండా ప్రజలకు వైద్య సేవలు అందుబాటులో ఉంచాలనే ఉద్దేశ్యంతో పల్లె దవాఖానాలు ఏర్పాటుచేసారన్నారు. ప్రభుత్వం పేదవారికి ఉచిత విద్య, ఉచిత వైద్యం అందించేందుకు చిత్తశుద్ధితో కృషి చేస్తుందన్నారు. వైద్యం కోసం దూరం వెళ్లే శ్రమ లేకుండా ప్రజల ఆవాసాల మధ్యలోనే పల్లె దవాఖానాలు ఏర్పాటుచేసి మెరుగైన సేవలను అందించేందుకు తగిన వసతులు కల్పించటం జరిగిందన్నారు మెరుగైన చికిత్స కోసం అవసరమైన ఏర్పాట్లను చేయడం, అవుట్ పేషంటు సేవలు స్వల్పంగా అనారోగ్యం పాలైన వ్యక్తులకు తక్షణ వైద్య చికిత్స, వ్యాధి తీవ్రతరమైన వ్యక్తులను జిల్లా ఆసుపత్రులకు పంపించం జరుగుతుందన్నారు ఈ కార్యక్రమం లో పల్లె దవాఖానా స్తల దాత చాగంటి కోటయ్య, పంచాయతీ కార్యదర్శులు నర్మాదా రెడ్డి, భూక్యారమేష్, ఎఎన్ఎం కళావతి, ఎంఎల్ హెచ్‌పి దివ్య, అంగన్వాడీ టీచర్లు అనసూయ, సుధారాణి, ఆదెమ్మ, ఆశా వర్కర్లు సుజాత, రమాదేవి, మారుని, కమిలి పాల్గొన్నారు.

# పోడు ప్లాంటేషన్ మాదే

**-హక్కు కల్పించాలని కారేపల్లి రేంజ్ కార్యాలయం ఎదుట బాధితుల ఆందోళన**



*కారేపల్లి, ప్రభాతవార్త, జూన్ 14*

తాము సాగుచేసుకుంటున్న పోడుకు ప్రత్యామ్నాయంగా వేరే చోట భూమి చూపిస్తామని తెలిపి ఫారెస్ట్ అధికారులు ప్లాంటేషన్ వేసారని, ప్రత్యామ్నాయం పోడు చూపడం లేదంటూ బాదితులు బుదవారం కారేపల్లి పారెస్ట్ కార్యాలయం ఎదుట ఆందోళన నిర్వహించారు. ప్రత్యామ్నాయం చూపేవరకు పోడు ప్లాంటేషన్ వదిలేదే లేదని తెలిపారు. ఆందోళన సమాచారం తెలుసుకున్న ఎస్ఐ రామారావు రేంజ్ కార్యాలాయానికి చేరుకుని ఆందోళనకారులతో చర్చలు జరిపారు. ఈ సందర్భంగా డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని ఫారెస్ట్ రేంజర్, ఎస్ఐలకు అందజేసారు. ఈ సందర్భంగా ఎఫ్ఆర్ఓ మాట్లాడుతూ పోడు ప్రాంతంలో వేసిన పారెస్ట్ ప్లాంటేషన్ వద్ద ఉద్రిక్తతలు సృష్టించవద్దని కోరారు. బాదితుల సమస్యపై ఆలోచిస్తామని ఆవేశంతో ప్లాంటేషన్ ధ్వంసం,అధికారులను బెదిరించడం వంటి చర్యలకు పాల్పడవద్దన్నారు. ఉన్నత అధికారుల దృష్టికి తీసుకెళ్లి నా యయం చేస్తానని హామీ ఇచ్చారు. సిపిఎం నాయకులు కొండబోయిన నాగేశ్వరరావు మాట్లాడుతూ మాణిక్యారం, ఎర్రబోడు పంచాయతీలలో 38 కుటుంబాలకు చెందిన 93 మంది పోడు సాగు చేసుకుని జీవిస్తున్నారన్నారు. పారెస్ట్ ఉన్నత అధికారుల వత్తిడితో పోడు సాగుదారులతో 2020లో అధికారులు ఒప్పందం చేసుకున్నారని తెలిపారు. అధికారులు ఇచ్చిన హామీని నెరవేర్చకపోవడంతో అందోళన చేయాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు. ఈ కార యక్రమంలో కె నరేంద్ర, వజ్జా రామారావు, కరపతి సీతారాములు, పోడు సాగుదారులు, సరిత, కళావతి, అరుణ, సుగుణ, కౌసల్య, హరికిషన్,రమేష్, కాంపాటి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# కెసిఆర్ సంక్షేమ పాలనే మనకు శ్రీరామరక్ష

**మాజీ ఎమ్మెల్యే మదన్‌లాల్**

*వైరా,జూన్14,ప్రభాతవార్త:*

మండలంలో బుధవారం మాజీ శాసనసభ్యులు బానోతు మదన్‌లాల్ పర్యటించారు. పర్యటించిన గ్రామాల్లో మదన్‌లాల్‌కు ప్రజలు అడుగడుగున స్వాగతం పలికారు. గొల్లపూడి గ్రామంలో మేడూరి రామారావు ఇంటి వద్ద జరిగిన తేనేటి విందు లో కార్యకర్తలను ఉద్దేశించి మాట్లాడుతూ కెసిఆర్‌ను ముఖ్యమంత్రిగా మూడోసారి చూసేందుకు ప్రతిఒక్కరూ పార్టీని బలోపేతం చేయాలన్నారు, అష్ణగుర్తి గ్రామంలో గుమానమ కృష్ణయ్య, రాధమ్మ దంపతుల కుమార్తె, కొడుకు రషీత, కారీనతక్‌ల పంచకట్టు ఓణీల వేడుకలో చిన్నారులను ఆశీర్వదించారు. గుమ్మా వీరప్ప ఇంటికెళ్లి వారిని



మర్యాదపూర్వకంగా కలిశారు. రెబ్బవరం గ్రామం వచ్చిన మదన్‌లాల్‌కు పార్టీ నాయకులు పెద్ద ఎతునతన స్వాగతం పలికారు. దేశంలోని పలు రాష్ట్రాలు కెసిఆర్ సంక్షేమ పాలన వైపు చూస్తున్నాయని తెలిపారు. కళ్యాణలక్ష్మి, షాదీముబారక్, రైతుబంధు, రైతుభీమా, దళితబంధు పధకాలను అందించిన ఘనత ముఖ్యమంత్రి కెసిఆర్‌ది అన్నారు. రాష్ట్రంలో పంటలు పుష్కలంగా పండుతున్నాయని ఆయన తెలిపారు. అనంతరం ( వివాహ వేడుకలు నూతన వధవును ఆశీర్వదించారు. రెబ్బవరం దాసరి మహేష్‌ను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో మేడూరి రామారావు, మాదినేని దుర్గాప్రసాద్, కిలారి కిరణ్‌కుమార్, రెబ్బవరం ఉప సర్పంచ్ గుత్తా క్రిష్ణ, గుజ్జర్లపూడి దేవరాజు, ఆకుల రాజు, ధరంపూరి శ్రీనివాసరావు, మదార్‌సాహెబ్, మెండెం కృష్ణంరాజు, రామకృష్ణ, కోసూరు రామకృష్ణ, ఓంకార్, మల్లికార్జున, వేల్పుల నారాయణ, నాగరాజు, నల్లమోతు లక్ష్మీనారాయణ, రేమల్ల నారాయణ, వేల్పుల శ్రీనివాసరావు, కొమ్ము సైదులు, సాదం సాయి, ఉపేందర్, కొమరనేని వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.



## రవిని పరామర్శించిన జీవన్‌లాల్

*కారేపల్లి, ప్రభాతవార్త, జూన్ 14*

చీమలపాడు గ్రామంలో గ్యాస్ పేలుడు ఘటనలో కాలు కోల్పోయిన బాదితుడు రవికుమార్‌ను బుధవారం తెలంగాణ రాష్ట్ర ఇన్‌కంటాక్స్ కమీషనర్ లావుడ్యా జీవన్‌లాల్ పరామర్శించి మనోధైర్యాన్ని కల్పించారు గత రెండు నెలల నుండి ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న రవి ఆరోగ్య పరిస్తితిని తెలుసుకుని వారి కుటుంబానికి అండగా ఉంటానని భరోసా కల్పించారు. ఈ కార య్రక్రమంలో భూకా య రంగారావు, బాలునాయక్, అజ్మీర వీరన్న, గౌస్‌పాషా, అడపా పుల్లారావు, జూపలి రాము, చందర్ తదితరులు పాల్గొన్నారు.




## మండల వైద్యాధికారికి ప్రశంసా పత్రం



*కారేపల్లి, ప్రభాతవార్త, జూన్ 14*

సింగరేణి మండల వైద్యాధికారి సురేష్‌కు బుదవారం వైరా శాసనసభ్యులు లావుడ్యా రాములునాయక్ ఉత్తమ ప్రశంసాపత్రాన్ని అందజేసారు. విధి నిర్వహణలో పాల్గొంటూ మెరుగైన వైద్య సేవలు అందిస్తూ చేపట్టిన కార్య క్రమాల అమలులో ఉత్తమ ప్రతిభ కనబరిచినందుకుగాను ఈ అవార్డును వైద్య కుటుంబసంక్షేమ శాఖ అందజేసారు డిప్యూటీ డిఎంహెచ్ఓ పి రాంబాబు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిధిగా పాల్గొన్న వైరా శాసనసభ్యులు లావుడ్యా రాములునాయక్ అబినందించారు. ప్రభుత్వం అందజేస్తున్న వైద్య సేవలను గ్రామీణ ప్రాంతాలలో ప్రజలకు మరింత చేరువయ్యేందుకు సింగరేణి మండలంలో 16 పల్లె దవాఖానాలను ఏర్పాటుచేసినట్లు చెప్పారు. కరోనా సమయంలో విస్తృతమైన సేవలు అందించిన వైద్య సిబ్బందిని కొనియాడారు.

## పెద్దమ్మ తల్లి దేవాలయంలో ప్రారంభమైన వార్షికోత్సవ వేడుకలు



*కారేపల్లి, ప్రభాతవార్త, జూన్ 14*

కారేపల్లిలోగల పెద్దమ్మతల్లి దేవాలయంలో 6వ వార్షికోత్సవ వేడుకలు బుధవారం ప్రారంభమయ్యాయి. ఉదయం గణపతి పూజలు, పుణ్యాహావాచనం, ఇతర కార్యక్రమాలను ఆలయ పూజారి మల్లికార్జున శర్మ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఆలయ నిర్వాహక కమిటి మండెపూడి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో ఈ వార్షికోత్సవ కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. సాయంత్రం డాక్టర్ వీరభద్రం గురువుచే ప్రత్యేక వచన కార్యక్రమాలు నిర్వహించారు 15న అమ్మవారికి పంచామృతాభిషేకాలు, దుర్గాసప్తశతి ఛండీహోమం, సామూహిక కుంకుమార్చనలు, 16న సుబ్రహ్మణ్య పాశుపత హోమం, 12 గంటలకు మహా అన్నదానం, సాయంత్రం గ్రామోత్సవం, అమ్మవారి ఊరేగింపు నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. వార్షికోత్సవ వేడుకలను తిలకించటానికి భారీగా మహిళలు పాల్గొన్నారు.

## స్పీడు బ్రేకర్‌తో నిత్యం ప్రమాదాలు

*కారేపల్లి, ప్రభాతవార్త, జూన్ 14*



ఖమ్మం-ఇల్లందు రహదారి మార్గంలో గాంధీనగరం రైల్వే స్టేషన్ సమీపంలో గేటు ముందు ఏర్పాటురేసిన స్పీడు బ్రేకర్‌తో ప్రతి నిత్యం ప్రమాదాలు జరుగుతున్నా పట్టించుకోకపోవడం విస్మయం కలిగిస్తుంది. సోమవారం రాత్రి వైరా నుండి ఇల్లందుకు వెళ్తు స్పీడు బ్రేకర్ కనబడక బైక్ పై నుండి రమ అనే మహిళ రోడ్డుపై పడి తలకు, ముఖానికి తీవ్ర గాయాలయ్యాయి. స్తానికులు గమనించి 108 ద్వారా ఇల్లందు ప్రభుత్వాసుపత్రికి తరలించారు ఇటీవల కాలంలో రైల్వే గేటుకు ఇరువైపులా ఉన్న స్పీడు బ్రేకర్లవల్ల రెండు మూడురోడ్డు ప్రమాదాల్లో ఇరువురు మృతి చెందిన విషయం విదితమే. ఆర్ అండ్ బి అధికారులు స్పీడు బ్రేకర్ల విషయాన్ని గుర్తించి వాటిని తొలగించే విధంగా చర్యలు తీసుకోవాలని స్తానికులు కోరుతున్నారు.

## ఉపాధి కూలీలకు మజ్జిగ ప్యాకెట్లు పంపిణీ చేసిన ఎమ్మెల్యే



**సత్తుపల్లి, జూన్ 14, (ప్రభాతవార్త):**
జాతీయ ఉపాధి హామీ పథకం కింద పని చేస్తున్నటువంటి కూలీలకు ఎండ తీవ్రత ఎక్కువగా ఉన్న దృష్ట్యా మజ్జిగ ప్యాకెట్లు మరియు వాటర్ ఫ్లాస్కో బాటిల్స్‌ను మానవతా దృక్పథంతో హెటిరో డ్రగ్ అధినేత, సాయిస్ఫూర్తి ఇంజనీరింగ్ కళాశాల చైర్మన్, రాజ్య సభ సభ్యులు డా. బండి పార్థ సారథిరెడ్డి ముందుకు వచ్చి తన సొంత ఖర్చులతో మజ్జిగ ప్యాకెట్లు, వాటర్ ఫ్లాస్కో బాటిల్స్, స్వీటు బాక్స్ లు, మెడికల్ కిట్లను ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య ద్వారా కూలీలకు అందజేశారు. మండల



పరిధిలోని జాతీయ ఉపాధి హామీ పథకం కింద రూ 2 కోట్ల విలువైన చెరువులు, ఫారంఫండ్స్, పంటకాలువలను 2594 మంది కూలీలు 21 గ్రామ పంచాయతీలలో పని చేస్తున్నారు. ప్రతి రోజు ఉదయం 6. గం నుండి 10 గం వరకు చేసే ఈ పనులకు ఎండ తీవ్రత ఎక్కువగా ఉన్న దృష్ట్యా కూలీలకు వడ దెబ్బ తగలకుండా ఉండేందుకు వారి సొంత ఖర్చులతో మజ్జిగ ప్యాకెట్లు, వాటర్ ఫ్లాస్కో బాటిల్స్, స్వీటు బాక్స్ లు, మెడికల్ కిట్లను కూలీలకు బుధవారం అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో రామానగరం, రామగోవిందరావుపురం, గంగారం సర్పంచ్‌లు వేల్పుల కళావతి, మందపాటి శ్రీనివాసరెడ్డి, పి. శ్రీనివాసరావు,
గ్రంథాలయ సంస్థ చర్మన్ కొత్తూరు ఉమా మహేశ్వరరావు, ఆత్మ చైర్మన్ వనమా వాసు, మున్సిపల్ చైర్మన్ కూసంపూడి
మహేష్, ఎంపిపి దొడ్డా హైమావతి శంకర్‌రావు, బీఆర్ఎస్ యూత్ అధ్యక్షులు వల్లభనేని పవన్, పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

### పంచాతీలలో మజ్జిగ పంపిణీ చేసిన సర్పంచ్ లు :

మండలంలోని వివిధ గ్రామ పంచాయతీలలో జాతీయ ఉపాధి హామీ పథకం కింద పని చేస్తున్న కూలీలకు సదాశివపాలెం, కొత్తూరు, కాకర్లపల్లి, పాకలగూడెం, గౌరిగూడెం, బేతుపల్లి తదితర పంచాయతీలలో సర్పంచ్‌లు తుమ్మూరు సరస్వతి దామోదర్‌రెడ్డి, ఉప సర్పంచ్ కాలినేని వెంకటేశ్వరరావు, ఒగ్గు విజయలక్ష్మీ శ్రీనివాసరెడ్డి, కంచర్ల రమాదేవి నాగేశ్వరరావు, దుగ్గిరాల వాణి,పాకలపాటి శ్రీనివాసరావు, తాటి మోహన్‌రావు, విజయ, కారం జయేంద్రరావు తదితర సర్పంచ్‌లు కూలీలకు మజ్జిగ ప్యాకెట్లు, వాటర్ ఫ్లాస్కో బాటిల్స్, స్వీటు బాక్స్ లు, మెడికల్ కిట్లను పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## లక్ష సాయం కోసం బిసిలకు అష్ట కష్టాలు



**మహబూబాబాద్ (నెహ్రూసెంటర్) జూన్ 14 (ప్రభాతవార్త):**
లక్ష సాయంకోసం బిసిలు అష్టకష్టాలు పడుతున్నారని జాతీయ బిసి సంక్షేమ సంఘం రాష్ట్రకార్యదర్శి శంతన్‌రామరాజు అన్నారు. బిసి కులవృత్తికులాలకు ప్రభుత్వం ఇచ్చే లక్షరూపాయల ఆర్థిక సహాయం కోసం సర్టిఫికెట్ల కోసం అధికారుల చుట్టూ తిరుగుతున్న బిసిల సమస్యలను గురువారం తహశీల్దార్ దృష్టికి తీసుకు పొయ్యారు. లబ్దిదారులకు సిపిఐ నాయకులు పెరుగు కుమార్ రేషపల్లి నవీన్‌లు సంఘీబావం తెలిపారు.సందర్భంగా శంతన్‌రామరాజు మాట్లాడుతూ 119 బిసి కులాలు ఉంటే కేవలం ఓటుబ్యాంకు కోసం 15కులాలకు మాత్రమే ఈ స్కీం వర్తిస్తుందని ప్రకటించి బిసి సమాజాన్ని నిట్టనిలువునా చీల్చిందని ఆరోపించాడు.బిసి కులాలందరికి ఈ స్కీంను వర్తింప చెయ్యాలని డిమాండ్ చేశాడు .

## రూ. 50 లక్షలతో బస్వాపురం గ్రామ అభివృద్ధి



**తల్లాడ, జూన్ 14, (ప్రభాతవార్త)**
గ్రామపంచాయితీలలో రూ. 50 లక్షలతో గ్రామాన్ని అభివృద్ధి చేశానని సర్పంచ్ సూరంపల్లి లక్ష్మీనారాయణ అన్నారు. బుధవారం బస్వాపురం గ్రామంలో ఎస్టీఎఫ్ నిధులు రూ. 10 లక్షల వ్యయంతో నిర్మించే సిసి రోడ్డు పనులకు శంకుస్థాపన చేసిన అనంతరం ఆయన మాట్లాడుతూ ఎస్టీఎఫ్ నిధులు ఎమ్మెల్యే మంజూరు చేశారని, ఇటీవల జట్పీటిసి మరో రూ. 10 లక్షలు మంజూరు చేయగా గ్రామపంచాయితీ నిధులు కలిపి దాదాపు రూ. 50 లక్షల నిధులతో గ్రామ పంచాయితీకి మంజూరైన ప్రతి పైసాను అభివృద్ధికే కేటాయించడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ రెక్కల లక్ష్మి, సైదిరెడ్డి, నర్సింహారావు, చాగర్లమూడి కృష్ణారావు, కొమ్మూరి ఏసు, పేటూరి మురళి, కొండపల్లి శ్రీనివాసరావు, మోదుగు అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

## నేడు మంగాపురం పంచాయతీ భవనానికి శంకుస్థాపన

**తల్లాడ, జూన్ 14, (ప్రభాతవార్త)**
దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా మంగాపురం గ్రామపంచాయితీ భవనానికి గురువారం శంకుస్థాపన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఎంపిడిఓ బి. రవీంద్రారెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య, కలెక్టర్ విపి. గౌతమ్ హాజరవుతున్నారని తెలిపారు.

### పదిలో మెరుగైన ఫలితాలు సాధించిన విద్యార్థులకు ఒక్కొక్కరికి రూ. 5 వేలు ప్రోత్సాహం - ప్రవాస భారతీయుడు యన్నం శ్రీనివాసరెడ్డి వెల్లడి



**తల్లాడ, జూన్ 14, (ప్రభాతవార్త)**
మండల పరిధిలోని కుర్నవల్లి ప్రభుత్వ పాఠశాలలో పదవ తరగతి విద్యార్థులు ఎవరైతే అత్యధిక మార్కులు సాధిస్తారో వారికి రూ. 5 వేల చొప్పున ప్రోత్సాహకం అందిస్తానని ప్రవాస భారతీయుడు అయిన ఆ పాఠశాల పూర్వ విద్యార్థి యన్నం శ్రీనివాసరెడ్డి వెల్లడించారు. బుధవారం తనకు విద్యకు నేర్పిన పాఠశాలను సందర్శించిన అనంతరం పాఠశాల ఉపాధ్యాయులతో కొద్దిసేపు ముచ్చటించారు. ఈ సందర్భంగా తన తండ్రి యన్నం అచ్చిరెడ్డి జ్ఞాపకార్థం రూ. 3.70 లక్షలతో నిర్మించిన సభా వేదికను కూడా సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చిన్నతనం నుండి విద్యార్థులు కష్టపడి చదువుకోవాలని తద్వారా సత్ఫలితాలు వస్తాయని ప్రతి విద్యార్థికి విద్య ద్వారానే ముందుకు సాగుతారనే జ్ఞానాన్ని ఉపాధ్యాయులు విద్యార్థులకు అవగాహన పెంపొందించాలని అప్పుడే వారి లక్ష్యం నెరవేరుతుందని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం శీలం శ్రీనివాసరెడ్డితో పాటు ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ఉత్తమ స్టాఫ్ నర్స్‌గా కళావతి ఎంపిక

**తల్లాడ, జూన్ 14, (ప్రభాతవార్త)**



తల్లాడ పిహెచ్‌సీ నందు స్టాఫ్ నర్స్‌గా సేవలు అందిస్తున్న కె. కళావతి ఉత్తమ స్టాఫ్ నర్స్‌గా ఎంపికయ్యారు. డివిజన్‌లోనే ఎక్కువ ప్రసవాలు చేసినందుకు గాను తెలంగాణ దశాబ్ది ఉత్సవాల సందర్భంగా బుధవారం సత్తుపల్లిలో జరిగిన కార్యక్రమంలో సత్తుపల్లి శాసనసభ్యులు సండ్ర వెంకట వీరయ్య కళావతిని ఎంపిక చేసి, సన్మాన పత్రము, మెమెంటోతో, శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో సత్తుపల్లి డివిజన్ జిల్లా ఉప వైద్యాధికారి డాక్టర్ సీతారాం, తల్లాడ పిహెచ్‌సి వైద్యులు డాక్టర్ రత్న మనోహర్, అల్తాఫ్, సూపర్‌వైజర్, సిబ్బంది భాస్కర్, కొత్త పెద్ద పుల్లయ్య, తల్లాడ సిబ్బంది తదితరులు కళావతిని అభినందించారు.




## నూతన ఫ్యాషన్ ఫ్లస్ మోపెడ్‌ను ఆవిష్కరించిన ఎమ్మెల్యే సండ్ర



**పెనుబల్లి, జూన్ 14, (ప్రభాతవార్త)**
2023 హీరో హోండా కంపెనీకి చెందిన నూతన ఫ్యాషన్ ఫ్లస్ నూతన మోటార్ సైకిల్‌ను బుధవారం సత్తుపల్లి శాసనసభ్యులు సండ్ర వెంకట వీరయ్య ఆవిష్కరించారు. వియం. బంజర్‌లోని చైతన్యరెడ్డికి చెందిన హీరో హోండా షోరూంను ఆయన ప్రారంభించారు. గతంలో ఉన్న స్పెండర్ ఫ్లస్ నూతన హంగులతో హీరో హోండా కంపెనీ తయారుచేసిందని ఈ సందర్భంగా నిర్వాహకులు రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో టీఆర్ఎస్ మండల అధ్యక్షుడు కనగాల వెంకట్రావు, ప్రధాన కార్యదర్శి భూక్య ప్రసాద్, మండల సర్పంచ్‌ల సంఘం అధ్యక్షుడు మందడపు అశోక్‌కుమార్, మండల బీఆర్ఎస్ యూత్ కార్యదర్శి వంగా నిరంజన్ గౌడ్, వంగా సురేష్, బీఆర్ఎస్ గ్రామ కార్యదర్శి గోదా శ్రీనివాసరావు, మండల బీఆర్ఎస్ పార్టీ నాయకులు మరకాల వెంకీ, మరకాల చంటి, షోరూం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## శీలం మృతి పట్ల మట్టా సంతాపం



**కల్లూరు, జూన్ 14, (ప్రభాతవార్త)**
ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా డిపిఆర్ఓ శీలం శ్రీనివాసరావు మాతృమూర్తి కల్లూరు మేజర్ అంబేద్కర్ నగర్‌కు చెందిన శీలం సరస్వతి మృతిచెందారు. విషయం తెలుసుకున్న ఖమ్మం జిల్లా కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయ్‌కుమార్ బుధవారం సరస్వతి పార్థివదేహాన్ని సందర్శించి, ఘనంగా నివాళులర్పించారు. కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో దొడ్డా శ్రీనివాసరావు, ఎంపిటిసి లక్కిరెడ్డి గోపిరెడ్డి, ఎస్టీ సెల్ నాయకులు శివకుమార్ నాయక్, ఎస్సీ సెల్ నాయకులు తెళ్ళూరి లాలయ్య, దామాల సురేష్‌బాబు, ఆళ్ళకుంట నరసింహారావు, యనుముల రాము యాదవ్, భూక్యా బాలాజి, నస్యక్, ఖమ్మంపాటి వెంకయ్య నాయుడు, పంబ నాగేశ్వరరావు, పాలకుర్తి కోటేశ్వరరావు, నక్కా దాసు తదితరులు పాల్గొన్నారు.

## మానవత్వం చాటుకున్న కొండూరు

**కల్లూరు, జూన్ 14, (ప్రభాతవార్త)**



కల్లూరు మండలానికి సంబంధించిన ప్రభుత్వ కాలేజి దగ్గర రామకృష్ణాపురం గ్రామానికి చెందిన మురళీకృష్ణ అయ్యగారికి మార్గమధ్యంలో ప్రమాదవశాత్తు తీవ్ర గాయాల పాలవ్వగా గమనించిన ఖమ్మం మాజీ ఎంపి పొంగులేటి శ్రీనివాసరెడ్డి సత్తుపల్లి నియోజకవర్గ అభ్యర్థి కొండూరు సుధాకర్ ఆపి శ్రీనివాసరెడ్డితో మాట్లాడి హుటాహుటీన ఖమ్మం కిమ్స్ ఆసుపత్రికి తరలించి మెరుగైన వైద్యం చేయించాలని ఆసుపత్రి సిబ్బందితో మాట్లాడారు. ఈ సంఘటన జరిగిన ప్రాంతంలో కాటేపల్లి కిరణ్‌కుమార్, నేపాల్ లక్ష్మణ్, మద్దబోయిన నాగరాజు, రవి తదితరులు దగ్గరుండి అంబులెన్స్‌లో ఎక్కించి పంపించారు.

## ఉద్యోగులు అప్రమత్తంగా ఉండాలి



*మహబూబాబాద్ జూన్ 14 ప్రభాతవార్త:*
రైల్వే భద్రతపట్ల ఉద్యోగులు అప్రమత్తంగా ఉండి సేఫ్టీసూచనలు పాటించాలని సికింద్రాబాద్ డివిజనల్ రైల్వే మేనేజర్ అభయ్‌కుమార్ గుప్తా కోరారు.గురువారం మహబూబాబాద్ రైల్వే స్టేషన్ లోని సీనియర్ సెక్షన్ ఇంజనీరింగ్ కార్యాలయంలో సేఫ్టీసెమినార్ నిర్వహించారు.ఈ కార్యక్రమానికి సికింద్రాబాద్ డివిజన్ రైల్వేమేనేజర్‌తోపాటు పలువురు ఉన్నతాధికారులు పాల్గోన్నారు.రైల్వే కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను మజ్దూర్‌యూనియన్ వరంగల్ బ్రాంచ్ సెక్రెటరీ యుగేందర్ అధ్వర్యంలో వినతిపత్రం అందచేశారు.ఈకార్యక్రమంలో సీనియర్ డివిజనల్ ఇంజనీరింగ్ కృష్ణరెడ్డి,డిఇఎన్ బాస్కర కృష్ణసజ్జ,ఎడిఇఎన్ విష్ణుచౌదరి,రైల్వేఉన్నతాదికారులు ,రైల్వేఉద్యోగులు పాల్గోన్నారు.

## ప్రతిగడపకు కాంగ్రెస్



*బయ్యారం ప్రభాతవార్త*
ఇంటింటికి రాహుల్ ప్రియాంక గాందీల సందేశంను గురువారం మండలకేంద్రంలో ఇల్లందు నియోజక వర్గ నాయ కులు డాక్టర్ జి రవిప్రారంబించారు.ఈసందేశంను ప్రజలవద్దకు తీసుకుపోయి కాంగ్రెస్ ప్రభుత్వంమ వస్తే చేసే హమీలను వివరించారు.500వందలకే గ్యాస్ ,నిరుద్యోగులకు ఉద్యోగ ,ఉపాదిఅవకాశాలను కలిపించే వరకు ప్రతినెల రూ.4000వేలు నిరుదోయగ భృతి,అమరుల కుటంబాలకు గౌరవవేతనంగా నెలకు రూ 25000పెన్షన్,రైతన్న మేలుకో ..మీకు మేలు చేసినకాంగ్రెస్ ప్రభ్యుంను ఎన్నుకో,పాలనమారాలి ..కాంగ్రెస్ రావాలి అంటూ ఇంటింటికి పోయి ప్రజలను కలిసి సందేశకరపత్రంను ఇచ్చి హమీలను వివరించారు .ఈసందేశ కార్యక్రమంలో పార్టీ మండల అద్యక్షుడు కంబాల ముసలయ్య,నాయినిశ్రీనివాసరెడ్డి ,సోసైటి డైరెక్టర్ కేతమల్లు ,సుదాకర్‌రెడ్డి,కోడిశ్రీనివాస్,బండి యాదగిరి ,కేశ నిరంజన్, రామగిరి వెంటేశ్వర్లు, సూర్యనారాయణ, బానాలశ్రీనివాస్, పసికతిరుమల్, ధరావత్‌కృష్ణ,బిఎస్ గోపాల్ ,అనంద్ ,అరవిందస్వామి ,పాష,జమీర్‌తదితరులు ఉన్నారు.

## మెరుగైన ప్రభుత్వ వైద్యసేవలు ప్రతిఒక్కరికి అందేలా కృషి

*గార్ల, జూన్14 ప్రభాతవార్త:*
వైద్యరంగానికి ప్రత్యేక నిధులు కెటాయిస్తు ఆసుపత్రులను అభివృద్ది పరుస్తు తెలంగాణ రాష్ట్రప్రభుత్వం ప్రభుత్వ ఆసుపత్రి మెరుగైన వైద్యసేవలు ప్రతి ఒక్కరికి అందేలా కృషి చేస్తుందని గార్ల ప్రభుత్వ ఆసుపత్రి వైద్యాధికారి డాక్టర్ ధరావత్ రాజ్‌కుమార్ జాదవ్ అన్నారు. తెలంగాణ రాష్ట్రఅవతరణ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా వైద్య ఆరోగ్య దినోత్సవాన్ని పురష్కరించుకొని వైద్యఆరోగ్య కుటుంబ సంక్షేమశాఖ ఆద్వర్యంలో బుధవారం ఇల్లందు నియోజకవర్గ స్థాయిలో ఇల్లందు ప్రభుత్వ సివిల్ ఆసుపత్రిలో ఏర్పాటు చేసిన వేడుకల కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ప్రభుత్వం వైద్యరంగాన్ని ప్రోత్సహిస్తు అందిస్తున్న కృషికి వైద్యులు, వైద్యసిబ్బంది అనునిత్యం ప్రజలకు ప్రభుత్వ ఆసుపత్రుల ద్వారా మెరుగైన వైద్యసేవలు అందిస్తున్నారన్నారు. వైద్యరంగంలో విన్నూత్న విప్లవాత్మక పురోగతికి రాష్ట్రప్రభుత్వం ఎంతో కృషి చేస్తుందని, అందుకు ప్రజాప్రతినిధులు ఎంతో సహకరిస్తు ప్రోత్సహిస్తున్నారని అందుకు కృతజ్ఞతలు తెలిపారు. ముల్కనూరు పిహెచ్‌సి సబ్‌సెంటర్ ప్రహరి గోడనిర్మాణం, గార్ల ప్రభుత్వ ఆసుపత్రిలో ఆపరేషన్ థియేటర్ ఏర్పాటు, ఐసియు, వంటి వసతుల ఏర్పాటుకు ఇల్లందు శాసనసభ్యురాలు బాణోత్ హరిప్రియానాయక్ ప్రభుత్వానికి విన్నవించి అభివృద్ధి తమవంతు కృషి చేయాలని ఆయన కోరారు. అందుకు శాసనసభ్యురాలు బాణోత్ హరిప్రియనాయక్ సానుకూలంగా స్పందించి ఆసుపత్రి అభివృద్ధికి తనవంతు కృషిచేస్తానని హమీ ఇచ్చినట్లు ఆయన పెర్కోన్నారు.

## బదిలీలు, ప్రమోషన్లు వెంటనే జరిపేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి

*కామేపల్లి, జూన్ 14 ప్రభాతవార్త :*
ప్రభుత్వం వెంటనే ఉపాధ్యాయుల బదిలీలు,పదోన్నతుల ప్రక్రియను చేపట్టాలని,ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేయాలని టీపీటీఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పి.నాగిరెడ్డి డిమాండ్ చేశారు.బుధవారం నిర్వహించిన కామేపల్లి, కారేపల్లి జోనల్ స్థాయి సంఘ సమావేశంలో ఆయన పాల్గొని ప్రసంగించారు.ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారంలో ప్రభుత్వం నిర్లక్ష్య వైఖరిని అవలంభిస్తుందని ఈ నేపథ్యంలో ఉపాధ్యాయులు పోరాటాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు.ఈ కుబేర్ పెండింగ్‌లో ఉన్న ఆర్థిక బిల్లులు మంజూరి చేయాలని, కేజీబీవీ ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించాలని, పాఠశాలల్లో స్వీపర్లను నియమించాలని కోరారు.ఆయా సమస్యలతో పాటు పెండింగ్‌లో ఉన్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు.ఈ సమావేశంలో రాష్ట్ర కౌన్సిలర్ వై.పద్మ, జిల్లా కార్యదర్శి వి.శ్యాంసుందర్, కామేపల్లి, కారేపల్లి మండలాల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు జి.విద్యాసాగర్, మున్వర్, వెంకటేశ్వరరావు, హరీష్, జోనల్ బాధ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఆరోగ్య దినోత్సవ వేడుకలు



*కామేపల్లి, జూన్ 14 ప్రభాతవార్త:*
తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా బుధవారం కామేపల్లి మండలం ముచ్చర్ల ప్రభుత్వ ఆరోగ్య ఉపకేంద్రంలో ఆరోగ్య దినోత్సవం వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా వేడుకల ప్రాధాన్యతను వివరించారు.సాధించిన ఆరోగ్య శాఖ ప్రగతిని,సేవలను వివరించారు.ఈ వేడుకలలో సర్పంచ్ జాటోత్ జాయ్ లూసీ, ఎంపీడీవో కె.విజయభాస్కర్‌రెడ్డి, ఎంపీవో జీవీఎస్ నారాయణ, పంచాయితీ కార్యదర్శి బి.రవికుమార్, వైద్య సిబ్బంది,గ్రామస్తులు, పాల్గొన్నారు.

### ఆర్‌కెపిలో అక్షరాభ్యాసం



*కామేపల్లి, ప్రభాతవార్త :*
రామకృష్ణాపురం ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో అక్షరాభ్యాస కార్యక్రమాన్ని ఎస్ఎంసీ కమిటీ చైర్మన్ మేకల గోపి, ప్రధానోపాధ్యాయురాలు ఎం.రత్నకిరణ్ బుధవారం ప్రారంభించారు.ఈ సందర్భంగా ప్రభుత్వం సరఫరా చేసిన యూనిఫామ్‌ను విద్యార్థులకు పంపిణీ చేశారు.పాఠశాలకు చెందిన విద్యార్థులకు గురుకులం, ఏకలవ్య పాఠశాలలో ప్రవేశంకు సీటు రావడం అభినందనీయమన్నారు.అదే విధంగా పాఠశాలలో మన ఊరు - మన బడి పనులు జరుగుతున్నాయని తెలిపారు.విద్య విలువను తల్లిదండ్రులు గుర్తించి బడి ఈడు కల్గిన పిల్లలను పాఠశాలలో చేర్పించాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయురాలు సుశీల, విద్యార్థులు వారి తల్లిదండ్రులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## బాధ్యులపై చర్యలు తీసుకోవాలి...

*కామేపల్లి, జూన్ 14 ప్రభాతవార్త :*
కామేపల్లిలో ఆర్ అండ్ బి ప్రధాన రహదారిని కొందరు ఎటువంటి అనుమతి లేకుండా తమ తమ అవసరాల కోసం తవ్వుతున్నారని పంచాయితీ పాలకవర్గ సభ్యులు,కాంగ్రెస్ నాయకులు రాయల లక్ష్మయ్య బుధవారం ఆరోపించారు.బాధ్యులపై చర్యలు తీసుకోవాలని కోరారు. రహదారి దెబ్బతినకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు.రహదారిని పరిరక్షించాలని అన్నారు.ఈ విషయమై సంబంధిత అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని కోరారు.లేని యెడల ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేయడం జరుగుతుందన్నారు.






## ఉత్తమ మెడికల్ ఆఫీసర్‌గా డాక్టర్ కే.రాజేష్



*నేలకొండపల్లి, జూన్ 14 ప్రభాతవార్త:*
పాలేరు నియోజకవర్గ ఉత్తమ మెడికల్ ఆఫీసర్ గా నేలకొండపల్లి ప్రభుత్వ వైద్య విధాన పరిషత్ వైద్యాధికారి డాక్టర్ కే.రాజేష్ ఎంపికైనారు. ఈ మేరకు బుధవారం ఖమ్మంలోని రామలీల ఫంక్షన్‌హాల్ నందు జరిగిన తెలంగాణ వైద్య ఆరోగ్య ఉత్సవాల వేడుకల సభలో ఉత్తమ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ కే.రాజేష్‌కు పాలేరు శాసనసభ్యుడు కందాళ ఉపేందరరెడ్డి మెమెంటో ప్రశంసా పత్రంను అందచేసారు. సౌమ్యుడు, మంచి వైద్యుడుగా పేరొందిన డాక్టర్ కే.రాజేష్ ఉత్తమ మెడికల్ ఆఫీసర్‌గా ఎంపిక కావడం పట్ల వైద్య ఆరోగ్యశాఖ అధికారులు, ఉద్యోగులు, సిబ్బంది, పలువురు ప్రజాప్రతినిధులు, మండల అధికారులు ప్రత్యేకంగా అభినందించి శుభాకాంక్షలు తెలిపారు.

## రోగులకు పండ్లు పంపిణీ



తెలంగాణ అవతరణ దశాబ్ది ఉత్సవాలను పురస్కరించుకుని బుధవారం నేలకొండపలి ్లలోని కమ్యునిటీ హెల్త్ సెంటర్ నందు రోగులకు వైద్యాధికారి డాక్టర్ కే.రాజేష్ పండ్లు పంపిణీ చేసారు. అలాగే, వైద్య విధాన పరిషత్ హస్పిటల్‌ను మామిడి తోరణాలు, అరటి చెట్లతో వైద్య సిబ్బంది అందంగా అలంకరించారు. అంతేకాక హస్పిటల్ ముందు ముగ్గులు వేసి అందంగా తీర్చిదిద్దారు.

## సిఎల్పీనేత విక్రమార్క సభను జయప్రదం చేయాలి



*నేలకొండపల్లి, జూన్ 14 ప్రభాతవార్త:*
ఈ నెలాఖరున ఖమ్మంలో జరుగనున్న సిఎల్పీ నేత మల్లు భట్టివిమ్రార ్క చేపట్టిన పీపుల్స్‌మార్చ్ ముగింపు బహిరంగసభను జయప్రదం చేయాలని జిల్లా మహిళా కాంగ్రేస్ అధ్యక్షురాలు దుబ్బల సౌజన్య పిలుపు నిచ్చారు. బుధవారం నేలకొండపలి ్ల లోని మండల కాంగ్రేస్ పార్టీ కార్యాలయం నందు పాలేరు నియోజకవర్గంలోని నాలుగు మండలాల మహిళా కాంగ్రేస్ అధ్యక్షులు, కార్యవర్గంతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో దుబ్బల సౌజన్య మాట్లాడుతూ రాజీవ్‌గాంధీ క్విజ్ కాంపిటీషన్ ఈ నెల 22వరకు ఆన్‌లైన్ చేసుకోవాలని ఆమె చెప్పారు. 23వ తేదీన ఆన్‌లైన్ పరీక్ష జరుగుతుందని ఆమె చెప్పారు. క్విజ్ పోటీలో గెలుపొందిన మహిళకు స్కూటీని బహుకరించనున్నట్లు ఆమె చెప్పారు. సిఎల్పీ నేత మల్లు భట్టివిక్రమార ్క జిల్లాలోకి ప్రవేశించనున్న పాదయాత్ర, బహిరంగసభలో మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో నేలకొండపలి ్ల మండల మహిళా కాంగ్రేస్ అధ్యక్షురాలు, కోనాయిగూడెం ఎంపిటిసి మెంబర్ రేగూరి వాసవి, స్థానిక ఎంపిటిసి మెంబర్ దోసపాటి కల్పన, మహిళా కాంగ్రేస్ జిల్లా, మండల నాయకులు ఏలూరి రజని, బోయిన నాగరాణి, మామిడి సుభద్ర, పుష్ప, సంధ్య, సుజాత, కొత్తా కరుణ తదితరులు పాల్గొన్నారు.

# ప్రైవేట్‌కు దీటుగా ప్రభుత్వ వైద్య సేవలు



**ప్రభుత్వ ఆస్పత్రిలో సకల సదుపాయాలు**

**ఖమ్మంలో 100 ఎంబిబిఎస్ సీట్లు మంజూరు**

**త్వరలో ఎంఆర్ఐ స్కానింగ్ సెంటర్**

**పాత కలెక్టరేట్ నుండి ప్రభుత్వ ఆస్పత్రి వరకు ఫుట్ ఓవర్ బ్రిడ్జి నిర్మాణం**

**వైద్య ఆరోగ్య దినోత్సవ వేడుకల్లో మంత్రి పువ్వాడ అజయ్**

ఖమ్మం, జూన్ 14, ప్రభాతవార్త:



నేను రాను బిడ్డ సర్కార్ దావఖాణాకుఉ అంటూ ఓ సినీ కవి రాసిన పాట నానుడిని మన రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు కేసీఆర్ వైద్య ఆరోగ్య వ్యవస్థలో సమూల మార్పులు తెచ్చి, నేను వస్త బిడ్డ సర్కార్ దావఖానాకు అనే రోజులు వచ్చాయని రాష్ట్ర రావాణాశాఖ మాత్యులు పువ్వాడ అజయ్ కుమార్ అన్నారు. తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా బుధవారం వైద్య ఆరోగ్య దినోత్సవం ఖమ్మం జిల్లా ప్రభుత్వ ప్రధాన ఆస్పత్రిలో నూతనంగా ఏర్పాటు చేసిన రేడియాలజీ ల్యాబ్, డయాలసిస్ సెంటర్, కీమోథెరపి కేంద్రాలను జిల్లా కలెక్టర్ వీపి గౌతమ్‌తో కలిసి మంత్రి పువ్వాడ ప్రారంభించారు. ఈ సందదర్భంగా ప్రభుత్వం సమకూర్చిన న్యూట్రిషన్ కిట్ల పంపిణీని ప్రారంభించారు.



ఈ సందర్భంగా మంత్రి పువ్వాడ మాట్లాడుతూ ఒకప్పుడు ఇదే హాస్పిటల్‌లో సరిపడా వైద్యులు ఉండేవారు కాదని, స్వల్ప సంఖ్యలో నర్సులు, సిబ్బంది ఉండేవారని నేడు తెలంగాణ రాష్ట్రం వచ్చాక ఆయా విభాగాలకు ప్రత్యేక వైద్యులు, నర్సులు, సిబ్బంది ఉన్నారని తెలిపారు. ఒకప్పుడు 250 పడకలుగా ఉన్న ఆస్పత్రిలో ఒకో బెడ్డుకు ఇద్దరు చొప్పున 500 మంది పేషెంట్లు ఉడేవారని, తెలంగాణ ప్రభుత్వం వచ్చాక 570 బడ్స్ కు పెరిగిందన్నారు. దీనికి తోడు ప్రత్యేక మాతా, శిశు కేంద్ర, ట్రామా కేర్, క్రిటికల్ కేర్ యూనిట్, డయాలసిస్ తదితర సేవలను ప్రజలకు అందుబా టులోకి తీసుకొచ్చిందన్నారు. ఆరోగ్య మహిళా పథకం, కంటి వెలుగు ప్రారంభించి లక్షల మందికి కంటి ఆపరేషన్లు, కంటి అద్దాల పంపిణీ చేసిందన్నారు. ప్రభుత్వ మెడికల్ కళాశాలల ఏర్పాటుకు ప్రభుత్వం రూ. 166 కోట్ల నిదులు ఇప్పటికే కేటాయించగా, 10 ఎంబీబీఎస్ సీట్లతో ఈ విద్యా సంవత్సరం నుండే ప్రారంభం కానున్నాయన్నారు. రూ. 9 కోట్లతో కళాశాలలకు కేటాయించిన పాత కలెక్టరేట్ భవనం ఆధునీకరణ, రూ. 3.5 కోట్లతో ఫుట్ ఓవర్ బ్రిడ్జి మంజూరు చేసుకున్నామని వివరించారు. ప్రతి పీహెచ్‌సి, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నుంచి జిల్లా ప్రధాన ఆస్పత్రికి వచ్చే వారికి 57 రకాల వైద్య పరీక్షలను ఉచితంగా అందిస్తున్నామన్నారు. ఈసీజీ, 2 డి ఈకో, ఎక్స్ రే, అల్ట్రాసౌండ్, మెమొగ్రఫి సేవలను అందుబాటులోకి తీసుకొచ్చామన్నారు. ప్రభుత్వ ఆస్పత్రులలో ఏర్పాటు చేస్తున్న టీ డయాగ్నొస్టిక్ హబ్, రేడియోలజీ ల్యాబ్‌లను ప్రజలు వినియోగించుకోవాలన్నారు. ప్రజలు ఈ వైద్య సేవలను వినియోగించుకోవాలన్నారు. ప్రభుత్వ ఆస్పత్రులలో సాధారణ ప్రసవాల సంఖ్య గననీయంగా పెరిగిందన్నారు. గర్బిణీస్త్రీలలో రక్త హీనత నివారించేందుకు సీఎం కేసీఆర్ న్యూట్రిషన్ కిట్ల పంపిణీ కార్యక్రమం చేపట్టారాన్నరు. ప్రభుత్వ ఆస్పత్రులలో డయాలసిస్ వంటి సెంటర్లు ఏర్పాటు చేయడంతో నిరుపేదలకు కిడ్నీ సంబంధిత వ్యాది గ్రస్థులకు అత్యంత ఖరీదైన వైద్యం పూర్తి ఉచితంగా అందుతుందన్నారు. పాలియేటివ్ కేర్ సెంటర్లు ఏర్పాటు చేయడంతో బీపీ, షుగర్ వంటి దీర్ఘ కాలిక వ్యాది గ్రస్థులకు వైద్య సేవలందుతున్నాయన్నారు. రేడియాలజీ హబ్ ఏర్పాటుతో ఖరీదైన సిటీ స్కాన్, ఎక్స్ రే, సేవలు అందుబాటులోకి వచ్చాయాన్నరు. జూన్ 14 రక్తదాన దినోత్సవం సందర్భంగా మంత్రి పువ్వాడ రక్తదానం చేయడం జరిగింది. అనంతరం జిల్లా కలెక్టర్ వీపి. గౌతమ్ మాట్లాడుతూ జిల్లా ప్రధాన ఆస్పత్రిలో అత్యాధునిక వైద్య పరికరాలు సమకూర్చి 57 రకాల వైద్య పరీక్షలు అందిస్తూ అన్ని రకాల వైద్య చికిత్సలు అందించడం జరుగుతుందన్నారు. క్యాథ్ ల్యాబ్ ఏర్పాటు ద్వారా రూ. 1 లక్ష ఖర్చయ్యే గుండె సంబంధిత వ్యాధులక ఉచిత వైద్యం అందించడం జరుగుతుందన్నారు. గర్భం దాల్చిన స్త్రీ ఆరోగ్యంగా ఉడేందుకు రెండు విడతలగా రెండు సార్లు న్యూట్రిషన్ కిట్లు అందజేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో విత్తనాభివృద్ది సంస్థ చైర్మన్ కొండబాల కోటేశ్వరరావు, నగర్ మేయర్ పునుకొల్లు నీరజ, సుడా చైర్మన్ బచ్చు విజయ్ కుమార్, మున్సిపల్ చైర్మన్ ఆదర్స్ సురభి, డిప్యూటీ మేయర్ ఫాతిమా జొహరా, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా. బి. మాలతి, ప్రభుత్వ వైద్య కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ రాజేశ్వరరావు, ఆస్పత్రి సూపరిండెంట్ బి. వెంకటేశ్వర్లు, కార్పొరేటర్లు, వైద్య అధికారులు, వైద్య ఆరోగ్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర పతిని కలవడానికి పయనమైన 15 మంది ఏజెన్సీ కొండరెడ్లు

భద్రాచలం, ప్రభాతవార్త :

భద్రాద్రికొత్తగూడెం జిల్లా ఐటిడిఏ భద్రాచలం ఏజెన్సీ ఏరియా పరిధిలోని కొండరెడ్ల గిరిజనులను రాష్ట్రపతిని కలవడానికి 15 మంది కొండరెడ్ల గిరిజనులను పంపించడం జరిగిందని ఐటిడిఏ పీవో గౌతమ్‌పోట్రు బుధవారం తన ఛాంబర్ నుండి ఒక ప్రకటనలో తెలిపారు. దేశవ్యాప్తంగా 250 మంది ఆదిమ జాతి తెగలకు చెందిన గిరిజనులతో సోమవారం సాయంత్రం సాయంత్రం ఆమె సమావేశం అయ్యారు. మంగళవారం సాయంత్రం వివిధ రాష్ట్రాలకు చెందిన వారిని కలిసిన రాష్ట్రపతి వారితో మాట్లాడారని అన్నారు. ఈ క్రమంలో భద్రాచలం ఐటిడిఏ పరిధిలోని దమ్మపేట మండలంలానికి చెందిన ఇద్దరు కొండరెడ్ల గిరిజనులు, అశ్వారావుపేటకు చెందిన 13 మంది కొండరెడ్ల గిరిజనులు వారి వెంట ఉన్న ప్రత్యేక అధికారి అశోక్‌కుమార్‌తో కలిసి రాష్ట్రపతిని కలిసారన్నారు. రాష్ట్రపతిని కలవడానికి వచ్చిన ఆదిమ గిరిజనులకు అధికారులకు చీరలు, శాలువాలతో సత్కరించి అనంతరం ఢిల్లీలో ఇండియా గేట్, నూతన పార్లమెంట్ భవనం, రాష్ట్రపతి భవనం, సందర్శించి ఆయా ప్రదేశాల ప్రత్యేకత గురించి ఐటిడిఏ అధికారులకు ఆదిమ గిరిజనులకు తెలపడానికి ప్రత్యేకంగా గైడ్‌ను ఏర్పాటు చేసి వాటి విశిష్టత గురించి తెలపాలని సూచించారు.




## మొదలైన పోలీస్ కానిస్టేబుల్, ఎస్సై అభ్యర్థుల సర్టిఫికెట్ల పరిశీలన

**- ఈ నెల 22వ తేదీ వరకు జరగనున్న వెరిఫికేషన్ ప్రక్రియ**

**- సర్టిఫికెట్ల వెరిఫికేషన్‌ను పరిశీలించిన ఎస్పీ వినీత్**

కొత్తగూడెం క్రైం, జూన్ 14 - ప్రభాతవార్త:

జిల్లా నుంచి ఎస్సై, కానిస్టేబుల్ ఉద్యోగాల కోసం ఎంపికైన 4 వేల మంది అభ్యర్థులకు బుధవారం నుంచి ఈ నెల 22వ తేదీ వరకు దృవీకరణ పత్రాల పరిశీలన ప్రక్రియ జరుగుతుంది. జిల్లా కేంద్రంలోని సీఈఆర్ క్లబ్‌లో ఈ ప్రక్రియ మొదలైంది. అభ్యర్థులకు కేటాయించిన తేదీల ప్రకారం ఈ ప్రక్రియకు తమ ఒరిజినల్ సర్టిఫికెట్లతో హాజరు కావాల్సి ఉంటుంది. పోలీస్ ఉద్యోగాల కోసం ఆప్లై చేసుకునే సమయంలో అభ్యర్థులు అప్లికేషన్ ఏమైనా పొరపాట్లు చేసి ఉంటే వాటిని సరిదిద్దుకోవడానికి కూడా తెలంగాణ స్టేట్ లెవల్



పోలీస్ రిక్రూట్‌మెంట్ బోర్డుడ వెసలుబాటు కలిపవంచింది. ఈ ప్రక్రియను జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ బోర్డు వెసలు బాటు కల్పించింది. ఈ ప్రక్రియను జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ పరిశీలించారు. అభ్యర్థులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. టీఎస్ఎల్‌పీఆర్‌బీ నియమ నిబంధనల ప్రకారం ఈ ప్రక్రియ జరుగుతుందని వెల్లడించారు.

## నూతన హీరో ప్యాషన్ ప్లస్ బైక్ ఆవిష్కరించిన ప్రభుత్వ విప్ రేగా

పినపాక, ప్రభాతవార్త, జూన్ 14:

ప్రభుత్వ విప్, పినపాక ఎమ్మెల్యే, బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు బుధవారం పినపాక మండలంలోని ఏడూళ్ల బయ్యారం క్రాస్ రోడ్డు నందు గల శ్రీలక్ష్మీ వినయ్ మోటర్స్ హీరో షో రూం నందు నూతన హీరో ప్యాషన్ ప్లస్ బైక్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హీరో మోటర్స్ ఎప్పటికప్పుడు మధ్యతరగతి అవసరాలకు అనుగుణంగా నూతన టెక్నాలజీతో కూడిన వాహనాలను అందిస్తుందన్నారు.



అనంతరం శ్రీలక్ష్మీ వినయ్ మోటర్స్ హీరో షో రూం యాజమాని నాసిరెడ్డి భార్గవరెడ్డి మాట్లాడుతూ కొత్త ప్యాషన్ ప్లస్ బైక్‌లో సైడ్ స్టాండ్, ఇండికేటర్, మైబైల్ ఛార్జింగ్ పోర్టు కలిగి ఉన్నాయన్నారు. తొలుత షో రూం నిర్వహకులు ప్రభుత్వ విప్ రేగా కాంతారావును శాలువా, పూలమాలలతో ఘనంగా సత్కరించి వారితో కేట్ కటింగ్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో శ్రీభార్గవ్ ఆటో మోబైల్స్ హీరో షో రూం యాజమాని నాసిరెడ్డి విజయభాస్కర్‌రెడ్డి, టీఎస్‌వో శ్రీనివాస్, పినపాక మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు పగడాల సతీష్‌రెడ్డి, పినపాక నియోజకవర్గం బీఆర్ఎస్ పార్టీ నాయకులు కొలేటి భవానీశంకర్, పీఏసీఎస్ అధ్యక్షులు వర్మ, శ్రీరాం, షో రూం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.